PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

సిటీ◆

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 126 | విజయవాడ, ఆదివారం 8 డిసెంబర్ 2024 | 10 + 8 పేజీలు + స్నేహ వెల : 7.00

Vol No | Vijayawada, Sunday 8 December 2024 | Rs

గిరిజనులపై కేంద్రం వల

- విశాఖలో గిరిజన మేళా పేర ఆరు రోజుల కార్యక్రమాలు
- ఛత్తీస్‌గఢ్, ఒడిశా నుంచి 200 మంది గిరిజన యువతీ, యువకులు

3

పంత్, నితీశ్‌పైనే భారం

- రెండో ఇన్నింగ్స్‌లో చేతులెత్తేసిన భారత బ్యాటర్లు
- ఇండియా 150, 122/5 • ఆస్ట్రేలియా 337ఆలౌట్

10

బాపట్ల మున్సిపల్ స్కూల్లో శనివారం జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

డ్రగ్స్‌కు వ్యతిరేకంగా బడి నుంచే పోరాటం

- విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండాలి
- తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల చేతిలోనే పిల్లల భవిష్యత్
- రాష్ట్రంలో డ్రగ్స్ అనే మాట వినబడకూడదు
- వచ్చే విద్యా సంవత్సరం నాటికి పాఠశాలల్లో అన్ని పనులూ పూర్తి
- పేరెంట్స్- టీచర్స్ మెగా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాశక్తి- బాపట్ల జిల్లా

డ్రగ్స్ వ్యతిరేక పోరాటం బడి నుంచే ప్రారంభం కావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. కొంతమంది గంజాయిని వారి ఇళ్లల్లో సాగు చేస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల చేతిలోనే పిల్లల భవిష్యత్తు ఉందన్నారు. చదువు ద్వారా ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాల్లో డిజిటల్ లైబ్రరీలు, డిజిటల్ ల్యాబ్‌లు ఏర్పాటు చేస్తామని,వచ్చే విద్యా సంవత్సరానికే అన్ని పనులూ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. బాపట్ల మున్సిపల్ స్కూల్లో శనివారం జరిగిన పేరెంట్స్-టీచర్స్ మెగా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణాను సమర్ధవంతంగా ఎదుర్కోవడానికి ఈగల్ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గంజాయి వినియోగాన్ని పూర్తిగా నియంత్రిస్తామన్నారు. మానవ సంబంధాలను నాశనం చేసే డ్రగ్స్ అనే మాట రాష్ట్రంలో వినబడకూడదని స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై ఉందన్నారు.

విద్యార్థులు ఎప్పటికప్పుడు సాంకేతికతను అందిపుచ్చుకుని కొత్త విషయాలు నేర్చుకోవడంపై దృష్టి సారించాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిపి సమావేశాలు నిర్వహించడం దేశంలోనే ఇది తొలిసారని, ఒకేరోజు రాష్ట్రంలోని 45 వేల పాఠశాలల్లో ఆత్మీయ సమావేశాలు నిర్వహించామని తెలిపారు. ఈ సమావేశాల్లో దాదాపు 1.20 కోట్ల మంది తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొనడం సంతోషకరమన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రభుత్వం మిగతా 5లో

బంగాళాఖాతం దిశగా అల్పపీడనం

- ఆందోళనలో రైతులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

హిందు మహాసముద్రంలో ఏర్పడిన తాజా అల్పపీడనం రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఈ అల్ప పీడనం డిసెంబరు 11 నాటికి నైరుతి బంగాళాఖాతానికి చేరుతుందని, దీని ప్రభావంతో రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తుండగా, రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ నత్తనడకన సాగుతుండటమే దీనికి కారణం. ప్రభుత్వం రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని ప్రకటిస్తున్నప్పటికీ ఆచరణలో దానికి భిన్నంగా సాగుతోంది. దీంతో పలు ప్రాంతాల్లో రైతులు ఆందోళనలకు దిగుతున్నారు. కృష్ణ జిల్లా తోట్లవల్లూరు మండలం వల్లూరు పాలెం, రొయ్యూరు, బొడ్డపాడు, చినపులిపాక గ్రామాలు రైతులు చేసిన ఆందోళన తాజా ఉదాహరణ. మరోవైపు బహిరంగ మార్కెట్‌లోనూ ధాన్యంకొనుగోళ్ల ప్రక్రియ సజావుగా సాగడం లేదు. మిల్లర్ల వద్ద తేమ శాతం రైతు సేవాకేంద్రాల కన్నా 6, 7 శాతం అధికంగా వస్తోందన్నారు. దీంతో మిల్లర్లు ధరను తగ్గిస్తున్నారు. దీనిని అవకాశంగా తీసుకుని రంగంలోకి దిగిన దళారులు ఎక్కడికక్కడ కొనుగోళ్లలో చక్రం తిప్పుతున్నారు. మిల్లర్లు, దళారుల నుండి వస్తున్న ఒత్తిడికి తోడు, మళ్లీ అల్పపీడన హెచ్చరిక రావడం రైతుల పరిస్థితి అయోమయంగా మారింది. అల్పపీడనం ప్రభావంతో ఆదివారం (8వ తేది) నుండి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ శాఖ తెలిపింది.

'సెకి'పై ముందుకే ...!

- ఎఆర్ఆర్‌లో పొందుపరిచిన డిస్కంలు • ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్?

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

'అధ్యయనం చేస్తున్నాం. అన్ని విషయాలు పరిశీలించిన తరువాత నిర్ణయం తీసుకుంటాం.' అదాని కుంభకోణంలో వివాదాస్పదంగా మారిన సెకి ఒప్పందంపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కొద్దిరోజుల క్రితం చెప్పిన మాటలివి! అధ్యయనం సంగతి ఎలా ఉన్నప్పటికీ వేల కోట్ల అదాని అవినీతి వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కుంటున్న సెకి ఒప్పందంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుకే వెడుతోంది. రానున్న ఆర్థిక సంవత్సరం కోసం విద్యుత్ నియంత్రణమండలి (ఇఆర్‌సి)కి డిస్కమ్‌లు సమర్పించిన ఎఆర్‌ఆర్‌లో సెకి నుండి వచ్చే విద్యుత్‌ను కూడా పరిగణలోకి తీసుకోవడంతో ఈ విషయం స్పష్టమౌతోంది. దేశ వ్యాప్తంగా వివాదం నెలకొన్న నేపథ్యంలో ప్రభుత్వ అనుమతి లేకుండా ఆ ఒప్పందాన్ని డిస్కమ్‌లు తమ ప్రతిపాదనల్లో పొందు పరచలేవన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఎఆర్ఆర్ లో భాగంగా సమర్పించిన విద్యుత్ కొనుగోలు ధర అంచనాలు(పవర్ పర్చేజ్ కాస్ట్ ప్రొజెక్షన్స్)లో సెకి నుండి విద్యుత్ వివరాలను డిస్కమ్‌లు ప్రస్తావించడంతో పాటు, సెకి ఒప్పందం ఎప్పటి నుండి అమలులోకి రావాల్సిఉంది? సాప్యం ఎందుకు జరిగింది? ఎప్పటి నుండి అమలులోకి వస్తుంది? ఎంత విద్యుత్ తొలి విడతలో వస్తుందన్న అంశాలను డిస్కమ్‌లు వివరంగా పేర్కొనడం విశేషం...!

'అదాని' పేరు ప్రస్తావించకుండానే....!

అదాని గ్రీన్ ఎనర్జీలో ఉత్పత్తయ్యే సౌర విద్యుత్‌ను ఒప్పందంలో భాగంగా సెకి రాష్ట్ర ప్రభుత్వానికి సరఫరా చేయనున్న విషయం తెలిసిందే. ఈ ప్రక్రియలో భాగంగానే వేల కోట్ల రూపాయల మొత్తాన్ని గత ప్రభుత్వంలోని కీలక వ్యక్తులకు అదాని లంచంగా ఇచ్చారని అమెరికాకు చెందిన దర్యాప్తు సంస్థలు ఆరోపించడంతోపాటు, అక్కడి న్యాయస్థానాల్లో కేసు కూడా నమోదు చేశాయి. ఈ నేపథ్యంలోనే సెకి ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలన్న డిమాండ్ తెరమీదకు వచ్చింది.



b) **SECI-Solar Power- 4000 MW out of 7000 MW PSA:**

With an intention to supply free Agriculture power to the farming community on sustained basis and to reduce power procurement cost and subsidy burden on the Government, the Govt of AP and the three APDISCOMs in the state have entered into PSA with SECI on 01.12.2021 for procurement of 7000 MW (17000 MU) in three tranches effective from October_2024-3000 MW, October_2025-3000 MW and October_2026-1000 MW. The cost of procurement under this PSA is to be borne by the State Government,GoAP is also a party signatory in the PSA. The Solar power developers under the subject PSA are setting up the plants in the state of Rajasthan & Gujarat.

The levelized tariff for the procurement is Rs 2.49/Unit including Trading margin, for a period of 25 years. Hon'ble APERC has approved the procurement and the PSA vide orders dated12.04.2024. Hon'ble CERC has adopted the tariff discovered through the process of competitive bidding conducted by M/s SECI which is a GoI undertaking. GoAP has established a separate company to channelize this solar procurement to the free supply agriculture consumers through a separate entity called AP Rural Agriculture Power Limited (APRAPL) and the same is in the process of obtaining a license and fulfilling the other establishment activities. Subsequent to fully operationalization of APRAPL \ the aforesaid Power Sale Agreement will be transferred from APDISCOMs to APRAPL for supply of power to the Agricultural consumers.

As per the terms of the PSA, 3000 MW power is to be supplied from Oct'2024 in the 1st phase another 3000 MW from Oct'2025 in 2nd phase & balance 1000 MW from Oct'2026 in 3rd phase. But due to delay in completion of transmission elements by CTUIL, SECI has informed that, 1000 MW will be supplied from 15th Jan'2025 onwards, 3000 MW in 2025-26 and balance 3000 MW in 2026-27.

Page 15

APCPDCL

ఎఆర్‌ఆర్‌లో సెకి గురించి రాసిన భాగం

తాజాగా ఇఆర్‌సికి సమర్పించిన ప్రతిపాదనల్లో అదాని పేరు ప్రస్తావించకుండా డిస్కమ్‌లు జాగ్రత్త పడ్డాయి. 'పవర్ సేల్ అగ్రిమెంట్ (పిఎస్‌ఎ)లో భాగంగా 'సోలార్ పవర్ డెవలపర్స్' రాజస్థాన్, గుజరాత్‌లలో ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నారు' అని డిస్కమ్‌లు పేర్కొన్నాయి. ఇక్కడ 'సోలార్ పవర్ డెవలపర్స్' ఎవరో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. దీనికి ముందు ...'ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, రాష్ట్రంలోని మూడు డిస్కమ్‌లు కలిసి కేంద్ర ప్రభుత్వానికి చెందిన 'సెకి'తో విద్యుత్ కొనుగోలుకు ఒప్పందం చేసుకున్నాయి' అని రాశారు. ఇది గత ప్రభుత్వ పెద్దలు చేస్తున్న వాదనే కావడం గమనార్హం.

జాప్యం ఎందుకంటే....

యూనిట్ రు.2.45 వంతును 25 సంవత్సరాల పాటు విద్యుత్ సరఫరాకు ఉద్దేశించిన ఈ ఒప్పందం ఈ ఏడాది అక్టోబర్ నెల నుండే అమలులోకి రావాల్సిఉందని డిస్కమ్‌లు ఇఆర్‌సికి నివేదించాయి. 2024 అక్టోబర్‌లో 3వేల మెగావాట్లు, 2025 అక్టోబర్‌లో 3వేల మెగావాట్లు, 2026లో వెయ్యి మెగావాట్ల చొప్పున మొత్తం ఏడు వేల మెగావాట్ల విద్యుత్ సరఫరా కావాల్సిఉందని పేర్కొన్నాయి. అయితే, 'పవర్ డెవలపర్స్' ప్లాంట్ల నుండి గ్రిడ్‌కు అనుసంధాన పనులు పూర్తికాకపోవడంతో ఒప్పందం అమలులో జాప్యం జరిగిందని తెలిపాయి. దీంతో తొలి దశ కింద అక్టోబర్‌లో సరఫరా చేయాల్సిన 3వేల మెగావాట్లకు బదులు వెయ్యి మెగావాట్లను 2025 జనవరిలో సెకి అందిస్తుందని డిస్కమ్‌లు తెలిపాయి. రెండో దశ కింద 2025-26 3వేల మెగావాట్లు, మూడో దశ కింద 3వేల మెగావాట్లను 2026-27లో సరఫరా చేస్తాయని వివరించాయి.

సర్కారు గ్రీన్ సిగ్నల్...?

'అధ్యయనం చేస్తాం' అని ముఖ్యమంత్రి చెప్పినప్పటికీ ఇప్పటి వరకు ఒక్క సమీక్షను కూడా ఈ ఒప్పందంపై నిర్వహించకపోవడం గమనార్హం. . విద్యుత్ శాఖ నుంచి కనీసం ఒప్పంద వివరాలను కూడా కోరిన దాఖలాలు కనిపించడం లేదు. అవకాశం దొరికితే మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డిపై విరుచుకుపడే టిడిపి కూటమి పార్టీల నేతలు, మంత్రులు ఈ వ్యవహారంలో పెదవి విప్పడం లేదు. విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు కూడా దీనిపై స్పందించేందుకు సిద్ధపడటం లేదు. దీంతో సెకి ఒప్పందానికి రాష్ట్ర ప్రభుత్వం నుండి గ్రీన్ సిగ్నల్ లభించి ఉంటుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రభుత్వం నుండి సానుకూల స్పందన వచ్చిన తరువాతే డిస్కమ్‌లు ఇంత వివరంగా ప్రతిపాదనలను సమర్పించి ఉంటారని భావిస్తున్నారు.

గుట్టుచప్పుడు కాకుండా మైనార్టీల గణన

- అంగన్‌వాడీల్లో ముస్లిం, క్రిస్టియన్ పిల్లల వివరాల సేకరణ
- సర్వత్రా వ్యతిరేకత

వెంటనే నిలిపేయాలని సిపిఎం డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో రాష్ట్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో గుట్టుచప్పుడు కాకుండా మత ప్రాతిపదికన మైనార్టీ పిల్లల గణన చేపడుతున్నారు. దీనిపై సర్వత్రా వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఇందుకు సంబంధించిన ఆదేశాలను తక్షణమే ఉపసంహరించుకొని మత ప్రాతిపదికన చిన్నారుల వివరాల సేకరణను నిలిపివేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. 2014 నుంచి 2023 మధ్య కాలంలో పుట్టిన ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీ వర్గాలకు చెందిన పిల్లల వివరాలు, వీరిలో అంగన్‌వాడీ కేంద్రాల్లో చేరిన వారి నిష్పత్తి సేకరించి 24 గంటల్లో అందించాలని రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలను తక్షణమే నిలుపుదల చేయాలని కోరారు. ఒకవైపు కులగణన చేయాలని సిపిఎం సహా అన్ని ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేస్తుంటే, తిరస్కరించిన ప్రభుత్వం...మరోవైపు గుట్టుచప్పుడు కాకుండా రాజ్యాంగ విరుద్ధంగా మతపరమైన వివరాలు సేకరించడం వెనుక ఎజెండా ఏమిటో వివరించాలన్నారు.

రాష్ట్రంలో మత ఉద్రిక్తతలు పెంచడానికి, పిల్లలు, తల్లుల్లో భావోద్రేకాలు రెచ్చగొట్టేందుకు తోడ్పడే ఈ లెక్కల సేకరణను సిపిఎం రాష్ట్ర కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. ఐసిడిఎస్ విభాగం అధికారులు జారీ చేసిన సర్క్యులర్ వెనుక నిగూఢ ఎజెండా దాగి ఉందని, ఎందుకోసం ఈ వివరాలు సేకరిస్తున్నారో చెప్పకుండా గుట్టుగా వివరాలు అందించాలని చెప్పడం పలు అనుమానాలకు దారి తీస్తుందని, తక్షణం ముఖ్యమంత్రి జోక్యం చేసుకుని మత వివరాల సేకరణ నిలిపేయాలని డిమాండ్ చేశారు.



బాబ్రీ కూల్చివేతపై ఏచూరి హెచ్చరిక సరైనదని రుజువైంది

పుస్తకాల ఆవిష్కరణ సభలో సిపిఎం సమన్వయకర్త ప్రకాశ్ కరత్

5

సైనిక పాలనపై యూన్ క్షమాపణ

- రాజీనామాకు ససేమిరా
- రద్దయిన అభిశంసన తీర్మానం

ఏం తినేటట్టు లేదు...!

- అమాంతం పెరిగిపోతున్న నిత్యావసరాల ధరలు
- క్రిసిల్ నివేదికలో వెల్లడి

న్యూఢిల్లీ: 'ఏం కొనేటట్టు లేదు... ఏం తినేటట్టు లేదు... ధరలిట్టా పెరుగుతుంటే..' పాట గుర్తుంది కదా...! దేశ వ్యాప్తంగా ప్రస్తుతం అదే పరిస్థితి నెలకొంది. నిత్యావసర వస్తువులతో పాటు కూరగాయల ధరలు భారీగా పెరుగుతుండటంతో ప్రజల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతోంది. గడిచిన నవంబర్ నెలలో శాఖహార భోజనం ప్లేట్ వ్యయం 7 శాతం పెరిగినట్టు క్రిసిల్ రీసెర్చ్ వెల్లడించింది. ప్రజానీకం విస్తృతంగా వినియోగించే టమాట, ఆలు ధరలు పెరగడమే దీనికి ప్రధాన కారణమని తెలిపింది. మొత్తం భోజనంలో వీటి వాటా 26 శాతంగా ఉంది. మరోవైపు చికెన్ రేట్లు పెరగడం వల్ల మాంసహార భోజనం ధర కూడా పెరిగింది. మాంసహారం ప్లేట్ ధర 2 శాతం పెరిగినట్లు క్రిసిల్ తేల్చింది. గడిచిన నెలలో టమాటో ధరలు 35 శాతం పెరిగి కిలో రూ.53కి చేరింది, గత ఏడాది ఇదే నెలలో కిలో ధర రూ.40గా ఉంది. నవంబర్‌లో ఆలు ధరలు 50 శాతం ఎగిసి కిలోకు రూ.37గా నమోదయ్యాయి. 2023 ఇదే నెలలో రూ.25కే కిలో లభించాయి. పంజాబ్, ఉత్తరప్రదేశ్, గుజరాత్‌లో ఆలు దిగుబడి తగ్గిపోవడమే దీనికి ప్రధాన కారణమని క్రిసిల్ పేర్కొంది. బంగాళాదుంప సరఫరాలో 20 శాతం తగ్గదల చోటు చేసుకుందని పేర్కొంది. ఏడాదికేడాదితో పోల్చితే పప్పుల ధరలు కూడా 10 శాతం పెరిగాయి. వంట నూనెల ధరలు 13 శాతం ఎగిశాయి. అధిక దిగుమతి సుంకాలు, పండుగలు, వివాహాల నుండి సీజనల్ డిమాండ్ కారణంగా చమురు ధర పెరిగింది. అధిక ధరల పట్ల రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) గవర్నర్ శక్తికాంత దాస్ కూడా ఆందోళన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. డిసెంబర్ 4 నుంచి మూడు రోజుల పాటు సాగిన ఆర్‌బిఐ ద్రవ్య పరపతి విధాన సమీక్షా అనంతరం ఆయన ద్రవ్యోల్బణం హెచ్చుగా ఉన్నందునే వడ్డీ రేట్లను తగ్గించలేకపోయామన్నారు. ముఖ్యంగా టమాట, బంగాళదుంప ధరలు పెరిగాయని ఆయన అంగీకరించారు. ఏడాదికేడాదితో పోల్చితే వీటి ధరలు వరుసగా 35 శాతం, 50 శాతం పెరగడంతో ద్రవ్యోల్బణం 14 నెలల గరిష్ట స్థాయికి ఎగిసిందన్నారు. దీంతో కీలక వడ్డీ రేట్లను 6.5 శాతంగానే కొనసాగించాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. 2024-25లో ద్రవ్యోల్బణ అంచనాలను 4.5 శాతం నుంచి 4.8 శాతానికి పెంచుతున్నట్లు ఆయన చెప్పాడు. అక్టోబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం సూచీ 6.21 శాతానికి చేరిన విషయం తెలిసిందే. ఇది ఆర్‌బిఐ నియంత్రిత లక్ష్యం కంటే ఎక్కువ.

విద్యుత్ బిల్లులు చెల్లించొద్దు

- బహిరంగ సభలో వి శ్రీనివాసరావు పిలుపు
- సిపిఎం నెల్లూరు జిల్లా మహాసభ ఘనంగా ప్రారంభం
- ఇందుకూరుపేటలో భారీ ర్యాలీ

విడవలూరు మండలం అలగానిపాడు గ్రామం నుంచి తీసుకొచ్చిన సుందరయ్య జ్యోతిని వి.శ్రీనివాసరావుకు అందజేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి- నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ట్రూ అప్ ఛార్జీల పేరుతో 16 వేల కోట్ల రూపాయల భారం మోపిందని, విద్యుత్ బిల్లులు చెల్లించకుండా ప్రజలు తిరగబడాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. నెల్లూరు జిల్లా 25వ మహాసభ ఇందుకూరుపేటలో శనివారం ఘనంగా ప్రారంభమైంది. దీనిలో భాగంగా ఎస్ఎస్ కల్యాణ మండపం నుంచి షాదీ మంజిల్ వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ప్రజలపై గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం విద్యుత్తు ఛార్జీలు ఇబ్బడిముబ్బడిగా పెంచాయని వివరించారు. అదానీకి ఆదాయం సమకూర్చేలా స్మార్ట్ మీటర్లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని, దీన్ని ప్రజలు తిప్పి కొట్టాలని కోరారు. ప్రపంచం మారుతోందని, ప్రజల గుండెల్లో ఎర్రజెండా నిలుస్తోందని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీలను ప్రజలు ఆదరిస్తున్నారని తెలిపారు. ఇటీవల కొందరు... కమ్యూనిస్టులు ఎక్కడ అని అడుగుతున్నారని, మన పొరుగు దేశం, ప్రపంచంలో ఎర్ర జెండా ఎలా ప్రజల హృదయాల్లో నిలిచిందో వారు చూడాలన్నారు. కమ్యూనిస్టు పార్టీలు మళ్లీ పుంజుకుంటున్నాయని, ప్రస్తుత పరిస్థితులు అందుకు అద్దం పడుతున్నాయని తెలిపారు. శ్రీలంకలో ఐదేళ్ల క్రితం కేవలం మూడు శాతం ఓట్లు, మూడు సీట్లు ఉండేవని, ఇప్పుడు 56 శాతం ఓట్లు, 217 సీట్లతో దేశ అధ్యక్ష పదవి ఎర్ర జెండాకు దక్కిందని వివరించారు. కమ్యూనిస్టు దేశం ఉత్తర కొరియా స్ఫూర్తితో దక్షిణ కొరియా ప్రజలు తిరుగుబాటు చేశారన్నారు. ఆ దేశ అధ్యక్షుడు పారిపోయారని తెలిపారు. పెట్టుబడిదారీ దేశాలు సంక్షోభంలో మునిగిపోయాయని వివరించారు. కమ్యూనిస్టు దేశమైన చైనాను చూసి అమెరికా బయపడుతోందని తెలిపారు. మన దేశ సంపదను అదానీ కొల్లగొడుతుంటే ఇతర పార్టీలు మాట్లాడడం లేదని, ఒక్క కమ్యూనిస్టు పార్టీలు మాత్రమే ప్రతిఘటిస్తున్నాయని అన్నారు. గత ప్రభుత్వానికి రూ.1,750 కోట్లు లంచం ఇచ్చి అదానీ తనకు అనుకూలంగా విద్యుత్ ఒప్పందాలు కుదుర్చుకున్నారని తెలిపారు. చంద్రబాబు, జగన్ మోహన్‌రెడ్డి కలిసిపోయారని, అందుకే విద్యుత్ కొనుగోలు కుంభకోణంలో కేసు నమోదు చేయడం లేదని విమర్శించారు. నిన్నటి వరకు విమర్శించుకున్న ఇద్దరు నేతలూ ఇప్పుడు సఖ్యతగా ఉన్నారన్నారు. మోడీ ఈ ఇద్దరి నేతలనూ కలిపి నడిపిస్తున్నారని, గత ఐదేళ్లు మోడీ చెప్పినట్లు జగన్ విన్నారని, ఇప్పుడు చంద్రబాబు వింటున్నారని వివరించారు. విద్యుత్తు కొనుగోలు ఒప్పందంలో ముడుపుల విషయం బయటపడడంతో అదానీపై అమెరికా కేసు నమోదు చేసిందని, ప్రపంచ దేశాల ముందు భారత్‌ను తలదించుకునేలా చేసిన అదానీపై చర్యలు తీసుకోకుండా దేశ ప్రధాని మోడీ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. అదానీ కంపెనీ తయారు చేసిన స్మార్ట్ మీటర్లను రూ.30 వేల చొప్పున కొనుగోలు చేశారని, ఈ భారాన్ని విద్యుత్ వినియోగదారులపై మోపి పది సంవత్సరాలు వసూలు చేస్తారని తెలిపారు. స్మార్ట్ మీటర్లను పెట్టాలని ప్రజలు ఎవరూ అడగలేదన్నారు. స్మార్ట్ మీటర్లను ధ్వంసం చేయాలని ఎన్నికల ముందు చెప్పిన టిడిపి, ఇప్పుడు ఆ మీటర్ల ఏర్పాటుకు పూనుకోవడం దారుణమన్నారు. గతంలోని వైసిపి ప్రభుత్వం రైతులను మోసగించిందన్నారు. అదే విధానాలను టిడిపి కూటమి ప్రభుత్వం కొనసాగిస్తోందని తెలిపారు. సభకు ముందు పుచ్చలపల్లి సుందరయ్య స్వగ్రామమైన విడవలూరు మండలం అలగానిపాడు గ్రామం నుంచి తీసుకొచ్చిన సుందరయ్య జ్యోతిని వి.శ్రీనివాసరావుకు సిపిఎం నాయకులు అందజేశారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు టివివి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రమణ్యం, సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.మోహన్‌రావు, మాదాల వెంకటేశ్వర్లు, జొన్నలగడ్డ వెంకమరాజు, గోగుల శ్రీనివాసులు, కె.అజయ్‌కుమార్, తుళ్లూరు గోపాల్, మూలె వెంగయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎస్ఎస్ కల్యాణ మండపం (సీతారాం ఏచూరి ప్రాంగణం)లో ప్రతినిధుల సభ ప్రారంభమైంది.

మహాకుంభ్‌కు రండి

- చంద్రబాబుకు యుపి సర్కార్ ఆహ్వానం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మహాకుంభ్-2025కు విచ్చేయాల్సిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఉత్తరప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య ఆహ్వానించారు. యుపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పంపిన ఈ లేఖను శనివారం బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి సిద్ధార్థనాథ్ సింగ్‌తో కలిసి చంద్రబాబుకు అందజేశారు. అనంతరం విజయవాడలోని ఓ హోటల్‌లో కేశవ్ ప్రసాద్ మీడియాతో మాట్లాడారు. 2025 జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు ప్రయాగ్‌రాజ్‌లో గంగా, యమున, సరస్వతి నదుల సంగమం ఒడ్డున మహాకుంభ్ నిర్వహించనున్నట్లు తెలిపారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

13న వెలుగు విఓఎల ధర్నా

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

నిబంధనలకు వ్యతిరేకంగా తొలగించిన విఓఎలను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, కాలపరిమితి సర్క్యులర్ రద్దు, బకాయి వేతనాలు, కోర్టు ఉత్తర్వులు అమలు చేయాలని ఎపి వెలుగు విఒఎ (యానిమేటర్స్) ఉద్యోగుల సంఘం (సిఐటియు) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్ రూపాదేవి, కె ధనలక్ష్మి శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 13న విజయవాడలోని ధర్నా చౌక్‌లో చేపట్టనున్న ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

యాదాద్రి పవర్ ప్లాంట్ జాతికి అంకితం

- ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం
- తెలంగాణ సిఎం రేవంత్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

"ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ఎస్-ఎల్‌బిసి, ఉదయ సముద్రం ప్రాజెక్టులను పూర్తి చేస్తాం.. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను జాతికి అంకితం చేస్తున్నాం.." అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం బ్రాహ్మణ వెల్లంల వద్ద ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ పైలాన్‌ను శనివారం ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లోని 2వ యూనిట్‌ను ప్రారంభించారు. నల్లగొండ పట్టణంలో రూ.270 కోట్లతో నిర్మించిన మెడికల్ కళాశాల ప్రారంభం, రూ. 40 కోట్లతో నిర్మించనున్న నర్సింగ్ కళాశాల భవన పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ..ఉమ్మడి రాష్ట్రంలో ఫ్లోరైడ్ మహమ్మారితో బాధపడిన నల్లగొండ జిల్లాకు స్వరాష్ట్రంలో కూడా విముక్తి కలగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్లోరైడ్ సమస్య శాశ్వత పరిష్కారం కోసం ఎస్ఎల్‌బిసి, ఉదయ సముద్రం ప్రాజెక్టులు పూర్తి చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. 44 కి.మీ. సొరంగ పనులను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో వేగవంతంగా పూర్తి చేస్తామని ప్రకటించారు. మాజీ సిఎం కెసిఆర్ అసెంబ్లీకి రావాలని, వారి అనుభవనాలను ప్రజల కోసం వినియోగించాలని కోరారు. గతంలో కెసిఆర్ చేసిన అప్పులకు మనం రూ.65 వేల కోట్ల మిత్తి, అసలు చెల్లించాం.. సంక్రాంతి తర్వాత రైతు భరోసా డబ్బులు జమ అవుతాయి.. అని సిఎం ప్రకటించారు. అభివృద్ధి కావాలంటే ఎవరో ఒక్కరు కొంత భూమి కోల్పోవాలన్నారు.

ఎస్‌హెచ్‌జిల ఉత్పత్తులకు మెరుగైన మార్కెటింగ్

- మెప్మా డైరెక్టర్ తేజ్ భరత్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పట్టణ ప్రాంతాల్లోని స్వయం సహాయక సంఘాల సభ్యుల ఉత్పత్తులకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యం కల్పించడానికి మెప్మా కృషి చేస్తోందని ఆ సంస్థ డైరెక్టర్ తేజ్ భరత్ తెలిపారు. విజయవాడలోని ఒక హోటల్‌లో శనివారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... పట్టణ స్వయం సహాయక సంఘం సభ్యుల ఉత్పత్తులను మార్కెటింగ్ చేసేందుకు ఒఎన్‌డిసి, మై స్టోర్, హోం ట్రయాంగిల్ సంస్థల్లో ఎంఒయు చేసుకున్నట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు సుస్థిరమైన జీవనోపాధి, నికరమైన తలసరి ఆదాయం, డిజిటల్ లావాదేవీలు లక్ష్యంగా మెప్మా పని చేస్తోందన్నారు. రాష్ట్రంలోని 123 పట్టణాల్లో 28,77,019 మంది పేద మహిళలను 2.79 లక్షల సంఘాలుగా సంఘటితం చేసి వారి ఆర్థిక సాధికారతకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎపిటిపిసి అధికార ప్రతినిధి శ్రీవల్లి, మైస్టోర్, ఒఎన్‌డిసి ప్రతినిధి బ్లెస్సి నందం, హోం ట్రయాంగిల్ సంస్థ ప్రతినిధి భూమిక తదితరులు పాల్గొన్నారు.

కష్టం వస్తే అండగా నిలిచేది కమ్యూనిస్టులే..

- రాష్ట్రాన్ని అదానిప్రదేశ్‌గా మార్చారు
- సిపిఎం పల్నాడు జిల్లా మహాసభలో సిహెచ్ బాబూరావు

ప్రసంగిస్తున్న బాబూరావు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

దేశంలో ప్రజలకు కష్టం వస్తే అండగా నిలిచేది కమ్యూనిస్టులేనని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు అన్నారు. ఆ పార్టీ పల్నాడు జిల్లా మహాసభలో భాగంగా ప్రతినిధుల సభ పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని షాదిఖానాలో జమండ్లమూడి లింగరావు నగర్, బొల్లు శంకరరావు ప్రాంగణంలో శనివారం ప్రారంభమైంది. బాబూరావు మాట్లాడుతూ పాలకుల ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై పోరాడేందుకు ప్రజలు తక్షణం కమ్యూనిస్టుల వైపు చూస్తారన్నారు. గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకూ ప్రజా సమస్యలపై కమ్యూనిస్టులు పోరాడతారని తెలిపారు. వైసిపి హయాంలో విద్యుత్ ఛార్జీలు పెంచితే వామపక్షాలు ఉద్యమించాయని, టిడిపి సైతం వ్యతిరేకించినా అధికారంలోకి రాగానే ప్రజలపై భారం మోపిందని అన్నారు. పాలకుల నిర్ణయాలపై ప్రజల్లో ఆగ్రహం వస్తే ఎవ్వరూ ఆపలేరని, నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీలో జరిగిన రైతు ఉద్యమం ఇందుకు నిదర్శనమని తెలిపారు. కోల్‌కతాలో వైద్యురాలిపై హత్యాచారం ఘటనపై దేశం యావత్తూ కదిలిన విషయాన్ని గుర్తు చేశారు. వైసిపి హయాంలో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు పిఆర్‌సి అమలు, సిపిఎస్ రద్దు కోసం నిర్బంధాలను సైతం అధిగమించి చలో విజయవాడను విజయవంతం చేశాయన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు తమ హక్కుల సాధన కోసం 42 రోజులు సమ్మె చేశారని గుర్తు చేశారు. వీరందరికీ కమ్యూనిస్టులు అండగా నిలిచారని తెలిపారు. సోలార్ విద్యుత్‌కు అధిక ఛార్జీలు నిర్ణయించిన అదానీని మోడీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్ కాపాడుతున్నారని విమర్శించారు. అదానీ వద్ద ముడుపులు తీసుకున్నారని ఆరోపణలు ఎదుర్కొంటున్న వైఎస్ జగన్‌ను కూడా ఏమి చేయలేరని ప్రజలకు అర్థమైందని తెలిపారు. మోడీ అండదండలున్న అదానీ వల్ల రాష్ట్రానికి ఎంత నష్టం జరిగినా, ప్రజలపై భారం మోపారే తప్ప ఎవరిపైనా చర్యలు లేవన్నారు. అదానీ వల్ల రాష్ట్రానికి రూ.లక్ష కోట్ల నష్టం జరిగిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అదానీప్రదేశ్‌గా మారిపోయిందని తెలిపారు. బిజెపి పాలనలో రాజ్యాంగానికి ముప్పు ఏర్పడిందన్నారు. రాష్ట్రంలోని సహజ వనరులను బడా కంపెనీలకు కట్టబెడుతోందని తెలిపారు. టిడిపి, జనసేన, వైసిపి కేంద్రానికి లొంగిపోయాయని విమర్శించారు. దేశంలో ధన రాజకీయాలు పెరిగిపోతున్నాయని, ఎన్నికల బాండ్లను అనుమతించడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని బిజెపి అపహాస్యం చేసిందన్నారు. కార్పొరేట్‌లను అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తోన్న బిజెపి మతతత్వాన్ని రెచ్చగొడుతోందని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలను పరిష్కరించకుండా ప్రజల దృష్టిని మళ్లించడానికి బిజెపి, ఆర్ఎస్ఎస్ మతపరమైన అంశాలను తెరపైకి తెస్తోందని విమర్శించారు. సభలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య, కె.హరికిషోర్, సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ మాట్లాడారు.

నిలిచిన బోరు తవ్వకాలు

- 'వైఎస్ఆర్ జలకళ'కు బ్రేకులు!
- 'ఎన్‌టిఆర్ జలసిరి'గా పేరు మార్చినా కదలని పథకం
- ఎదురుచూస్తున్న రైతులు

ప్రజాశక్తి- కాకినాడ ప్రతినిధి

పొలాలకు సాగునీరు అందని పరిస్థితుల్లో రైతుల పంటలకు ఎటువంటి నష్టమూ లేకుండా ఆదుకునేందుకు గత వైసిపి ప్రభుత్వం 'వైఎస్ఆర్ జలకళ' పథకాన్ని అమలు చేసింది. చిన్న, సన్నకారు రైతుల కోసం నవరత్నాల పథకాల్లో ఉచిత బోరు బావులను చేర్చి 2020 సెప్టెంబరు 28న ప్రారంభించింది. అయితే, ప్రభుత్వ నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం కారణంగా ఈ పథకంపై నీలినీడలు అలుముకున్నాయి. ఆ తర్వాత రైతుల ఒత్తిడితో కొంతవరకూ పురోగతి కనిపించింది. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ముగిసి రబీ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో సాగునీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉంది. జలాశయాల సాగు నీరు పూర్తి స్థాయిలో అందే పరిస్థితి కనిపించడం లేదు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల బోరు బావులు కూడా అందుబాటులోకి రాకపోవడంతో మెట్ట రైతులు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 2,33,273 దరఖాస్తులు రాగా 55,380 దరఖాస్తులు విఆర్ఒ లాగిన్‌కు వచ్చి ధ్రువీకరణ పొందాయి. వీటిలో 38,190 దరఖాస్తుదారులకు అంచనాలు వేయగా 37,119 పరిపాలనా ఆమోదం పొందాయి. 24,538 బోర్లు మాత్రమే వేశారు. కాకినాడ జిల్లాలో 3,118 దరఖాస్తులు రాగా 1,326 విఆర్ఒ లాగిన్‌కు వచ్చి ధ్రువీకరణ పొందాయి. వీటిలో 1,306 పరిపాలనా ఆమోదం పొందగా 926 బోర్లు వేశారు. వేసిన బోర్లలో విద్యుత్ సొంతంగా వేసుకున్న రైతులకు ప్రత్తిపాడు, కాకినాడ, కత్తిపూడి క్లస్టర్ల పరిధిలో 99 మోటార్లు ఉచితంగా అందజేశారు. ఇలా ఈ పథకం గత ప్రభుత్వ హయాంలో అరకొరగానే అమలైంది. గత ప్రభుత్వ చివరి సంవత్సరంలో ఈ పథకం అమలులో తీవ్ర నిర్లక్ష్యం వహించింది. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెల రోజుల తర్వాత వైఎస్ఆర్ జలకళ పేరును 'ఎన్‌టిఆర్ జలసిరి'గా మార్చింది తప్ప, ఈ పథకాన్ని ముందుకు తీసుకువెళ్లడం లేదు. దీంతో, సాగునీటి ఎద్దడి ఎదుర్కొంటున్న మెట్ట ప్రాంతాల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

త్వరలో అమలయ్యే అవకాశం

వైఎస్ఆర్ జలసిరిలో భాగంగా గత ప్రభుత్వ హయాంలో జగ్గంపేట మండలంలోని పొలంలో వేస్తున్న బోరు(ఫైల్)

భూగర్భ జలాలతో పంటలు పండించుకునే రైతులకు బోరు బావులతో సాగు నీటి భరోసా కల్పించేలా ప్రభుత్వం ఎన్‌టిఆర్ జలసిరి పథకాన్ని అమలు చేస్తోంది. చిన్న, సన్న కారు రైతుల వ్యవసాయ భూమిని సేద్యానికి అనుకూలంగా మార్చేందుకు భూగర్భ జలాలను సమర్థవంతంగా సద్వినియోగం చేసుకునేలా బోర్ల నిర్మాణం పథకాన్ని ప్రవేశపెట్టారు. త్వరలోనే ఈ పథకం తిరిగి అమలయ్యే అవకాశం ఉంది.

- అడపా వెంకటలక్ష్మి, డ్వామా పీడీ, కాకినాడ జిల్లా

ఖర్చులు పెరుగుతున్నాయి

- పెరగని ఆదాయం
- దేశవ్యాప్తంగా ప్రజల ఆందోళన
- రిజర్వుబ్యాంకు సిసిఎస్ సర్వేలో వెల్లడి

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

పెరుగుతున్న ఖర్చుల పట్ల దేశ వ్యాప్తంగా ప్రజానీకం తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది.

తాజాగా రిజర్వ్‌బ్యాంకు వెల్లడించిన సిసిఎస్ (కన్స్యూమర్ కాన్ఫిడెన్స్ సర్వే) నివేదికలో ఈ విషయం వెల్లడైంది. ఖర్చులు పెరుగుతుండగా, దానికి తగ్గట్టుగా ఆదాయం పెరగడం లేదన్న అభిప్రాయాన్నిప్రజలు వ్యక్తం చేస్తున్నారని ఈ నివేదిక తెలిపింది. ఈ ఏడాది సెప్టెంబర్ నెలలో విడుదల చేసిన నివేదికలో 77.6 శాతం మంది ఖర్చులు పెరిగినట్లు చెప్పగా, తాజాగా 79 శాతం మంది ఖర్చులు పెరిగినట్లు అభిప్రాయపడ్డారు. ఇది వచ్చే ఏడాది కూడా 78 శాతం వరకు ఉంటుందన్న అభిప్రాయాన్ని రిజర్వ్‌బ్యాంకు వ్యక్తం చేసింది. ఆర్థిక పరిస్థితిపై సెప్టెంబర్‌లో 4.4 శాతం మంది బాగోలేదని చెప్పగా, ఇప్పుడు 7.1 శాతం మంది పెదవి విరిచారు. ఉపాధిపైనా ఇదే అభిప్రాయం వ్యక్తమైంది. ఉపాధి అవకాశాలు కుదించుకుపోతున్నాయన్న అభిప్రాయాన్ని సెప్టెంబర్‌లో 7.3 శాతం మంది వ్యక్తం చేయగా, ఇప్పుడు వారి సంఖ్య 7.8 శాతానికి చేరింది.

కీలకమైన ధరలపై నెలకొన్న ఆందోళన ఈ సర్వేలో కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. 92.4 శాతం మంది ధరలు గణనీయంగా పెరిగిపోయినట్లు సెప్టెంబర్‌లో చెప్పగా, ఇప్పుడు 93.6 శాతంమంది ఆ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సెప్టెంబర్‌లో 0.3 శాతం మంది ఆదాయం పెరగడం లేదని చెప్పగా, ఇప్పుడు 0.7 శాతం మంది అదే అభిప్రాయాన్ని వెల్లడించడం గమనార్హం.చేసే వ్యయం మాత్రం భారీగా పెరుగుతోందని సెప్టెంబర్‌లో 77.6 శాతం మంది పేర్కొనగా, ఇప్పుడు 79 శాతానికి ఈ అభిప్రాయం పెరగడం విశేషం. ఇక మొత్తం అన్ని అంశాల్లో కలిపి విశ్వాస ఇండెక్స్ సెప్టెంబర్‌లో 94.7గా ఉండగా, ఇప్పుడది 94 శాతానికి తగ్గింది.

సర్వేలోని కీలక అంశాలు

రంగం	సెప్టెంబర్‌లో	నవంబర్‌లో
ఆర్థిక పరిస్థితి	4.4	7.1
ఉపాధి	7.3	7.8
ధరలు	92.4	93.6
ఆదాయం	0.3	0.7
వ్యయం	77.6	79
విశ్వాసం	94.7	94

'ఊర్జావీర్' ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న కేంద్రమంత్రి కట్టర్, ముఖ్యమంత్రి చంద్రబాబు

విద్యుత్‌శాఖ ప్రక్షాళన

- పునరుత్పాదక విద్యుత్‌కు ప్రోత్సాహకం
- ఇంధన సామర్థ్య కార్యక్రమంలో సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విద్యుత్‌శాఖను గత ప్రభుత్వం సంక్షోభంలోకి నెట్టిందని, దీనిని సమూలంగా ప్రక్షాళిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఈ శాఖ సమర్థవంతంగా పనిచేయకుంటే ఆర్థిక వ్యవస్థ కుంటుపడుతుందన్నారు. ఎనర్జీ ఎఫిషియన్సీ సర్వీస్ లిమిటెడ్ (ఇఇఎస్ఎల్) ఆధ్వర్యాన పలు ఇంధన సామర్థ్య కార్యక్రమాలను కేంద్ర విద్యుత్, గృహ నిర్మాణశాఖల మంత్రి మనోహర్‌లాల్ కట్టర్‌తో కలిసి కృష్ణా జిల్లాలోని పోరంకిలో సిఎం చంద్రబాబు శనివారం ప్రారంభించారు. 'ఊర్జావీర్', 'నేషనల్ ఎఫిషియేంట్ కుకింగ్ ప్రోగ్రాం, 'ఎపిఎస్‌హెచ్‌సిఎల్-పిఎంఎవై' కార్యక్రమాలను ప్రారంభించి లబ్ధిదారులకు విద్యుత్ సామర్థ్య పరికరాలను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యుత్‌శాఖను సమూలంగా ప్రక్షాళన చేసి రానున్న ఐదేళ్లలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు, 7.50 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చేలా చూస్తామన్నారు. గ్రీన్, సోలార్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఏడాదికి 1.5 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని చెప్పారు. ఇటీవల గ్రీన్ ఎనర్జీ పాలసీని విడుదల చేశామని గుర్తుచేశారు. రాష్ట్రంలో సుమారు ప్రతి 30 కిలోమీటర్లకు ఎలక్ట్రికల్ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తామన్నారు. విద్యుత్ ఆదా చేసే పరికరాలు వాడటం వల్ల కరెంట్ ఛార్జీల భారం తప్పుతుందని చెప్పారు. రాబోయే రోజుల్లో ప్రతిఒక్కరూ ఇళ్లు, పొలాల్లో కరెంట్‌ను ఉత్పత్తి చేసే పరిస్థితి రావాలన్నారు. నేషనల్ ఎఫిషియేంట్ కుకింగ్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో ఉన్న 55,607 అంగన్‌వాడీ కేంద్రాలకు ఇండక్షన్ స్టవ్‌లు అందిస్తామని వెల్లడించారు. వీటివల్ల 20-30 శాతం విద్యుత్ ఆదా అవుతుందని చెప్పారు. కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ మాట్లాడుతూ.. ఊర్జావీర్ కార్యక్రమం ప్రజల కోసం నడిచే విప్లవమన్నారు. మెరుగైన ఉపకరణాలకు అప్‌గ్రేడ్ చేయడం మాత్రమే కాకుండా దీనివల్ల కొత్త ఆర్థిక అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. విద్యుత్ వినియోగం తగ్గడం వల్ల కరెంట్ బిల్లుల భారం తగ్గుతుందని తెలిపారు. ప్రారంభించిన మూడు కార్యక్రమాలు ప్రతి పౌరుణ్ని ఉజ్వల, హరితశోభ, సుసంపన్నమైన భవిష్యత్ దిశగా నడిపిస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్, ఇఇఎస్ఎల్ సిఇఒ విశాల్ కపూర్ ప్రసంగించిన ఈ కార్యక్రమానికి బిఇఇ మీడియా సలహాదారు ఎ చంద్రశేఖర్ రెడ్డి వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి భూపతి శ్రీనివాస వర్మ, రాష్ట్ర మంత్రులు పి నారాయణ, కొలుసు పార్థసారధి, కొల్లు రవీంద్ర, గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్, జెన్‌కో ఎమ్‌డి కెవిఎన్ చక్రధర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు కట్టుబడి ఉండాలి

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి -ఉక్కునగరం (విశాఖపట్నం)

విశాఖ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు టిడిపి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉండాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం నాటికి 1395వ రోజుకు చేరాయి. దీక్షలో స్టీల్‌ప్లాంట్‌లోని వివిధ విభాగాల ఎఐటియుసి నాయకులు, కార్మికులు కూర్చున్నారు. ఈ సందర్భంగా పోరాట కమిటీ నాయకులు ఆదినారాయణ, జె.రామకృష్ణ మాట్లాడుతూ.. స్టీల్‌ప్లాంట్ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ద్వంద్వ వైఖరి మానుకోవాలని డిమాండ్ చేశారు. స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు, కార్మికుల ఉద్యోగ భద్రతకు కట్టుబడి ఉండాలని, లేకుంటే కార్మికుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

కడప విద్యుత్ భవన్ ఎదుట నిరసన తెలుపుతున్నఉద్యోగులు

విద్యుత్ సంస్థల ప్రయివేటీకరణకు ఆపాలి

- భోజన విరామ సమయంలో ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి-కడప అర్బన్/రాజంపేట అర్బన్

ఉత్తరప్రదేశ్, చండీగర్ రాష్ట్రాలలో విద్యుత్ సంస్థల ప్రయివేటీకరణను ఆపాలని యుఇఇయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్‌రెడ్డి డిమాండ్ చేశారు. నేషనల్ కో-ఆర్డినేషన్ కమిటీ ఆఫ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ అండ్ ఇంజనీర్స్ పిలుపుమేరకు భోజన విరామ సమయంలో కడప విద్యుత్ భవన్, రాజంపేట డివిజన్ కార్యాలయం ఎదుట విద్యుత్ ఉద్యోగులు నిరసన తెలిపారు.కడప విద్యుత్ భవన్ ఎదుట సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ... డిస్ట్రిబ్యూషన్ కంపెనీలను ప్రయివేటు వారికి అప్పగించాలన్న ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ఆయా రాష్ట్రాల్లో విద్యుత్ ఉద్యోగులు చేస్తున్న ఆందోళనలకు సంపూర్ణ మద్దతు తెలియజేయనున్నామన్నారు. విద్యుత్ రంగాన్ని ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సంస్థల్లో నష్టాలకు ఉద్యోగులు ఏ మాత్రం కారణం కాదని...ప్రభుత్వమే కారణమని పేర్కొన్నారు.

విద్యుత్ సంస్థలలో ప్రయివేటీకరణ జరిగితే కాంటాక్ట్ కార్మికులు వెంటనే ఉద్యోగం నుంచి వెళ్లిపోవాల్సి వస్తోందని తెలిపారు. విద్యుత్ సంస్థలో రెండు రకాల సర్వీస్ రెగ్యులేషన్స్ అమలు చేస్తున్నారని వాపోయారు. విద్యుత్ రంగాన్ని కాపాడుకునేందుకు విద్యుత్ ఉద్యోగులందరూ ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నిరసన కార్యక్రమంలో డిస్కం నాయకులు ఎన్.శివశంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం, కార్యదర్శి ఎం.వి.చలపతి, రాజంపేటలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో యుఇఇయు నాయకులు శ్రీహరి, ఎస్.హరిధర్ కుమార్, రమేష్, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

ఆ శ్రద్ధ అదాని ముడుపులపై లేదెందుకు?

- పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం బియ్యం మాఫియాపై పెట్టిన శ్రద్ధ, అదాని అక్రమ డీల్‌పై ఎందుకు పెట్టలేకపోతోందని పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల ప్రశ్నించారు. రేషన్ బియ్యం అక్రమాలపై సిట్ ఏర్పాటు హర్షించదగిన అంశమేనన్నారు. సోలార్ విద్యుత్ ఒప్పందాల్లో చోటుచేసుకున్న రూ.1,750 కోట్ల ముడుపుల వ్యవహారంపై విచారణ ఎందుకు చేపట్టడం లేదో వెల్లడించాలన్నారు. ఈ మేరకు శనివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. మాజీ సిఎం స్వయంగా లంచాలు తీసుకున్నారని అమెరికా దర్యాప్తు సంస్థలు ఇచ్చిన నివేదికపై నిజాలు నిగ్గు తేల్చాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు. కూటమి ప్రభుత్వ పెద్దలు అదానికి అమ్ముడుపోయారా? లేక విచారణ చేస్తే మాజీ ముఖ్యమంత్రితో పాటు అదానిని సైతం అరెస్టు చేయాల్సి వస్తుందని భయపడుతున్నారో చెప్పాలని కోరారు. టిడిపి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సెకీతో చేసుకున్న ఒప్పందంలో భారీ అవినీతి జరిగిందని ఉద్యమాలు చేశారన్నారు. ఇప్పుడు ఎందుకు ఇలా వ్యవహరిస్తున్నారో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. లేకుంటే అదానికి అప్పుడు జగన్ అమ్ముడుపోయారు.. ఇప్పుడు చంద్రబాబు అమ్ముడుపోయారని ప్రజలు అర్థం చేసుకుంటారని పేర్కొన్నారు. రూ.1,750 కోట్ల ముడుపుల వ్యవహారంపై ఫాస్ట్‌ట్రాక్ విచారణ జరిపించాలని, సెకీతో ఒప్పందాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

కెఎస్ఇజెడ్ బాధితులకు న్యాయం చేయాలి

- సిఎం చంద్రబాబుకు మాజీ మంత్రి యనమల లేఖ

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

కాకినాడ సెజ్ బాధితులకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మాజీ మంత్రి, టిడిపి సీనియర్ నాయకులు యనమల రామకృష్ణుడు లేఖ రాశారు. కాకినాడ సెజ్ వల్ల కొంత మంది పెద్దలు, కార్పొరేట్ సంస్థలు మాత్రమే లాభపడ్డాయన్నారు. సెజ్ పేరుతో రైతులు, మత్స్యకారులు, పేదల నుంచి 10 వేల ఎకరాలకుపైగా సేకరించారని, సెజ్ కోసం భూములిచ్చిన వీరందరూ అన్యాయానికి గురయ్యారన్నారు. ఈ సెజ్ భూములను కెవి రావు తక్కువ ధరకు కొనుగోలు చేసి అనంతరం జిఎంఆర్ సంస్థకు రూ.వందల కోట్లకు విక్రయించారని లేఖలో పేర్కొన్నారు. తరువాత వైసిపి ప్రభుత్వ హయాంలో అరబిందో సంస్థకు ఈ భూములను జిఎంఆర్ సంస్థ రూ.నాలుగువేల కోట్లకుపైగా అమ్ముకుని జేబులు నింపుకుందన్నారు. పెద్ద పెద్ద సంస్థల నుంచి భూములు చేతులు మారడం తప్ప బాధితులకు ఒనగూరిందేమీ లేదన్నారు. ఒక్క బాధితునికీ ఉపాధి కల్పించిన దాఖలాలు లేవని ఈ లేఖలో పేర్కొన్నారు. పేదల నుంచి తక్కువ ధరకు బలవంతంగా భూములు కొనుగోలు చేసింది వైసిపి నేతలేనని తెలిపారు. కాలుష్యం కారణంగా ఇక్కడ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపించి భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని అసలైన రైతులకు ఇప్పించాలని, బాధితులకు అనుకూలంగా ప్రభుత్వం తగిన చర్యలు వెంటనే తీసుకోవాలని కోరారు. లేకుండా వారు సమస్యల కోసం పోరాటానికి దిగుతారని తెలిపారు. సెజ్ వల్ల బిసి రైతులు, మత్స్యకారులే ఎక్కువగా నష్టపోయారని పేర్కొన్నారు. ఈ అంశాన్ని గమనంలో ఉంచుకుని తగిన చర్యలు తీసుకోవాలని లేఖలో యనమల కోరారు.

గిరిజనులపై కేంద్రం వల

- విశాఖలో గిరిజన మేళా పేర ఆరు రోజుల కార్యక్రమాలు
- యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాముల పేరిట ఆనందం, వినోదానికే పెద్దపీట
- ఛత్తీస్‌గఢ్, ఒడిశా నుంచి 200 మంది గిరిజన యువతీ, యువకులు

నృత్యాలతో అలరించిన గిరిజన యువత

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో

గిరిజన రాష్ట్రాల్లోని యువతకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రత్యేక వల వేస్తోంది. దీనిలో భాగంగా గిరిజన యువతకు ఆనందం, వినోదం అందించే కార్యకలాపాలు చేపట్టాలంటూ కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నుంచే నేరుగా దేశంలోని గిరిజన జనాభా అధికంగా ఉండే రాష్ట్రాలు, ఆయా రాష్ట్రాల్లోగల జిల్లాల్లోని నెహ్రూ యువ కేంద్రాలకు ఆదేశాలు వస్తున్నాయి. విశాఖ జిల్లా నెహ్రూ యువ కేంద్ర అధికారులకు ఇలాంటి ఆదేశాలు వచ్చాయి. ఈ నేపథ్యంలో శనివారం నుంచి విశాఖలోని రుషికొండ గీతం ఇంజనీరింగ్ కాలేజీలో నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ (మై భారత్) ఆధ్వర్యాన 16వ జాతీయ గిరిజన యువ సమ్మేళనం శనివారం ప్రారంభమైంది. ఇది ఈ నెల 12వ తేదీ వరకూ కొనసాగనుంది. సుమారు 200 మంది ఛత్తీస్‌గఢ్, ఒడిశా నుంచి గిరిజన యువతీ, యువకులను తీసుకొచ్చి వారికి ఓరియంటేషన్ పేర వివిధ సాంస్కృతిక, ఆట, పాట కార్యక్రమాలను చూపిస్తున్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్, కాంకెర్, మొహ్లా-మాన్‌పూర్, అంబాగర్, చౌకీ జిల్లాలు, ఒడిశాలోని కందమాల్, కలహండి జిల్లాల గిరిజన యువతీ, యువకులు ఇలా విశాఖకు వచ్చారు. ఒకప్పుడు నెహ్రూ యువ కేంద్రాలు ఆయా జిల్లాలోని అన్ని ప్రాంతాల్లోగల యువతను క్రీడల వైపు ఆకర్షించే కార్యక్రమాలు చేపట్టేవి. ఈ కేంద్రాల ద్వారా అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర పోటీలకు గ్రామాలు, మండలాల నుంచి యువత ప్రాతినిధ్యం వహించేవారు. తాజాగా కేవలం గిరిజన ప్రాంతాలకు మోడీ ప్రభుత్వం పరిమితం చేసే వ్యూహం, ఏడాది పొడవునా గిరిజన యువతకు శిక్షణ ఇచ్చే కార్యక్రమాలు తీసుకోవడం అంతటా చర్చనీయాంశమైంది.

హోం శాఖ కీలక పాత్ర!

'మై భారత్' అనే నినాదంతో రెండు రాష్ట్రాల గిరిజన యువతను కలిపి ఒక చోట ఏకం చేసే పని హోం శాఖ ద్వారా దేశమంతటా అమలవుతోంది. పలు రాష్ట్రాల్లో సిఆర్‌పిఎఫ్, బిఎస్ఎఫ్ బలగాలను పదుల సంఖ్యలో ఇలా వచ్చే విద్యార్థుల వెంట (ఎస్కార్ట్‌లుగా) కేంద్ర హోం శాఖ పంపుతోంది. జిల్లాల్లోని సంబంధిత అధికారులు పక్కా ప్లాన్‌తో గిరిజన యువతను వివిధ రాష్ట్రాల నుంచి తీసుకొచ్చి ఒకచోట కూర్చోబెట్టి కేంద్రంలోని బిజెపి పాలన, ప్రధానంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యాన అమలయ్యే కేంద్ర పథకాలపై వీరికి అవగాహన కల్పించే పనిచేస్తున్నారు. ట్రైబల్ యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాములు కొన్నింటిని నెహ్రూ యువ కేంద్రం నిర్వహిస్తోంది. మై భారత్ అనే స్వయం ప్రతిపత్తి సంస్థను కేంద్రం ఏర్పాటు చేసి నెహ్రూ యువకేంద్ర సంఘటన (ఎన్‌వైకెఎస్)లకు జిల్లాల్లో అనుసంధానం చేసింది.

దేశంలోని 763 జిల్లాలు 2.83 లక్షల గ్రామాల్లో మై భారత్

దేశంలోని పలు రాష్ట్రాలకు చెందిన 763 జిల్లాల్లోని 2.83 లక్షల గ్రామాల్లో గిరిజన యువత కోసం 'మై భారత్' పనిచేస్తున్నట్లు అధికారికంగా కేంద్రం రూపొందించిన 16వ ట్రైబల్ యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాం 'మై భారత్' బ్రోచర్‌లో పేర్కొంది. ఐకానిక్ టెంపుల్లను సందర్శించేలా షెడ్యూల్ ఏర్పాటు ఎక్కడికక్కడ చేస్తున్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై వారసత్వ మూలాలను తెలుసుకునే శిక్షణా తరగతులు, సామాజిక, ఆర్థిక రంగాల్లో పురోగతికి పారిశ్రామిక వ్యవహారాలపై శిక్షణ వంటివి ఈ సందర్భంగా లక్ష్యాలుగా కేంద్రం నిర్ణయించింది. ఈ శిక్షణ ఇచ్చేందుకు ఆయా ప్రాంతాల్లో అడ్వకేట్లు, కొంతమంది లెక్చరర్లను నెహ్రూ యువ కేంద్రం ద్వారా ఎంపిక చేసుకుని కేంద్ర ప్రభుత్వ పథకాలను గిరిజనులకు తెలియజెప్పేలా చూస్తున్నారు.

గిరిజన యువత ఏమంటున్నారంటే?

విశాఖలో జరుగుతోన్న 16వ ట్రైబల్ యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాంలో ఛత్తీస్‌గఢ్ నుంచి వచ్చిన విద్యార్థులు పలువురిని 'ప్రజాశక్తి' పలుకరించగా, రాజేష్ దర్రు అనే యువకుడు మాట్లాడుతూ 'మా రాష్ట్రంలోనూ, ఇతర గిరిజన ప్రాంతాల్లోనూ కొండలు ఎక్కువగా ఉంటాయి. పెద్ద పద్ద భవనాలు ఉండవు. విశాఖలో సముద్రం చూసే అవకాశం, భవనాలను, ప్రకృతిలోని రకరకాల అనుభూతులను చూసేందుకు వచ్చాం' అని స్పందించాడు. ఇక్కడ చూసినవి ఇంటికెళ్లి కుటుంబ సభ్యులకూ చెబుతామని మిగతావారు తెలిపారు.

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న పవన్ కల్యాణ్

పాఠశాలల భద్రతపై ప్రత్యేక దృష్టి

- డొక్కా సీతమ్మ పథకంపై అధ్యయనం
- ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల భద్రతను పరిశీలిస్తున్నామని, పాఠశాలల ప్రదేశాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలనే ఆలోచన చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అన్నారు. కడప మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ (మెయిన్)లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో ముఖాముఖి నిర్వహించారు. పవన్ మాట్లాడుతూ.. విద్యార్థినుల భద్రత, గంజాయి నిరోధం, సైబర్‌క్రైమ్ నివారణ అంశాలు సవాళ్లుగా మారాయని తెలిపారు. కేంద్ర పథకాల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేస్తామన్నారు. 21వ శతాబ్దాన్ని దేశీయ యువత శాసించాలని కోరారు. డొక్కా సీతమ్మ భోజన పథకంపై లోతైన అధ్యయనం చేయాలన్నారు. అమెరికన్ పాఠశాలల మెనూ తరహాలో విద్యార్థులు దేహధారుడ్యానికి అవసరమైన మెనూపై పరిశీలన చేయాలని తెలిపారు. జపాన్ విద్యార్థుల తరహా సంస్కృతిని అలవరుచుకోవాలని సూచించారు. ఆస్ట్రేలియన్ ప్రభుత్వ తరహాలో 16 ఏళ్లు దాటని వారికి సోషల్ మీడియా వినియోగంపై నిషేధం విధించాల్సిన అవసరం ఉందన్నారు. రాయలసీమ అత్యధిక గ్రంథాలయాలు వెలసిన నేలని, అవకాశాల సీమగా మార్చాల్సిన అవసరం ఉందని తెలిపారు. మొల్ల, అన్నమయ్య, వేమన, పోతన, పుట్టపర్తి నారాయణాచార్యులు, చంద్ర పుల్లారెడ్డి, తరిమెల నాగిరెడ్డి, బల్లారి రాఘవ, కెవిరెడ్డి, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, గాడిచర్ల హరిసర్వోత్తమరావు నడిచిన నేలకు పునర్వైభవం తీసుకురావాలన్నారు. అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్‌లో అసంపూర్తిగా నిలిచిన కిచెన్ ఆధునీకరణకు, ఈ పాఠశాలలోని మెరిట్ విద్యార్థులకు ఏటా అవార్డుల ప్రదానోత్సవాలకు తన ట్రస్టు ద్వారా నిధులు కేటాయిస్తానని తెలిపారు. అంతకుముందు యాంటీడ్రగ్స్ అవేర్‌నెస్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు ఆర్.మాధవి, కృష్ణచైతన్యరెడ్డి, ఎన్.వరదరాజులరెడ్డి, పంచాయతీ రాజ్‌శాఖ కమిషనర్ కృష్ణతేజ, అధికారులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వివేకా పిఎ ఫిర్యాదు కేసులో సాక్షుల విచారణ

ప్రజాశక్తి-పులివెందుల టౌన్

మాజీ మంత్రి వైఎస్.వివేకానందరెడ్డి హత్య కేసులో ఆయన పిఎ వెంకట కృష్ణారెడ్డి వేసిన ప్రయివేట్ కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. గత ఏడాది డిసెంబర్ 15న వివేకా కుమార్తె సునీత, అల్లుడు రాజశేఖర్‌రెడ్డి, సిబిఐ ఎస్‌పి రామ్‌సింగ్‌పై పులివెందుల పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసుకు సంబంధించి పూర్తి విచారణ చేయాలని ప్రస్తుత ప్రభుత్వం పోలీసులను ఆదేశించడంతో మళ్లీ దర్యాప్తు ప్రారంభమైంది. ఈ కేసుకు సంబంధించిన సాక్షులను పోలీసులు శనివారం విచారించారు. డిఎస్‌పి కార్యాలయంలో విచారణకు లాయర్ ఓబుల్‌రెడ్డి, భరత్ కుమార్ యాదవ్, రఘునాథరెడ్డి, ఇసి.సురేంద్రనాథ్‌రెడ్డి, మూలి రాజేష్ కుమార్‌రెడ్డి, విఆర్ఒ మహేశ్వర్‌రెడ్డి విచారణకు

డిఎస్‌పి కార్యాలయంలో విచారణకు వెళ్తున్న సురేంద్రనాథ్‌రెడ్డి

హాజరయ్యారు. ప్రభావతమ్మను ఆమె ఇంటి వద్ద విచారించారు. మాజీ మంత్రి వివేకా పిఎ వెంకట కృష్ణారెడ్డి కూడా పులివెందుల డిఎస్‌పి కార్యాలయానికి వచ్చారు. హాజరైన సాక్షులను డిఎస్‌పి మురళి నాయక్ విచారించారు. వారి వాంగ్మూలాన్ని వీడియో, ఆడియో ద్వారా రికార్డు చేశారు. వ్యక్తిగత కారణాల వల్ల వైఎస్.మనోహర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, ఓబులమ్మ విచారణకు హాజరు కాలేదని, మరోసారి నోటీసులు జారీ చేసి విచారించనున్నామని పోలీసులు తెలిపారు.

26 జిల్లాల్లోనూ బిసి భవనాలు

- త్వరలో నిర్మాణాలు : మంత్రి సవిత

ప్రజాశక్తి-సోమందేపల్లి

రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాలోనూ బిసి భవనాలతో పాటు కమ్యూనిటీ భవనాల నిర్మాణాలు చేపట్టనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. సత్యసాయి జిల్లా సోమందేపల్లి మండలం కేంద్రంలో రూ.80 లక్షల ఎంపి నిధులతో నిర్మించనున్న భగీరథ కల్యాణ మండపం భూమిపూజా కార్యక్రమంలో ఎంపి బికె.పార్థసారథితో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. 2014-19లో చంద్రబాబు ప్రభుత్వం సోమందేపల్లిలో ఎకరా స్థలంలో బిసి భవనం నిర్మాణానికి రూ.రెండు కోట్లు కేటాయించిందన్నారు. తరువాత వైసిపి ప్రభుత్వం ఈ నిర్మాణాన్ని పట్టించుకోలేదని విమర్శించారు. దీంతో నాటి నుంచి బిసి భవన్ నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయిందన్నారు. ఇదే విషయం సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లగా, రాష్ట్రంలో అసంపూర్తిగా నిలిచిపోయిన బిసి భవనాలతో పాటు కొత్త భవనాల నిర్మాణాలు చేపట్టాలని సూచించారని తెలిపారు. ఇందుకోసం నిధులు కూడా మంజూరు చేశారని వెల్లడించారు. త్వరలో ఈ భవనాల నిర్మాణాలు చేపట్టి వినియోగంలోకి తీసుకురానున్నామన్నారు. ప్రతి ఇంటి నుంచి ఒక వ్యాపారవేత్తను తయారు చేయాలన్న లక్ష్యంలో భాగంగా బిసి యువతతో వ్యాపారాలు ప్రారంభించడానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఇందులో భాగంగా బిసి యువతకు ఉపాధి కల్పించడానికి స్వయం ఉపాధి రుణాలు అందజేయనున్నామని తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సవిత

యాంకరేజ్ పోర్టు మూసివేత కుట్రలను అడ్డుకుందాం

- రౌండ్ టేబుల్ సమావేశంలో కార్మిక సంఘాల పిలుపు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

కాకినాడ యాంకరేజ్ పోర్టు మూసివేతకు రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పన్నుతోందని, పోరాటాల ద్వారా దీనిని అడ్డుకొని వేలాది మంది కార్మికుల ఉపాధిని కాపాడుకుందామని కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. కాకినాడ కచేరిపేట లక్ష్మీదాస్ భవన్‌లో సిఐటియు జిల్లా అధ్యక్షుడు దువ్వా శేషబాబ్జి అధ్యక్షతన కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం శనివారం జరిగింది. సిఐటియు, ఐఎన్‌టియుసి, ఐఎఫ్‌టియు, కాకినాడ పోర్టు ఫోర్ లేబర్ యూనియన్, రైతు కూలీ సంఘం, పౌర సంక్షేమ సంఘం, ఇతర ప్రజా సంఘాల నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సిఐటియు అఖిల భారత ఉపాధ్యక్షులు జి.బేబిరాణి మాట్లాడుతూ ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన యాంకరేజి పోర్టును రాజకీయాలకు బలి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధపడిందన్నారు. అందుకు పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాను సాకుగా చూపుతోందని తెలిపారు. వందల కోట్ల రూపాయల ప్రజల సొమ్ముతో నిర్మించిన పోర్టును ప్రయివేటు వారికిచ్చి లాభాల్లో మాత్రం ప్రభుత్వం 22 శాతం మాత్రమే వాటా తీసుకోవడం ఎవరి ప్రయోజనాల కోసమని ప్రశ్నించారు. పోర్టు, వలస కార్మికులకు కార్మిక చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాకినాడ పోర్ట్ ఫోర్ లేబర్ యూనియన్ నాయకులు తలాటం వీరబాబు మాట్లాడుతూ పోర్టును



రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న దువ్వా శేషబాబ్జి

రాజకీయాలకు బలిచేస్తే వేలాది మంది కార్మికుల ఉపాధికి గండి పడుతుందన్నారు. ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.వెంకటేశ్వరు మాట్లాడుతూ కరోనా సమయంలోనూ వేలాది మందికి యాంకరేజ్ పోర్టు ఉపాధి కల్పించిందని గుర్తు చేశారు. కార్మికులకు ఉపాధి అవకాశాలను పెంచాల్సిన పాలకులు, వ్యక్తిగత కక్షలకు పోయి పోర్టును రాజకీయాల్లోకి లాగడం సరికాదన్నారు. పౌర సంక్షేమ సంఘం నాయకులు దూసర్లపూడి రమణరాజు మాట్లాడుతూ.. పేదల బియ్యం అక్రమ కొనుగోళ్లు, అమ్మకాలను అరికట్టాల్సిన పాలకులు వేలాది మందికి ఉపాధిని కల్పించే పోర్టు భవిష్యత్తును నిర్వీర్యం చేయడం తగదన్నారు. రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు రాజబాబు మాట్లాడుతూ స్మగ్లింగ్‌కు అడ్డాగా యాంకరేజీ పోర్టు మారిందని, దీని వల్ల దేశానికి ప్రమాదం పొంచి ఉందని డిప్యూటీ సిఎం వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. ఇది పోర్టు ప్రతిష్టతను దెబ్బతీస్తుందని తెలిపారు. ఐఎన్‌టియుసి కాకినాడ నగర అధ్యక్షులు తాళ్లూరి రాజు మాట్లాడుతూ గతంలో మాదిరిగా తౌడు, మొక్కజొన్న, ఐరన్ ఒర్, చిక్కుడు పొట్టు, సన్ ఫ్లవర్ కేకు తదితర వస్తువులు కాకినాడ పోర్టు నుంచి ఎగుమతి జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. బియ్యం అక్రమ రవాణాపై నిర్ణీత సమయంలోగా విచారణ చేపట్టి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

పోర్టుపై ఆధారపడి పని చేస్తున్న కార్మికులందరూ ఉపాధిని కాపాడుకోవడం కోసం రాజకీయాలకతీతంగా పోరాటానికి సిద్ధపడాలని రౌండ్‌టేబుల్ సమావేశం తీర్మానించింది. తొలుత డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌కు పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. ఈ సమావేశంలో సిఐటియు, రైతు సంఘం, వృత్తిదారుల సంఘం, ఐఎఫ్‌టియు, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

పొగ మంచుతో విమానాల దారి మళ్లింపు

ప్రజాశక్తి -గోపాలపట్నం (విశాఖపట్నం)

విశాఖ వచ్చే పలు విమానాలను పొగమంచు ప్రభావంతో శనివారం ఉదయం దారి మళ్లించారు. మరికొన్ని విమానాలు ఆలస్యంగా విశాఖ చేరుకున్నాయి. హైదరాబాద్ నుంచి విశాఖ, బెంగళూరు నుంచి విశాఖకు రావలసిన ఇండిగో విమానాలను శనివారం ఉదయం హైదరాబాద్‌కు మళ్లించారు. ఢిల్లీ నుంచి విశాఖ రావలసిన ఇండిగో విమానాన్ని భువనేశ్వర్‌కు మళ్లించారు. మరో రెండు ఇండిగో విమానాలు ఆలస్యంగా నడిచాయి. చెన్నై నుంచి విశాఖకు ఉదయం 7.45 గంటలకు రావలసిన విమానం 9.58 గంటలకు, విజయవాడ నుంచి విశాఖ 8.35 రావలసిన విమానం 10 గంటలకు విశాఖకు చేరుకున్నాయి.

హెచ్‌ఎస్ఎల్ నూతన డైరెక్టర్‌గా కమాండర్ రాకేష్ ప్రసాద్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ (విశాఖపట్నం)

కమాండర్ రాకేష్ ప్రసాద్

హిందూస్తాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ (హెచ్ఎస్ఎల్) కొత్త డైరెక్టర్ (కార్పొరేట్ ప్లానింగ్ అండ్ పర్సనల్)గా కమాండర్ రాకేష్ ప్రసాద్ (రిటైర్డ్) శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన గత 32 సంవత్సరాలుగా ఇండియన్ నేవీలో పలు విభాగాల్లో పని చేశారు. లోనావాలాలో నేవల్ ఇంజనీరింగ్ కోర్సు అభ్యసించిన ఆయన 1992 డిసెంబర్ 5న భారత నౌకాదళంలోకి ప్రవేశించారు. జెఎన్‌యు నుంచి ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో బిటెక్‌తో పాటు వెల్లింగ్టన్ డిఫెన్స్ సర్వీసెస్ స్టాఫ్ కాలేజ్ నుంచి పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీని పూర్తి చేశారు. నౌకాదళ వృత్తిలో అనేక ఫ్రంట్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో పని చేశారు. విశాఖపట్నంలోని నేవల్ డాక్‌యార్డ్‌లో మేనేజర్ (ఆయుధం), డిప్యూటీ జనరల్ మేనేజర్ (ఆయుధం), అదనపు జనరల్ మేనేజర్ (ప్రొడక్షన్)తో సహా కీలక పదవులు నిర్వహించారు. కమాండర్ హోదాలో హెడ్‌క్వార్టర్స్ ఈస్టర్న్ నేవల్ కమాండ్‌లో కమాండ్ ఎలక్ట్రికల్ ఆఫీసర్‌గా, విశాఖపట్నంలోని ఫ్లీట్ మెయింటెనెన్స్ యూనిట్‌కు ఆఫీసర్-ఇన్‌ఛార్జ్‌గా, ముంబాయిలోని నట్ట (ఎన్ఎటి టిఎ) డైరెక్టర్‌గా పని చేశారు.

రేపు ఎల్ఐసి బీమా సఖి యోజన ప్రారంభం

ప్రజాశక్తి - హైదరాబాద్ : ప్రభుత్వ రంగంలోని లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసి) కొత్తగా అందుబాటులోకి తెస్తోన్న బీమా సఖి యోజనను ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించనున్నారు. దీన్ని డిసెంబర్9న హర్యానాలోని పానిపట్‌లో ప్రధాని ఆవిష్కరించనున్నారని ఎల్ఐసి ఓ ప్రకటనలో తెలిపింది. ఈ కార్యక్రమానికి హర్యాణ గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, హర్యాణ సిఎం సహా కేంద్ర, రాష్ట్ర మంత్రులు హాజరు కానున్నారని వెల్లడించింది. బీమా రంగంలో ఉద్యోగావకాశాలు కల్పించడం ద్వారా మహిళలకు సాధికారత కల్పించే లక్ష్యంతో దీన్ని ఏర్పాటు చేసింది. ఈ పథకం కింద మహిళలు ఎల్ఐసి ఏజెంట్లుగా మారొచ్చు. తద్వారా వారు బీమాను విక్రయించి ఆదాయాన్ని పొందగలుగుతారు. మహిళా సాధికారత మరియు ఆర్థిక స్వాతంత్ర్యాన్ని ప్రోత్సహించే విస్తృత ప్రయత్నాలలో ఈ చొరవ తీసుకున్నట్లు ఎల్ఐసి వర్గాల సమాచారం.

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్‌లో 'అమితాబ్ ఎఐ' సేవలు

హైదరాబాద్ : కృత్రిమ మేధా (ఎఐ) సాయంతో తమ ఖాతాదారులకు మరింత మెరుగైన సేవలను అందించాలని నిర్ణయించామని ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ వెల్లడించింది. తమ బ్యాంక్ శాఖల్లో ఎఐ పవర్డ్ హోలోగ్రాఫిక్ డిజిటల్ అవతార్‌ను ప్రవేశపెట్టినట్లు తెలిపింది. తొలుత ముంబయిలోని ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ జుహు శాఖలో ఈ సేవలను ప్రారంభించినట్లు వెల్లడించింది. బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్ రూపంతో ఇది హోలోగ్రామ్ లాగా కనిపించి వినియోగదారులకు సాయం అందించనుందని పేర్కొంది. బ్యాంకులో ఉండే హోలోగ్రాఫిక్ ఎక్స్‌టెండెడ్ రియాలిటీ (హెచ్ఎక్స్ఆర్) పరికరం సాయంతో డిజిటల్ అవతార్‌తో నేరుగా సంభాషించొచ్చని పేర్కొంది. దీని ద్వారా బ్యాంక్ సేవలు, ఉత్పత్తులకు సంబంధించిన సమాచారం పొందవచ్చని.. త్వరలోనే మరిన్ని శాఖల్లో ఈ ఎఐ సేవలను అందుబాటులోకి తేనున్నట్లు ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ బిజినెస్ ఎక్స్‌లెన్స్ అండ్ కార్పొరేట్ స్ట్రాటజీ హెడ్ శ్రీపాద్ షెండే తెలిపారు.

యువరైతు ఆత్మహత్య


నరేష్ (ఫైల్)

ప్రజాశక్తి - ఆత్మకూరు

అప్పుల బాధ తాళలేక యువరైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన అనంతపురం జిల్లా ఆత్మకూరు మండల పరిధిలో శనివారం చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యుల వివరాల మేరకు.. పంపనూరు గ్రామానికి చెందిన నరేష్ (25) ఉపాధి హామీ చట్టం ఫీల్డ్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నారు. దీంతో పాటు తనకున్న ఐదెకరాల పొలం సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. పంటల సాగు, బోర్లు వేసేందుకు దాదాపు రూ.ఎనిమిది లక్షల వరకు అప్పులు చేశారు. అప్పులకు వడ్డీ భారం అధికం కావడం, పంటలు దక్కకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురై తన ఇంటి వద్ద చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లక్ష్మీనారాయణ తెలిపారు.

కుక్కల దాడిలో వృద్ధురాలు మృతి

ప్రజాశక్తి-గుమ్మలక్ష్మీపురం (పార్వతీపురం మన్యం జిల్లా)

కుక్కల దాడిలో వృద్ధురాలు మృతి చెందిన సంఘటన పార్వతీపురం మన్యం జిల్లా జియ్యమ్మవలస మండలంలో శనివారం చోటు చేసుకుంది. గ్రామస్తులు కథనం ప్రకారం.. వెంకటరాజపురానికి చెందిన గండి పార్వతి (71) పొలంలో గడ్డి కోస్తుండగా కుక్కలు వెనుక నుంచి దాడి చేశాయి. దీంతో ఆమె అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటికే వెంకటరాజపురం, బిత్రపాడు గ్రామాల్లో కుక్కల దాడిలో ముగ్గురు మృతి చెందారు. కుక్కల బెడదతో పొలాలకు వెళ్లాలంటేనే గ్రామ ప్రజలు, రైతులు భయాందోళనకు గురవుతున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కుక్కల బారి నుంచి తమను రక్షించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మృతి చెందిన పార్వతి (ఫైల్)

ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న యువతి

ప్రేమించలేదని హత్యాయత్నం

- యువతి శరీరంపై 13 కత్తిపోట్లు
- పరారీలో నిందితుడు

ప్రజాశక్తి - వేముల (కడప)

తనను ప్రేమించలేదనే కారణంతో యువతిపై హత్యాయత్నానికి ఒడిగట్టాడు ఓ ప్రేమోన్మాది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆమెపై కత్తితో దాడి చేశాడు. యువతి శరీరంపై 13 కత్తిపోట్లు ఉన్నాయి. ఈ సంఘటన కడప జిల్లా వేముల మండలంలోని వి.కొత్తపల్లి గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. బాధితురాలి తండ్రి కథనం మేరకు.. కొత్తపల్లెకు చెందిన విఆర్ఎ భాస్కర్ కుమార్తె షర్మిలను అదే గ్రామానికి చెందిన కుళాయిప్ప అనే యువకుడు గత కొద్దిరోజులుగా ప్రేమ పేరుతో వేధించేవాడు. ఆమె తిరస్కరించడంతో చంపుతానని బెదిరించేవాడు. ఈ నేపథ్యంలో శనివారం సాయంత్రం ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో షర్మిలపై కత్తితో దాడి చేశాడు. ఆమె తప్పించుకుని బయటకు రావడంతో నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు. తీవ్రంగా గాయపడిన యువతిని స్థానికులు పులివెందుల ప్రభుత్వాస్పత్రికి తరలించారు. యువతి ఒంటిపై సుమారు 13 కత్తిపోట్లు ఉన్నాయని వైద్యులు గుర్తించి మెరుగైన చికిత్స కోసం ఓ ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. బాధితురాలి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

మారుతి సుజుకి జిమ్నీ కార్లు రీకాల్

న్యూఢిల్లీ : దేశంలోనే అతిపెద్ద కార్ల తయారీ కంపెనీ మారుతి సుజుకి ఎంతో మహీంద్రా థార్‌కు పోటీగా తయారు చేసిన జిమ్నీ కార్లను రీకాల్ చేయనుంది. ఇప్పటి వరకు మార్కెట్లో విక్రయించిన అన్ని జిమ్నీ వేరియంట్లను రీకాల్ చేసి ఉచితంగా సర్వీసు చేసి ఇవ్వనున్నట్లు ఆ కంపెనీ వెల్లడించింది. మారుతి సుజుకి జిమ్నీ కారు 80 కిలోమీటర్ల వేగంతో వెళున్న సమయంలో బ్రేక్ వేస్తే వైబ్రేషన్స్ వస్తున్నట్లు వినియోగదారులు ఫిర్యాదు చేశారు. అదే వేగం 60 కిలోమీటర్లకు తగ్గితే వైబ్రేషన్ పోతుందని గుర్తించారు. దీంతో కంపెనీ ఈ సమస్యను పరిష్కరించడానికి రీకాల్ చేస్తోన్నట్లు తెలిపింది. ఈ సమస్యను ఉచితంగానే పరిష్కరించనున్నట్లు వెల్లడించింది. జిమ్నీ ఎక్స్‌షోరూం ధరల శ్రేణి రూ.12.74 లక్షల నుంచి రూ.15.05 లక్షలుగా ఉంది.

వొడాఫోన్ ఐడియా అన్‌లిమిటెడ్ డేటా

- రూ.365 పైబడిన రీచార్జ్‌తో ఉచితం

న్యూఢిల్లీ : ప్రయివేటు టెల్కో వొడాఫోన్ ఐడియా (విఐ) సరికొత్త ఆఫర్ 'సూపర్ హీరో ప్రీపెయిడ్'ను అందుబాటులోకి తెచ్చినట్లు ప్రకటించింది. ఈ ప్లాన్‌తో అర్ధరాత్రి 12 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉచిత అపరిమిత డేటా పొందవచ్చని వెల్లడించింది. ప్రస్తుతం రాత్రి 12 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు ఉచిత డేటా ఇస్తోంది. ఎంపిక చేసిన సర్కిళ్లలో ఇకపై మరో ఆరు గంటల పాటు అదనంగా ఈ ప్లాన్ అందుబాటులోకి తెస్తోన్నట్లు వెల్లడించింది. రోజువారీ 2జిబి లేదా అంతకంటే ఎక్కువ మొత్తం డేటా కలిగిన ప్లాన్‌తో రీఛార్జి చేసుకున్న వారికి సూపర్ హీరో ప్రీపెయిడ్ ప్లాన్ ప్రయోజనాలను అందిస్తోన్నట్లు పేర్కొంది. అదే విధంగా రూ.365పైబడి రీచార్జి చేసుకున్న వారికి ఈ ఆఫర్ వర్తిస్తుందని తెలిపింది.

సంపాదకీయం

హక్కుల కోసం..

రక్తం ఏరులై పారుతున్నా, బాంబులకు శరీరాలు శకలాలుగా మారుతున్నా... ఆగని హక్కుల పోరాటం. కొండలు గుట్టల్లోని విలువైన ఖనిజాల కోసం హక్కుల హననం ఒకవైపు, మతం పేరుతో మైనార్టీల హక్కులపై నిరంతర దాడి మరోవైపు... యధేచ్ఛగా సాగిపోతోంది. గాజా నుంచి మణిపూర్ వరకూ సాగుతోన్న మారణహోమం మనకిదే గుర్తు చేస్తోంది. 'ఏ దేశ చరిత్ర చూసినా/ ఏమున్నది గర్వకారణం?/ నరజాతి చరిత్ర సమస్తం/ పరపీడన పరాయణత్వం/... నరజాతి చరిత్ర సమస్తం/ రణరక్త ప్రవాహసిక్తం' అంటారు మహాకవి శ్రీశ్రీ. ప్రపంచ వ్యాప్తంగా నేడు మానవ హక్కులపై దాడి జరుగుతోంది. జాతి, వర్ణ, లింగ, కుల, మత, రాజకీయ వివక్షలకు గురవుతూనే వున్నారు. యుద్ధం జరుగుతున్న ప్రతిచోటా మొదటి బాధితులు బాలలు, మహిళలే. 'ఎవరినీ చిత్ర హింసలకు గురిచేయరాదు. ఎవరినీ క్రూరమైన, అమానవీయమైన, అవమానకరమైన శిక్షకు గురిచేయరాదు' అని ఐక్యరాజ్య సమితి రూపొందించిన మానవ హక్కుల పత్రం స్పష్టం చేస్తోంది. అందరి హక్కులు కాపాడతామని ఐరాస సభ్యదేశాలు సంకల్పం తీసుకున్నాయి.

గాజాపై ఇజ్రాయిల్ సాగిస్తోన్న జాతి హననంపై ఐక్యరాజ్యసమితితో పాటు మానవహక్కుల సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నా... మానవ హక్కుల పరిరక్షకులుగా ఫోజు పెట్టే అమెరికా కానీ, ఇతర పశ్చిమ దేశాలు కానీ పల్లెత్తు మాట అనడంలేదు. మరోవైపు, మణిపూర్ తగలబడుతోంటే భారత్‌లో ప్రజాస్వామ్యం విలసిల్లుతోందని దండోరవేస్తూ... విదేశీ పర్యటనల్లో మునిగితేలుతున్నారు ప్రధాని నరేంద్రమోడీ. ప్రపంచంలోనే అతి పెద్ద జనాభా వున్న దేశంగా అవతరించిన భారత్ ఇప్పటికే ఆహార అభద్రత, పర్యావరణం, నిరుద్యోగం, పిల్లల్లో రక్తహీనత వంటి అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతుంటే, ఇది చాలదన్నట్లు... ఇకనుంచి కొత్త జంటలు కనీసం ముగ్గురు పిల్లలను కనాలని ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ పిలుపునిచ్చారు. అస్సాంలో బీఫ్ తినడంపై నిషేధం విధించింది అక్కడి బిజెపి ప్రభుత్వం. వాస్తవానికి అక్కడ బీఫ్ తినడం నిషేధం కాదు. ఉత్తరప్రదేశ్‌లో ఒక హిందువు ఇంటిని డాక్టర్ అయిన ఒక ముస్లిం వ్యక్తి కొనుక్కున్నాడని నానాయాగీ చేసి, ఆ ఇంటిని తిరిగి ఇప్పించేశారు. దేశంలో ప్రతిరోజూ... ప్రతిచోటా హక్కుల ఉల్లంఘన సాగిపోతూనే వుంది. ప్రజలు ఏమి తినాలో, ఏమి ధరించాలో, ఏ యిల్లు కొనుగోలు చేయాలో... చివరకు ఎంతమంది బిడ్డలను కనాలో కూడా వారే నిర్ణయించేస్తూ... హక్కులను పాతరేస్తున్నారు. 'మన పోరాటం డబ్బుకోసం కాదు, అధికారంకోసం కాదు... స్వేచ్ఛ, మానవత్వ పునరుద్ధరణలే మన లక్ష్యాలు' అంటారు అంబేద్కర్.

సృష్టిలోని ప్రతి వ్యక్తికీ హక్కులుంటాయి. ఒక వ్యక్తి అభివృద్ధి సాధించాలంటే, ఆహారం, విద్య, వైద్యం, నైపుణ్యం, స్వేచ్ఛ వంటి సదుపాయాలతో పాటు ముఖ్యంగా జీవించే హక్కు ప్రతి ఒక్కరికీ వుంటుంది. 'బతుకంటే చావు కాదనీ/ ఆహారమంటే గాలి కాదనీ/ ఈ భూమి ఎవరి సొత్తు కాదనీ/ బతికే హక్కు మీకు వుందనీ మీరు తెలుసుకుంటారు' అంటారో కవయిత్రి. సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, సామాజిక న్యాయం వంటి మానవీయ విలువలను సమర్ధించే ప్రజాస్వామ్య వ్యవస్థలో కనుమరుగవుతున్న ఈ హక్కుల కోసం పోరాటం చేయాల్సివస్తోంది. సమానత్వం, భావప్రకటన, వ్యక్తి స్వేచ్ఛ, మత స్వేచ్ఛ వంటివి రాజ్యాంగం ఈ దేశ పౌరులకు ప్రసాదించిన హక్కులు. ఒక వ్యక్తి హుందాగా, స్వేచ్ఛగా బతకడానికి అవి కనీసావసరం. ఇవి ప్రజాస్వామ్య వ్యవస్థలో అంతర్భాగం. అణచివేతలేని సమాజ నిర్మాణం కోసం నిరంతరం సాగించే కృషికి గుర్తుగా ప్రతి యేడాది డిసెంబర్ 10ని 'మానవహక్కుల దినోత్సవం'గా ప్రపంచమంతా పాటిస్తోంది. 'మనకి మిగిలినవి హక్కులు- బాధ్యతలన్నీ ప్రభుత్వానివి' అంటాడు బుచ్చిబాబు. ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘనల నుంచి, విధ్వంసం నుంచి కాపాడేందుకు అంతర్జాతీయ సమాజం మేల్కొనాలి. మానవ హక్కులను పరిరక్షణకు నడుం కట్టాలి.

మంచిమాట



తెలివైన వారెప్పుడూ
కాలాన్ని క్షణం కూడా
వృథా చేయకుండా
సద్వినియోగం చేసుకుంటారు.

- జాన్ రస్కిన్,
బ్రిటిష్ కవి, విమర్శకుడు.

W Ruskin

నమో అదానీ...కుట్ర కహానీ

ఏదో ఒక చర్చకు మార్గం సుగమమైందని సంతోషించేంతలో బిజెపి ప్రతిపక్ష నేతపైనే అతి పెద్ద దేశద్రోహి ముద్రతో రభస సృష్టించడం పరిశీలకులను దిగ్భ్రాంతికి గురి చేసింది. ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్టు (ఒసిసిఆర్‌పి) అదానీపై తీవ్ర ఆరోపణలు తీసుకురావడం వెనక భారత్‌కు వ్యతిరేకంగా అంతర్జాతీయ కుట్ర చేస్తున్న శక్తులు దాగివున్నాయని బిజెపి నేత సంబిత్ పాత్ర పాట ఎత్తుకున్నారు. వీరిని ప్రోత్సహిస్తున్న ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ దేశానికి ద్రోహి నెంబర్ 1గా వున్నారని ఆరోపించారు. ప్రతిపక్ష నేతపై సభ వెలుపల ఇంత ఆరోపణ చేయడాన్ని లోక్‌సభ పరిగణనలోకి తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ స్పీకర్‌కు లేఖ రాసింది. మరో వంక కాంగ్రెస్ వామపక్షాలు, మరికొన్ని లౌకిక పార్టీలు మొహాలకు తొడుగులు వేసుకుని సభాప్రాంగణంలో నిరసన తెలిపాయి. అదానీ వ్యవహారాలపై చర్చ జరగాల్సిందేనని పట్టుపట్టాయి.

ప్రస్తుతం

జాతీయ టీవీ ప్రముఖుడైన రాజ్‌దీప్ సర్దేశాయ్‌ని మరో మీడియా ప్రముఖుడైన కరణ్ థాపర్ ఇటీవల ఇంటర్వ్యూ చేశారు. దక్షిణ భారత దేశంలో కొన్ని రోజుల పాటు పార్లమెంటు సమావేశాలు జరపాలంటూ వస్తున్న ప్రతిపాదనపై ఏమంటారని కరణ్ ప్రశ్నించారు. అసలు పార్లమెంటు అనేది సక్రమంగా నిర్వహించితే కదా ఎక్కడ పెట్టాలనేది ఆలోచించడానికి అని రాజ్‌దీప్ ఎదురు ప్రశ్న వేశారు. ప్రధాని మోడీ అసలు సభలకు వస్తున్నారా? లోతుగా జరిగిన చర్చలపై సమాధానాలు ఇస్తున్నారా? అదే లేనప్పుడు ఉత్తర దక్షిణ మీమాంస ఏముందని అడిగారు. గత వారం రోజులుగా లోక్‌సభ రాజ్యసభ తీరుతెన్నులు గమనించే వారెవరికైనా కలిగే సందేహమే ఇది. ఎప్పుడు మొదలై ఎప్పుడు వాయిదా పడిపోతున్నాయో, ఎంత మొక్కుబడిగా ఏకపక్షంగా ముగిసిపోతున్నాయో చూస్తుంటే...ఒకప్పుడు దేశమంతా వేయి కళ్లతో ఎదురు చూసిన ఉన్నత స్థాయి సభలు ఇవేనా అని అనుమానం వస్తుంది. నోట్ల రద్దు నుంచి కాశ్మీర్ 370 రద్దు వరకూ ఎంత తీవ్రమైన మౌలికమైన అంశమైనా సరే ఎదురు దాడి తప్ప మరే ధ్యాస లేనట్టు వ్యవహరిస్తున్న బిజెపి, ఎన్‌డిఎ వైఖరి చూస్తే మోడీకి అసలు ఈ పార్లమెంటు అంటేనే నచ్చదని స్పష్టమవుతుంది. దానికి తగినట్టే గత పాతికేళ్లలో బిజెపి అధ్యక్ష తరహా పాలన గురించి అనేకసార్లు చర్చకు పెట్టింది. ఇప్పుడు కూడా రాజ్యాంగంపై రెండు రోజుల చర్చ చేస్తామంటున్నారు గనక ఆ సందర్భంలో మళ్లీ ఇది ముందుకు వచ్చే అవకాశముంది. ఒకే దేశం ఒకే ఎన్నిక మంత్ర జపం వాస్తవానికి ఆ దిశలో కేంద్రీకృత పాలన తీసుకువచ్చే కుట్రలో ఒక అడుగు మాత్రమేనని గ్రహించాల్సి వుంది. ప్రజలకూ దేశానికీ అవసరమైన రాజకీయంగా ప్రతికూలమైన అంశాలను దాటవేయడం ప్రతిపక్షాల పీక నొక్కడం మోడీ హయాంలో పరిపాటిగా మారింది. కాకపోతే ఈ సభల్లో మరో అడుగు ముందుకేసి ప్రతిపక్షాల విమర్శకు రివర్స్‌గా తామొక పోటీ ఎజెండా తీసుకురావడం చూస్తున్నాం.

తెలకపల్లి రవి

దేశమంటే అదానీయేనా?

ఈ సమావేశాలకు కొంచెం ముందుగానే అమెరికా న్యాయశాఖ అదానీ గ్రూపునకు సంబంధించిన అదానీ గ్రీన్ ఎనర్జీ కార్పొరేషన్ లంచాల భాగోతం బయటపెట్టింది. ఆ దేశ సెక్యూరిటీ ఎక్స్ఛేంజి కమిషన్ (సెక్) కూడా ఆ కంపెనీ విదేశాలలో అవినీతి కార్యకలాపాలపై వాస్తవాలను దాచిపెట్టిందని కేసులో పేర్కొంది. అమెరికా చట్టాలను ఉల్లంఘించినందుకుగాను వారు ఈ విషయం బయటికి తీసుకువచ్చినా నిజానికి దీని ప్రభావం ఎక్కువగా పడింది ఇండియాపైన, అందులోనూ ఎ.పి పైన. పైగా అదానీ కంపెనీ అక్రమాలపై అంతర్జాతీయ స్థాయిలో రభస రేగడం ఇది మూడోసారి. గత రెండు సార్లలాగే ఇప్పుడు కూడా మోడీ సర్కారు ఈ విషయమై గప్‌చిప్‌గా వుండిపోయింది. పైగా ఇది తమ కేంద్రానికి సంబంధంలేని ప్రైవేటు వ్యవహారమని తప్పుకోజూసింది. కేంద్ర సంస్థ సెకి, అప్పుడు సంతకాలు చేసిన ఎపి ప్రభుత్వం, ముడుపులు లబ్ధి పొందినట్టు చెబుతున్న ఎపి నెంబర్1...ఇవేవీ ఈ దేశానికి సంబంధం లేనివి కావే? ఈ ఒప్పందాలు జరగలేదనీ వారెవరూ చెప్పడం లేదే? అదానీ ఎదుగుదలతో ఆమూలాంతం ముడిపడిన పాలనా కాలం మోడీదే. దీంతో ఆయనకు కాకపోతే మరెవరికి సంబంధముంటుంది? పైగా సెకీ కేంద్ర సంస్థగానే రాష్ట్రాల మధ్య సమన్వయం చేస్తుంది గనక ఆ రీత్యా కూడా బాధ్యత వహించాల్సింది కేంద్రమే కదా? ఇవన్నీ తెలుసు గనకే పార్లమెంటులో ఈ అంశంపై చర్చ దాటేయడానికి అడుగడుగునా ప్రభుత్వం అడ్డుపడింది. మూడు రోజులు ఈ అంశంపై వివాదంతోనే గడిచిపోయింది. ఈ లోగా బిజెపి యేతర పార్టీలు కూడా కొన్ని చర్చ కోసం పట్టు పట్టకుండా తప్పుకోవడానికి ప్రయత్నించాయంటే అదానీల ప్రభావం ఎంతో తెలుస్తుంది. ఇదే సమయంలో సభ వెలుపల బిజెపి నేతలు మంత్రులు వారిని నడిపించే ఆరెస్సెస్ బాసులు కూడా అదానీపై ఆరోపణలు ఉద్దేశపూర్వకమైనవని ఎదురుదాడి మొదలుపెట్టారు. మీడియాలో వ్యాసాలు రాయించారు. ఇది దేశంపైనే కుట్ర అని పల్లవి ఎత్తుకున్నారు. పార్లమెంటు సలహా సంఘం సమావేశంలో తర్జన భర్జనల తర్వాత రాజ్యాంగంపై రెండు రోజుల పాటు చర్చ జరుపుదామని మధ్యే మార్గంలో ఒక ఒప్పందానికి వచ్చారు. రాజ్యాంగం 75వ వార్షికోత్సవమంటూ ఏకపక్షంగా జరిపేసిన ధోరణి నుంచి మోడీ సర్కారు దిగిరావలసి వచ్చింది. అయితే తీరా చర్చలో వారి కోణం ఏమిటనేది వాస్తవంగా చూడాల్సిందే. కాగా కేంద్రం నిరంకుశ పోకడలు నిరసించడం ప్రతిపక్షాల ఎజెండాగా వుండొచ్చు.

అదానీ కంపెనీ అక్రమాలపై అంతర్జాతీయ స్థాయిలో రభస రేగడం ఇది మూడోసారి. గత రెండు సార్లలాగే ఇప్పుడు కూడా మోడీ సర్కారు ఈ విషయమై గప్‌చిప్‌గా వుండిపోయింది. పైగా ఇది తమ కేంద్రానికి సంబంధంలేని ప్రైవేటు వ్యవహారమని తప్పుకోజూసింది. కేంద్ర సంస్థ సెకి, అప్పుడు సంతకాలు చేసిన ఎపి ప్రభుత్వం, ముడుపులు లబ్ధి పొందినట్టు చెబుతున్న ఎపి నెంబర్1...ఇవేవీ ఈ దేశానికి సంబంధం లేనివి కావే? ఈ ఒప్పందాలు జరగలేదనీ వారెవరూ చెప్పడం లేదే? అదానీ ఎదుగుదలతో ఆమూలాంతం ముడిపడిన పాలనా కాలం మోడీదే. దీంతో ఆయనకు కాకపోతే మరెవరికి సంబంధముంటుంది? పైగా సెకీ కేంద్ర సంస్థగానే రాష్ట్రాల మధ్య సమన్వయం చేస్తుంది గనక ఆ రీత్యా కూడా బాధ్యత వహించాల్సింది కేంద్రమే కదా? ఇవన్నీ తెలుసు గనకే పార్లమెంటులో ఈ అంశంపై చర్చ దాటేయడానికి అడుగడుగునా ప్రభుత్వం అడ్డుపడింది. మూడు రోజులు ఈ అంశంపై వివాదంతోనే గడిచిపోయింది. ఈ లోగా బిజెపి యేతర పార్టీలు కూడా కొన్ని చర్చ కోసం పట్టు పట్టకుండా తప్పుకోవడానికి ప్రయత్నించాయంటే అదానీల ప్రభావం ఎంతో తెలుస్తుంది. ఇదే సమయంలో సభ వెలుపల బిజెపి నేతలు మంత్రులు వారిని నడిపించే ఆరెస్సెస్ బాసులు కూడా అదానీపై ఆరోపణలు ఉద్దేశపూర్వకమైనవని ఎదురుదాడి మొదలుపెట్టారు. మీడియాలో వ్యాసాలు రాయించారు. ఇది దేశంపైనే కుట్ర అని పల్లవి ఎత్తుకున్నారు.

ప్రతిపక్షాల కుట్రా?

ఏదో ఒక చర్చకు మార్గం సుగమమైందని సంతోషించేంతలో బిజెపి ప్రతిపక్ష నేతపైనే అతి పెద్ద దేశద్రోహి ముద్రతో రభస సృష్టించడం పరిశీలకులను దిగ్భ్రాంతికి గురి చేసింది. ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్టు (ఒసిసిఆర్‌పి) అదానీపై తీవ్ర ఆరోపణలు తీసుకురావడం వెనక భారత్‌కు వ్యతిరేకంగా అంతర్జాతీయ కుట్ర చేస్తున్న శక్తులు దాగివున్నాయని బిజెపి నేత సంబిత్ పాత్ర పాట ఎత్తుకున్నారు. వీరిని ప్రోత్సహిస్తున్న ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ దేశానికి ద్రోహి నెంబర్ 1గా వున్నారని ఆరోపించారు. ప్రతిపక్ష నేతపై సభ వెలుపల ఇంత ఆరోపణ చేయడాన్ని లోక్‌సభ పరిగణనలోకి తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ స్పీకర్‌కు లేఖ రాసింది. మరో వంక కాంగ్రెస్ వామపక్షాలు, మరికొన్ని లౌకిక పార్టీలు మొహాలకు తొడుగులు వేసుకుని సభాప్రాంగణంలో నిరసన తెలిపాయి. అదానీ వ్యవహారాలపై చర్చ జరగాల్సిందేనని పట్టుపట్టాయి. అదే సమయంలో బిజెపి తమ ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో వరుసగా పోస్టులతో ఈ ఆరోపణలు కొనసాగించింది. జార్జి సోరోస్ అనే శతకోటీశ్వరుడు అమెరికా విదేశాంగ శాఖతో కలసి భారత దేశానికి వ్యతిరేకంగా సాగించే కుట్రలో భాగంగానే ఒసిసిఆర్‌పి నడిపిస్తున్నారనీ, దాని ఖర్చులో సగం ఆయనే భరిస్తున్నారని వ్యాఖ్యానించింది. ఈ నాలుగేళ్లలో కాంగ్రెస్ లేవనెత్తిన ప్రతి అంశం కూడా ఈ శక్తుల నుంచి వచ్చినవాటి ఆధారంగానే నడిచాయని పేర్కొంది.

విచిత్రమేమంటే వామపక్షాలు కార్మిక సంఘాలు, సమాంతర మీడియా కాంగ్రెస్‌తో నిమిత్తం లేకుండా అనేక తీవ్ర విమర్శలు చేశాయి. ప్రపంచీకరణ ముసుగులో సాగుతున్న కార్పొరేట్ భాగోతాలను బహిర్గతం చేశాయి. అయితే లౌకిక వామపక్షాల నిరసనలపై స్పందించకుండా కాంగ్రెస్‌ను ముందు పెట్టి దాడి చేయడం బిజెపి, ఆరెస్సెస్‌ల కీలక వ్యూహం. గతంలో వైర్, న్యూస్ క్లిక్ వంటి సంస్థలపై దాడి చేసినప్పుడు ఇదే తరహా ఆరోపణలు మరో విధంగా తీసుకువచ్చిన సంగతి గుర్తుండే వుంటుంది (ప్రణయ్ రాయ్ దంపతుల ఎన్డీటీవీని హస్తగతం చేసుకోవడానికి కూడా బూటకపు ఆరోపణలతో ఒత్తిడి తెచ్చి అన్నీ రాయించేసుకున్నాక ఇప్పుడు ఆ కేసులు కొట్టేశారట!). ఏదైతేనేం విశ్వగురువుగా అందరూ తమను పొగుడుతున్నారని టముకు వేసుకున్నప్పుడు ఇదే అమెరికా, పాశ్చాత్య దేశాల సంస్థలు గొప్పవైపోతాయి. అలాంటి సంస్థలే తెర వెనక వుండి కాంగ్రెస్‌కు వత్తాసునిస్తున్నాయని ఇప్పుడు చేస్తున్న ఆరోపణ. పెగాసస్, కులగణన, ప్రజాస్వామ్యానికి ప్రమాదం, ప్రపంచ ఆకలి సూచిక లెక్కలు, మత స్వేచ్ఛలపై వేటు, మీడియాపై దాడి ఇలా వచ్చిన ఆరోపణలన్నీ కుట్రలో భాగంగా తీసుకొస్తున్నారట.

అదానీ కోసం అభాండాలా?

2020 నవంబర్ 13న బ్రిటిష్ పత్రిక ఫైనాన్షియల్ టైమ్స్ గౌతం అదానీ మోడీకి రాక్‌ఫెల్లర్‌లా పని చేస్తున్నాడని, అదానీని దెబ్బతీస్తేగానీ మోడీని ఎదుర్కొనడం సాధ్యం కాదని రాసిందట. 2023లో జి20 సమావేశాలకు కాస్త ముందుగా రాహుల్‌గాంధీ అదానీ సమస్యను ముందుకు తెచ్చి మోడీపై దాడి కేంద్రీకరించాడట. ఇక్కడ అదానీ సాకు మాత్రమేననీ మోడీపైనే దాడి అని బిజెపి పోస్టు చిత్రిస్తున్నది. పెగాసస్ అంశం కూడా ఒసిసిఆర్‌పినే నివేదించింది గనక దాన్నీ అదానీ సమస్యనూ కూడా కుట్రగా చూపించే ప్రయత్నం చేస్తున్నది. ఇంతా చేసి ఈ ప్రత్యారోపణ కోసం బిజెపి ఉటంకించింది 'మీడియా పార్ట్' అనే ఫ్రెంచి పరిశోధనాత్మక సైట్‌ను మాత్రమే. రాఫెల్ కుంభకోణంపై అదే మీడియా పార్ట్ వెల్లడించిన అంశాలను బిజెపి తిరస్కరించింది. అమెరికాతో అంతగా చేతులు కలిపే ఈ సర్కారు దాని విదేశాంగ శాఖను కూడా వ్యతిరేకుల జాబితాలో కలపడం జో బైడెన్ పాలన ముగియలేదు గనకే. ఇదే సమయంలో విదేశాంగ మంత్రి జైశంకర్ ట్రంప్ హయాంలో క్వాడ్ ద్వారా తమకు చాలా మేలు జరిగిందని చెప్పడం కూడా కలిపి చూస్తే మోడీ ప్రభుత్వ వ్యూహం అర్థమవుతుంది. ఎక్స్‌లో పోస్టుతోనే ఆగకుండా బిజెపి ఎంపి నిశికాంత దూబే లోక్‌సభలోనూ ఇదే విధమైన తీవ్రారోపణలు చేశారు. అధ్యక్ష స్థానంలోని బిజెపి ప్యానల్ స్పీకర్ దిలీప్ సైకియా ఆగిపోయిన దూబే ప్రసంగాన్ని కొనసాగించాల్సిందిగా ప్రత్యేకంగా అనుమతినిచ్చారు. దీనిపై కాంగ్రెస్ సభ్యులు ఎంతగా నిరసన తెలిపినా పెడచెవిన పెట్టారు. ఈ లోగా అదానీపై సెకీపై మరిన్ని కథనాలు వచ్చాయి. ప్రత్యేకంగా వారు సౌర విద్యుత్ తక్కువ రేట్లకు సరఫరా చేసే అవకాశం కలిగించడానికే సెకీ విద్యుత్ సరఫరా చార్జీలు (ఐఎస్‌టిఎస్) మినహాయించడానికి ఒప్పుకుంది. 2021 నవంబరు 30న ఈ నిర్ణయం ప్రకటించడం, డిసెంబరు 1న జగన్ సర్కారు ఒప్పందంపై సంతకాలు చేయడం శరవేగంగా జరిగిపోయాయి. ఇప్పటికీ ఆ ఒప్పందాన్ని చంద్రబాబు ప్రభుత్వం రద్దు చేసుకోకపోగా మరింత వ్యవధినిచ్చింది. కనుక ఎన్‌డిఎ విధానం లోగుట్టు ఏమిటో కళ్లకు కట్టినట్టు కనిపిస్తూనే వుంది. దీన్ని దాచిపెట్టడం కోసం ప్రతిపక్షాలు దేశ ద్రోహానికి పాల్పడినట్టు అభాండాలు వేస్తూ అదానీ రక్షణ కోసం తాపత్రయ పడటం మోడీకే చెల్లింది. అమెరికా కోర్టులో విచారణ కూడా మొదలైంది.

వెలుపల కూడా

రాజ్యసభలోనూ ఇదే తంతు కొనసాగుతోంది. కాంగ్రెస్ సభ్యుడు అభిషేక్ మను సింఘ్వి కూర్చునే సీటులో 500 రూపాయల నోట్ల దొంతి దొరికిందంటూ సభాపతి జగదీప్ ధంకర్ ఉన్నఫళాన ప్రకటించడం అభ్యంతరాలకు దారితీసింది. ఏదైనా వుంటే విచారించి చెప్పాలి గాని ఇలా ఎందుకు చేశారనేది సందేహాలకు దారితీసింది. ఎ.పి కి సంబంధించిన విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ విషయంలోనూ ఉక్కు, గనుల శాఖామంత్రి కుమారస్వామి గౌడ తనే చేసిన ప్రకటనను మర్చిపోయి పెట్టుబడులు ఉపసంహరణ కొనసాగుతున్నదని వివరించారు. పలు సందర్భాల్లో బిజెపి, ఎన్‌డిఎ మంత్రులు సభ్యులు ప్రతిపక్షాలపై విరుచుకుపడటం, దాడి చేయడం కనిపిస్తున్నది. మరో వంక ప్రతిపక్షాలు మాత్రం సమస్యలు దాటవేసే ప్రయత్నాలను అడ్డుకుంటూనే వున్నాయి. ఈ ఆందోళనలు కూడా విదేశీ ప్రేరితమని లోగడనే పాలకపక్షం ఆరోపించింది. ఇదే తరుణంలో సభ బయట రైతాంగ ప్రదర్శనను అణచివేయడానికి కూడా కేంద్రం రంగంలోకి దిగింది. మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన దేవేంద్ర ఫడ్నవిస్ కూడా ప్రతిపక్షాలకు మీడియా సంస్థలకూ విదేశీ సాయంపై తన దగ్గర ఆధారాలున్నాయని రిపబ్లిక్ టీవీకి చెప్పడం గమనించదగింది. కనుకనే అదానీ రక్షణ కోసం కేంద్రం ఎంత దూరం వెళుతుందో వీటన్నిటినీ బట్టి గ్రహించవచ్చు. రాజ్యాంగ చర్చలో ఇవి పరాకాష్టకు చేరినా ఆశ్చర్యం లేదు.

నిరసన గళం

రైతాంగం గళం విప్పి కదిలింది
హలం పట్టిన చేతులతో
నిరసన కర్రలు పట్టుకుని
వరుసగా వీధుల్లో కదిలింది
గిట్టుబాటు ధర తిరగబడి
నష్టాల ఊబిలో తోసేసినాక
రైతు శక్తి సన్నగిల్లిపోయింది
పొలం గట్లపై నడవడం పోయి
ఉద్యమ గట్టుపై కాలెట్టింది
అదిలించే గళమై సాగుతూ
ఆవేదన గీతాన్ని ఆలపిస్తూ
అరువు కుంపటి మోస్తూనే
నినదించే కెరటమై ఎగసింది
నారు పోసే చేయి జెండాలెత్తి
రైతు పోరుకు సంసిద్ధమైంది
గట్టి పడిన నరాల బిగువుతో
రాశికి వచ్చిన గింజల సైన్యంతో
రైతు ఉద్యమం ఉరకలెత్తింది
మన్నుని నమ్మిన ఫలం లేదని
వెన్ను విరిచిన ఫలితం రాదని
కాయకష్టం రాళ్ళ పాలవుతుంటే
రైతు జీవనం కన్నీరు పెట్టుకుంది
కాలువలో పంట కొట్టుకెళ్తుతుంటే
చెమట చిందిన మనిషికి
ముచ్చెమటలు పడుతుంటే
రైతు ఘోష ఆకాశానికంటింది
అన్నం మెతుకుల్ని అందించే రైతు
ఒట్టి పేగులతో హలం పడుతుంటే
పచ్చగుండాల్సిన సాళ్ళు
ఊపిరాడని మొక్కలు
ఉసూరుమంటూ సాగిలపడితే
రైతు గుండె బండలా మారింది
కరువుతో కలిసిన బతుకులో
సహనం చచ్చిపోయింది
రైతు గళం విప్పి కదిలింది.

- నరెడ్డుల రాజారెడ్డి
సెల్ : 9666016636

ఆయనది యాభయ్యేళ్ల ప్రజా ఉద్యమం

నివాళి

పి. మురళీకృష్ణ

ప్రజా నాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు గాదె సుబ్బారెడ్డి హఠాన్మరణం దిగ్భ్రాంతికి గురిచేసింది. 68 సంవత్సరాల తన జీవిత కాలంలో 50 సంవత్సరాల పాటు ప్రజా ఉద్యమాన్ని అంటిపెట్టుకొని ఉన్నారు. తేలికగా డబ్బు సంపాదించడం, అవకాశవాదంతో భావాలు మార్చుకోవడం, కీర్తి కాంక్ష మొదలైన పోకడలు నయా ఉదారవాద విధానాల లక్షణాలుగా సమాజాన్ని ప్రభావితం చేస్తున్న కాలంలో అర్ధ శతాబ్దం పాటు ఉన్నత ఆశయాల కోసం కట్టుబడి పని చేయడం అరుదైన విషయం.

కమ్యూనిస్టు ఉద్యమానికి బలమైన ప్రాంతాలు తాడేపల్లి, ఉండవల్లి గ్రామాలు. సుబ్బారెడ్డి చిన్న వయసు నుంచే కుటుంబం అనేక దాడులు, ఇబ్బందులు ఎదుర్కొంది. 1970 ప్రాంతంలో ప్రారంభమైన ఎస్ఎఫ్ఐ ఉద్యమంలో మిలిటెంట్‌గా పనిచేశారు. తర్వాత గన్నవరం డివిజన్ యువజన సంఘంలో ప్రత్యేకంగా ఉయ్యూరు ప్రాంతంలో కేంద్రీకరించి పనిచేశారు. ఉద్యమ విస్తరణలో భాగంగా ఉయ్యూరు డివిజన్ సిపిఐ(ఎం) కార్యదర్శిగా బాధ్యత చేపట్టారు. పార్టీ అవసరాల ప్రాతిపదికపై గుడివాడ దివి తాలూకాలో బాధ్యతలను నిర్వహించారు. కృష్ణా జిల్లా తూర్పు ప్రాంతంలో గన్నవరం, ఉయ్యూరు, గుడివాడ, దివి డివిజన్లో పార్టీ ఎక్కడికి అవసరమంటే అక్కడికి కుటుంబంతో సహా వెళ్ళి దీక్షతో పని చేశారు. గుంటూరు జిల్లా ప్రజా నాట్యమండలి అధ్యక్షులుగా కొంతకాలం పనిచేశారు. భార్య శివలీల మహిళా సంఘంలో పనిచేసేలా ప్రోత్సహించారు. ఆమె ఉయ్యూరు మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షురాలిగా ఎన్నికై బాధ్యతలు నిర్వహించారు. కుటుంబాన్ని ఎక్కడకు మార్చినా ఆ ఇల్లు కార్యకర్తలకు కేంద్రంగా ఉండేది. ఇద్దరు కుమార్తెలను కూడా అభ్యుదయ భావాలతో పెంచారు.

కామ్రేడ్ సుబ్బారెడ్డి సాంస్కృతిక రంగంలో విలువైన అనుభవం గడించారు. నటుడిగా, రచయితగా, దర్శకుడిగా బహుముఖ ప్రతిభా పాటవాలను ప్రదర్శించారు. మిన్ను విరిగి మీద పడ్డా నిబ్బరంగా వుండేవారు. ఎంతటి విషయాన్నైనా నిమిషంలో చెప్పేవారు. మార్క్సిజాన్ని జీవితాన్ని కలగలిపి చెక్కేవారు. నటన, నిర్వహణకు చిరునామాగా వుండేవారు. ఒక్కసారి పరిచయమైతే చాలు! ఆ స్నేహం చిరకాలం నిలిచిపోయేది. చెప్పలేని ఇగోలు కళాకారుల పనిలో చొరబడకుండా చూశారు. సమస్య ఏదైనా సరే ఆకట్టుకునేలా, ఆలోచింపచేసేలా స్కిట్ రాయడంలో నేర్పరి. ఎలా మొదలెట్టాలో, ఎక్కడ మలుపివ్వాలో, పంచ్ డైలాగ్‌లతో మనసునెలా తట్టాలో ఎరిగినవారు. ఆ నైపుణ్యంతోనే అలవోకగా ఆశువుగా స్క్రిప్టులు రాసేవారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నాటికలు, నాటకాలు రాసేటప్పుడు ప్రజల్లో ఉండే మాస్ సెంటిమెంట్ డైలాగులు చొప్పించేవారు. "టామీ టామీ" నాటికలో పిచ్చికుక్క కరిచిన వ్యక్తిగా ఆయన వ్యక్తీకరించిన హావభావాలు, డైలాగులు, నటన హృదయాన్ని హత్తుకునే విధంగా ఉండేవి. ప్రజా ఉద్యమాలకు, పాదయాత్రలకు, పోరాట పాటలలో గాదె, పి.ఎన్.ఎం కవి ప్రజల భావాలను, స్పందనలను జోడించేవారు. అవి ప్రజలను మెప్పించేవి. ప్రముఖ గేయ రచయితలు వడ్లమూడి నాగేశ్వరరావు, దేవేంద్ర మొదలైన వారు కూడా సుబ్బారెడ్డిలో ఉన్న సృజనాత్మకతను గుర్తించారు.

"కామ్రేడ్ సుబ్బారెడ్డి సాంస్కృతిక రంగంలో విలువైన అనుభవం గడించారు. నటుడిగా, రచయితగా, దర్శకుడిగా బహుముఖ ప్రతిభా పాటవాలను ప్రదర్శించారు. సమస్య ఏదైనా సరే ఆకట్టుకునేలా, ఆలోచింపచేసేలా స్కిట్ రాయడంలో నేర్పరి. ఎలా మొదలెట్టాలో, ఎక్కడ మలుపివ్వాలో, పంచ్ డైలాగ్‌లతో మనసునెలా తట్టాలో ఎరిగినవారు. ఆ నైపుణ్యంతోనే అలవోకగా ఆశువుగా స్క్రిప్టులు రాసేవారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నాటికలు, నాటకాలు రాసేటప్పుడు ప్రజల్లో ఉండే మాస్ సెంటిమెంట్ డైలాగులు చొప్పించేవారు. "టామీ టామీ" నాటికలో పిచ్చికుక్క కరిచిన వ్యక్తిగా ఆయన వ్యక్తీకరించిన హావభావాలు, డైలాగులు, నటన హృదయాన్ని హత్తుకునే విధంగా ఉండేవి."



విజయవాడలో నెలకొల్పిన మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం బృందంలో సుబ్బారెడ్డి ముఖ్య పాత్ర వహించారు. 2017లో విజయవాడలో 'అమరావతి బాలోత్సవం'ను అద్భుతంగా నిర్వహించారు. ఆ కృషి ద్వారా వచ్చిన అనుభవాలతోనే రాష్ట్రంలో 30 ప్రాంతాలకు బాలోత్సవాలు విస్తరించాయి. మహబూబ్ నగర్‌లో రెండు బాలోత్సవాలకు రూపకల్పన చేసి వారందరినీ మెప్పించారు. జాషువా సాంస్కృతిక వేదిక కన్వీనర్‌గానూ సముచిత పాత్ర నిర్వహించారు. కరోనా కాలంలో కార్యక్రమాలను ఎలా రూపొందించాలనే సమస్య వచ్చింది. ఆన్‌లైన్‌లో 8 రోజుల పాటు జాషువా ఉత్సవాలు జరిగే విధంగా ప్లానింగ్ చేయడంలో కీలక పాత్ర ఆయనదే. ఆ సందర్భంగా నిర్వహించిన షార్ట్ ఫిలింస్ పోటీల కోసం 2,500 వీడియోలు రావడం విశేషం. ఇది ఒక వినూత్న ప్రక్రియ.

సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రజాతంత్ర ఉద్యమానికి కార్యకర్తలను రాబట్టడం సుబ్బారెడ్డి అనుసరించిన గొప్ప నిర్మాణ పద్ధతి. ఉద్యమ అనుభవాల నుండి కార్యకర్తలను గుర్తించి రాబట్టడం ఆయన ప్రత్యేకత. అంతేగాక కార్యకర్తల కుటుంబాలలో విద్యా, వైద్యం, ఆర్థిక విషయాలపై శ్రద్ధ పెట్టడం, సరైన మార్గనిర్దేశం చేయడంలో దిట్ట. పార్టీయేతరులకు కూడా తోడ్పడేవారు. నలుగురినీ నవ్విస్తూ అందరిలో కలిసిపోయే వ్యక్తిత్వం ఆయనది. ఆయన మరణం ప్రజాతంత్ర ఉద్యమానికి, సాంస్కృతిక రంగానికి తీరని లోటు. దాన్ని భర్తీ చేయడం మన కర్తవ్యం. అదే కామ్రేడ్ సుబ్బారెడ్డికి మనమిచ్చే ఘనమైన నివాళి.

/ వ్యాసకర్త మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం కార్యదర్శి /

జనవాక్యం

ప్రజాభిప్రాయం మంచిదే

ఐవీఆర్ఎస్ ద్వారా పథకాల అమలుపై ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు వార్త. ఇప్పుడు ప్రభుత్వం ప్రజల నుంచి తెలుసుకోవలసిన ముఖ్యమైన అంశాలు... సెకి సంస్థతో కుదిరిన సోలార్ విద్యుత్ కొనుగోలు ఒప్పందం, రేషన్ బియ్యం పక్కదారి పట్టిన వైనం! ఈ రెండు ముఖ్యమైన అంశాలపై ప్రజల్లో ప్రభుత్వంపై పలు అనుమానాలు తలెత్తుతున్నాయి. పథకాల పరిధిలో లేని మధ్య తరగతి ప్రజలు, పన్నులు కడుతున్నవారు వీటిపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ప్రజాభిప్రాయం ఒక్క పథకాలకే పరిమితం చేయడం సరికాదు. గత పాలకులు కూడా బటన్ నొక్కుతున్నాం కదా. ప్రజలంతా గంపగుత్తగా తమకే ఓట్లు వేస్తారని భంగపడిన వైనం ప్రస్తుత పాలకులు మరచిపోకూడదు.

- గరిమెళ్ల రామకృష్ణ,
ఏలూరు, ఏలూరు జిల్లా.

గ్రంథాలయ నియామకాలేవీ?

కళాశాల గ్రంథాలయ ఉద్యోగులను 2008లో కాంగ్రెస్ ప్రభుత్వం నియమించింది. ఆ తర్వాత రాష్ట్రంలో ఎటువంటి నోటిఫికేషన్ లేదు. దీంతో గ్రంథాలయ కోర్స్ పూర్తి చేసుకొన్న వేల మంది నిరుద్యోగులుగా మిగిలిపోయారు. టిడిపి కూటమి ప్రభుత్వం చొరవ తీసుకొని కళాశాలలు, స్కూళ్లు, గురుకులాలు, ఆదర్శ పాఠశాలల్లో గ్రంథాలయ ఉద్యోగులను నియమించాలని కోరుతున్నాం.

- కట్టుబడి తానీషా,
అనంతపురం.

ఆర్థిక మంత్రికి వినతిని అందిస్తున్న రైతులు

పిఎం కిసాన్ నిధి రూ.12 వేలుకు పెంచండి

- ప్రీ బడ్జెట్ సమావేశంలో ఆర్థిక మంత్రికి రైతుల వినతి

న్యూఢిల్లీ : పిఎం కిసాన్ సమ్మాన్ నిధిని రూ.12 వేలుకు పెంచాలని, వ్యవసాయ వ్యయం తగ్గించడంలో భాగంగా ఇన్‌పుట్ మెటీరియల్ వస్తువుల ధరలు తగ్గించాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను రైతులు కోరారు. రైతులు, రైతు సంఘాల ప్రతినిధులు, వ్యవసాయ ఆధారిత పారిశ్రామికవేత్తలు, వ్యవసాయ ఆర్థికవేత్తలతో ప్రీ బడ్జెట్ సమావేశాలను నిర్మలా సీతారామన్ శనివారం నిర్వహించారు. తమ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నెట్‌వర్క్‌ను విస్తరించడానికి పన్నులు తగ్గించాలని, రాయితీలు ఇవ్వాలని పరిశ్రమల ప్రతినిధులు సమావేశంలో మంత్రిని కోరారు. వ్యవసాయ యంత్రాలు, ఎరువులు, విత్తనాలు, మందులపై జిఎస్‌టి మినహాయించాలన్నారు. ఈ సమావేశంలో సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు ధర్మేంద్ర మాలిక్ మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని కేంద్రం అనేక ఏళ్లుగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, విద్యుత్ సకాలంలో అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కనీస మద్దతు ధరను లెక్కించేందుకు ఎంఎస్ స్వామినాథన్ కమిషన్ నివేదికలో ఇచ్చిన ఫార్ములాను అమలు చేయాలని కోరారు. సంఘ్ పరివార్ మద్దతుగల భారతీయ కిసాన్ సంఘ్ నాయకులు నారాయణ్ చౌదరి కూడా మాట్లాడుతూ గత ఆరేళ్ల నుంచి కిసాన్ నిధి మొత్తాన్ని పెంచలేదని విమర్శించారు.

పురుగుమందులపై జిఎస్‌టిని 18% నుంచి 5%కి తగ్గించాలని పిహెచ్‌డి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ కేంద్రాన్ని కోరింది. సంస్థ చైర్మన్ (వ్యవసాయ వ్యాపార కమిటీ) ఆర్‌జి అగర్వాల్ మాట్లాడుతూ స్మగ్లింగ్‌ను, నకిలీ పురుగుమందుల అమ్మకాలను కేంద్రం అరికట్టాలని డిమాండ్ చేశారు.

ఢిల్లీలో హత్యలపై కేజ్రీవాల్ మండిపాటు

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో నేరాలు పెరుగడంపై ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) చీఫ్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తీవ్రంగా స్పందించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఎన్నికల్లో బిజీగా ఉన్నారంటూ మండిపడ్డారు. గ్యాంగ్‌స్టర్ల నియంత్రణలో ఢిల్లీ ఉందని ఆరోపించారు. శనివారం దేశ రాజధానిలో వేర్వేరుగా రెండు హత్యలు జరుగడంపై కేజ్రీవాల్ ఆందోళన వ్యక్తం చేశారు. 'ఢిల్లీలో శాంతిభద్రతల బాధ్యత అమిత్ షాపై ఉంది. కానీ ఆయన ఎన్నికలతో బిజీగా ఉన్నారు. గ్యాంగ్‌స్టర్ల నియంత్రణలో ఢిల్లీ ఉంది. షూటర్లను అరెస్టు చేస్తున్నప్పటికీ వెనుక ఉన్న సూత్రధారులు ఇంకా పరారీలో ఉన్నారు' అని విమర్శించారు. కేంద్ర హోంశాఖ పరిధిలో పోలీసులు ఉన్న ఢిల్లీలో శాంతిభద్రతలు అస్తవ్యస్తంగా ఉన్నాయని అరవింద్ కేజ్రీవాల్ విమర్శించారు. నేరస్థులకు భయంలేకుండా పోయిందని అన్నారు. బెదిరింపు ఫోన్ కాల్స్ కారణంగా పలువురు వ్యాపారులు ఢిల్లీని వీడి పోతున్నారని తెలిపారు. 'ఢిల్లీలో మహిళలకు భద్రత లేదు. అత్యాచారాలు, హత్య కేసులు నమోదవుతూనే ఉన్నాయి. ఢిల్లీ ప్రజలను రక్షించడంలో ఢిల్లీ పోలీసులు విఫలమవుతున్నారు' అని కేజ్రీవాల్ ఆరోపించారు.

కార్ షోరూమ్ వద్ద విధ్వంసం

బిజెపి నేత కుమారుడిపై కేసు

భోపాల్: కార్ షోరూమ్ వద్ద ఘర్షణ విధ్వంసం సృష్టించినందుకు బిజెపి నాయకుడి కుమారుడిపై మధ్యప్రదేశ్ పోలీసులు కేసు నమోదు చేశారు. బిజెపి నేత కుమారుడు, మరికొంత మంది మేనేజర్, సిబ్బందిపై దాడి చేశారు. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ఈ సంఘటన జరిగింది. శుక్రవారం రాత్రి బిజెపి నేత ప్రతాప్ కరోసియా కుమారుడు సౌరభ్ తన అనుచరులతో కలిసి లోక్‌సభ మాజీ స్పీకర్ సుమిత్రా మహాజన్ కుమారుడు మిలింద్ మహాజన్‌కు చెందిన కార్ షోరూమ్ వద్దకు వెళ్లాడు. వాహనానికి సర్వీసింగ్ చేయించాడు.కాగా, సర్వీస్ బిల్లు చెల్లించకుండా అక్కడి నుంచి వెళ్లేందుకు సౌరభ్ ప్రయత్నించాడు. దీంతో షోరూమ్ సిబ్బంది అతడ్ని అడ్డుకునేందుకు యత్నించారు. ఈ నేపథ్యంలో సౌరభ్, అతడి ఏడుగురు అనుచరులు కలిసి షోరూమ్ మేనేజర్, సిబ్బందిపై దాడి చేశారు. ఆవరణను ధ్వంసం చేయడంతోపాటు అద్దాలు పగులగొట్టారు. నచ్చజెప్పేందుకు ప్రయత్నించిన సుమిత్రా మహాజన్ మనవడు సిద్ధార్థ్ మహాజన్‌పై కూడా వారు దాడి చేశారు. మరోవైపు ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకున్నారు. కారు షోరూమ్‌లోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించారు. దాడి, విధ్వంస్వానికి పాల్పడిన బీజేపీ నేత ప్రతాప్ కరోసియా కుమారుడు సౌరభ్, అతడి అనుచరులపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. కాగా, ఈ సంఘటనకు సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

బాబ్రీ కూల్చివేతపై ఏచూరి హెచ్చరిక సరైనదని రుజువైంది

- పుస్తకాల ఆవిష్కరణ సభలో సిపిఎం సమన్వయకర్త ప్రకాశ్ కరత్

ఏచూరి పుస్తకాలను ఆవిష్కరిస్తున్న ప్రకాశ్‌కరత్, చిత్రంలో ప్రభాత్ పట్నాయక్ తదితరులు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

దేశంలో అధికారాన్ని చేజిక్కించుకునేందుకు హిందూత్వ శక్తుల యాత్రకు బాబ్రీ మసీదు కూల్చివేత నాంది అని సీతారాం ఏచూరి ఆనాడే హెచ్చరించారని సిపిఎం కేంద్ర కమిటీ సమన్వయకర్త ప్రకాశ్ కరత్ గుర్తు చేశారు. 1993 మార్చిలో 'వాట్ ఈజ్ హిందూ రాష్ట్ర' శీర్షికతో సీతారాం ఏచూరి రాసిన పుస్తకం 'రామ జన్మభూమి ఉద్యమం' వెనుక ఉన్న చీకటి శక్తులను అర్థం చేసుకోవడానికి ఉపయోగపడుతుందని అన్నారు. సంస్కృతి, మీడియా, సైన్స్, సెక్యులరిజం అంశాలపై సీతారాం ఏచూరి రాసిన మూడు పుస్తకాలను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో కరత్ మాట్లాడుతూ.. 2000లో సిపిఎం కార్యక్రమాన్ని సవరించినప్పుడు బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ గురించి కచ్చితమైన విశ్లేషణ చేయడంలో సీతారాం ఏచూరి ముఖ్యమైన పాత్ర పోషించారన్నారు. ఫాసిస్టు స్వభావం కలిగిన ఆర్‌ఎస్‌ఎస్ ఆధిపత్యంలో ఉన్న బిజెపి సాధారణ బూర్జువా పార్టీ కాదని సీతారాం ఏచూరి గ్రహించారని, అదే సిపిఎం వైఖరిగా మారిందని కరత్ తెలిపారు.

సెప్టెంబర్ 12న కన్నుమూసిన అప్పటి సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి రచించిన పుస్తకాలను సఫ్దర్ హష్మీ మెమోరియల్ ట్రస్ట్, తూలికా బుక్స్ సంయుక్తంగా ప్రచురించాయి. ఆ పుస్తకాలు 'హిందూ రాష్ట్ర హా క్యా', 'వాట్ ఈజ్ హిందు రాష్ట్రం', 'ది ఫైట్ ఫర్ ది రిపబ్లిక్', 'రిఫ్లెక్షన్స్ ఆన్ కల్చర్, మీడియా అండ్ సైన్స్'కి హిందీ అనువాదం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆర్థిక వేత్త ప్రొఫెసర్ ప్రభాత్ పట్నాయక్, ప్రొఫెసర్ సిపి చంద్రశేఖర్, రామ్ రెహమాన్, సీనియర్ న్యాయవాది రాజు రామచంద్రన్, రాజేంద్ర శర్మ తదితరులు పాల్గొన్నారు.

వయనాడ్ బాధితుల కోసం కేరళ సిఎం విజయన్‌కు చెక్కును అందజేస్తున్న ఏచూరి సతీమణి సీమా చిస్తి

వయనాడ్ బాధితులకు ఏచూరి కుటుంబం విరాళం

న్యూఢిల్లీ : కేరళలోని వయనాడ్‌లో కొండ చరియలు విరిగిపడిన ఘటనలో బాధితుల పునరావాసానికి లక్ష రూపాయల విరాళాన్ని అమరజీవి కామ్రేడ్ సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి భార్య సీమా చిస్తి అందజేశారు. కొండచరియలు విరిగిపడటంతో నష్టపోయిన కుటుంబాలను ఆదుకోవాలని ఏచూరి కోరారని సీమా చిస్తి తెలిపారు. ఆయన కోరిక మేరకు కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌ను ఇక్కడి కేరళ హౌస్‌లో కలిసి లక్ష రూపాయల చెక్కును అందజేశారు.

బిజెపి కుట్ర థియరీకి అమెరికన్ ఎంబసీ ఖండన

న్యూఢిల్లీ : అదానీ అవినీతిని కప్పిపుచ్చేందుకు బిజెపి తెచ్చిన కుట్ర థియరీని అమెరికన్ ఎంబసీ ఖండించింది. భారత్‌ను అస్థిరపరిచే కుట్రలో అమెరికా విదేశాంగ శాఖ ప్రమేయం గురించి పేర్కొనడం సరికాదని పేర్కొంది. ప్రధాని మోడీకి వ్యతిరేకంగా మీడియా రిపోర్టులను అమెరికా విదేశాంగ శాఖ మ్యానిపులేట్ చేస్తున్నదన్న బిజెపి వ్యాఖ్యలను తీవ్రంగా ఆక్షేపించింది. 'ఒక అధికార పార్టీ ఈ విధంగా మాపై నిందలు వేయడం నిరాశ కలిగించిందని' భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయ ప్రతినిధి పేర్కొన్నారు. ఆయన శనివారం నాడు ఈ మేరకు ఒక ప్రకటన చేస్తూ, తాము స్వతంత్ర మీడియానే సపోర్ట్ చేస్తామనీ, వాటి ఎడిటోరియల్ నిర్ణయాలను ప్రభావితం చేయబోమని నొక్కి చెప్పారు. అదానీ ముడుపుల వ్యవహారం బయటకొచ్చినప్పటి నుండి బిజెపి కుట్ర థియరీని ముందుకు తెచ్చింది. యుఎస్ స్టేట్ డిపార్ట్‌మెంట్ ఉన్నదని ఈనెల 5న బిజెపి తన అధికారిక 'ఎక్స్' ఖాతాలో వరుస పోస్టులలో ఆరోపించింది. మీడియా పార్ట్ అనే సంస్థ విడుదల చేసిన ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్ట్ (ఒసిసిఆర్‌పి) నివేదికలో మోడీని, భారత్‌ను అప్రతిష్ట పాలు చేసే గణాంకాలు ఉన్నాయని, ఈ నివేదిక ఆధారంగానే పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు ఆందోళనలకు దిగుతున్నాయని ఆరోపించింది. ఇలాంటి నివేదికలిచ్చే కొన్ని మీడియా సంస్థలకు యుఎస్ స్టేట్ డిపార్ట్‌మెంట్ నుంచి గణనీయమైన మొత్తంలో నిధులు అందుతున్నాయని బిజెపి పేర్కొంది. ఈ ఆరోపణలపై స్పందిస్తూ... "భారత్‌లోని అధికార పార్టీ ఈ రకమైన ఆరోపణలు చేయటం తమను నిరాశపరిచిందని పేర్కొంది.

హిందూత్వ వాదుల పిటిషన్లు కొట్టేయండి

- 'ప్రార్థనా స్థలాల చట్టం లేకుంటే మత సామరస్యానికి విఘాతం
- సుప్రీంకోర్టుకు తెలిపిన జ్ఞానవాపి మసీదు కమిటీ

న్యూఢిల్లీ : 1991వ సంవత్సరం నాటి ప్రార్థనా స్థలాల చట్టాన్ని సవాలు చేస్తూ హిందూత్వ వాదులు దాఖలు చేసిన పిటిషన్లను కొట్టివేయాల్సిందిగా జ్ఞానవాపి మసీదు కమిటీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. హిందూ దేవాలయాలను ధ్వంసం చేసి, వాటి స్థానంలో ముస్లిం ప్రార్థనా మందిరాలను నిర్మించారని హిందూత్వ వాదులు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. అయితే 1991వ సంవత్సరం నాటి చట్టం తమ వాదనలను నీరుకార్చేదిగా ఉండడంతో దానిని రద్దు చేయాలని వారు అత్యున్నత న్యాయస్థానాన్ని కోరారు. ఈ నేపథ్యంలో అంజుమన్ ఇంతెజామియా మసీదు కమిటీ సుప్రీంకోర్టుకు ఓ దరఖాస్తును సమర్పించింది. నాటి చట్టాన్ని రద్దు చేస్తే దేశంలో ఇలాంటి వివాదాలే అనేకం చెలరేగుతాయని, మత సామరస్యం దెబ్బతింటుందని అందులో ఆందోళన వ్యక్తం చేసింది. రామ మందిర వివాదం ఉధృతంగా సాగిన సమయంలో అప్పటి పీవీ నరసింహారావు ప్రభుత్వం ఈ చట్టాన్ని రూపొందించింది. అయోధ్యలోని రామ జన్మభూమి-బాబ్రీ మసీదు స్థలం మినహా దేశంలోని ఏ ప్రార్థనా స్థలాన్ని అయినా ఇతరులకు బదిలీ చేయడాన్ని ఈ చట్టం నిషేధిస్తోంది. ఇప్పటికే 14 ముస్లిం ప్రార్థనా స్థలాలపై కన్నేసిన హిందూత్వ వాదులు వాటిని స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నాలు ప్రారంభించారు. వీరు కోరుతున్న విధంగా చట్టాన్ని రద్దు చేసినట్లయితే ఇలాంటి వ్యక్తులే మరి కొందరు బయలుదేరి ముస్లిం స్థలాలపై పిటిషన్లు దాఖలు చేసే అవకాశమున్నదని, ఇది తీవ్ర పరిణామాలకు దారితీస్తుందని మసీదు కమిటీ సుప్రీంకోర్టుకు విన్నవించింది. బాబ్రీ మసీదు విధ్వంసం జరిగిన రోజును పురస్కరించుకొని సుప్రీంకోర్టుకు తాను సమర్పించిన దరఖాస్తును మసీదు కమిటీ ప్రజల ముందు ఉంచింది. బాబ్రీ మసీదు స్థలాన్ని సుప్రీంకోర్టు 2019లో హిందువులకు బదిలీ చేసిన విషయం తెలిసిందే. దీంతో పలు ముస్లిం ప్రార్థనా స్థలాలపై దృష్టి సారించిన హిందూత్వ వాదులు సుప్రీంకోర్టులో ఇదే రకమైన పిటిషన్లను దాఖలు చేయడం మొదలు పెట్టారు. జ్ఞానవాపి సహా పలు ముస్లిం ప్రార్థనా స్థలాలు తమవేనని వాదించారు. జ్ఞానవాపి వారణాసిలోని కాశీ విశ్వేశ్వరుడి దేవాలయం పక్కనే ఉంది. ఓ స్థానిక కోర్టు ఆదేశాల మేరకు 2022లో జ్ఞానవాపిలో సర్వే నిర్వహించిన అధికారులు అక్కడ శివలింగం ఉన్నదని చెప్పడానికి ఆధారాలు ఉన్నాయని తేల్చారు. దీంతో ఈ స్థలంపై వివాదం చెలరేగింది. ప్రస్తుతం ఈ కేసుపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోంది. మధురలోని షాహీ ఈద్గా మసీదు స్థలంలో సర్వే నిర్వహించాలని అలహాబాద్ హైకోర్టు గత సంవత్సరం డిసెంబరులో ఆదేశించింది. అది శ్రీకృష్ణుడి జన్మస్థలమని, దానిని తమకు అప్పగించాలని కొందరు హిందూత్వ వాదులు కోర్టును కోరారు. కాగా మధురలో సర్వేపై సుప్రీంకోర్టు జనవరిలో స్టే విధించింది. అయితే హైకోర్టులో విచారణ కొనసాగేందుకు అనుమతించింది.

1991వ సంవత్సరపు చట్టంలోని సెక్షన్ 2 ప్రకారం ఏ ప్రార్థనా స్థలాన్నీ ఇతరులకు బదిలీ చేయకూడదు. 1947 ఆగస్ట్ 15వ తేదీన ప్రార్థనా స్థలం ఏ మతానికి చెంది ఉన్నదో దాని స్వభావాన్ని అలాగే పరిరక్షించాలని చట్టంలోని సెక్షన్ 4 చెబుతోంది. కాగా న్యాయవాది ఫుజాయిల్ అహ్మద్ అయ్యుబి ద్వారా సుప్రీంకోర్టుకు దరఖాస్తును అందజేసిన మసీదు కమిటీ గత నెల 24న ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్‌లో జరిగిన హింసాకాండను అందులో ప్రస్తావించింది. సంభాల్‌లోని దేవాలయాన్ని కూల్చివేసి జామా మసీదును నిర్మించారంటూ వచ్చిన పిటిషన్లను పురస్కరించుకొని స్థానిక కోర్టు సర్వేకు ఆదేశించిందని, సర్వే జరుగుతున్న సమయంలో పోలీసులతో స్థానికులు ఘర్షణ పడ్డారని, ఈ ఘటనలో నలుగురు ప్రాణాలు కోల్పోయారని వివరించింది. చట్టాన్ని కొట్టివేస్తే దేశంలోని ప్రతి చోటా ఇలాంటి వివాదాలే తలెత్తుతాయని, అంతిమంగా మత సామరస్యం దెబ్బతింటుందని తెలిపింది. వారణాసి, మధురతో పాటు అనేక ప్రాంతాలలో నెలకొన్న వివాదాలు సహా పలు అంశాలపై గతంలో పార్లమెంట్ చర్చించిందని, ఆ తర్వాతే చట్టాన్ని ఆమోదించిందని చెప్పింది. జ్ఞానవాపి, షాహీ ఈద్గా, సంభాల్ మసీదుతో పాటు ఢిల్లీ, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, కర్ణాటక, గుజరాత్, తెలంగాణ రాష్ట్రాలలోని అనేక ముస్లిం ప్రార్థనా మందిరాలపై, దర్గాలపై వివాదం నడుస్తోందని మసీదు కమిటీ తన దరఖాస్తులో వివరించింది.

మౌనంగా ఉన్న కేంద్రం

ప్రార్థనా స్థలాల (ప్రత్యేక నిబంధనలు) చట్టంను వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్లపై కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేస్తామని హామీ ఇచ్చిన కేంద్రం, ఇప్పటి వరకూ ఎలాంటి అఫిడవిట్‌ను దాఖలు చేయలేదు. సుప్రీంకోర్టు విచారణ తేదీని ప్రకటించిన సందర్భంగానైనా కేంద్రం కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని న్యాయరంగ నిపుణులు కోరుతున్నారు.

సైనిక పాలనపై యూన్ క్షమాపణ

- రాజీనామాకు ససేమిరా
- రద్దయిన అభిశంసన తీర్మానం

సియోల్: దేశంలో సైనిక పాలనకు యత్నించి భంగపడ్డ కొరియా ట్రంప్‌గా పేరొందిన దక్షిణ కొరియా అధ్యక్షుడు, యూన్ సుక్ యేల్ జాతికి క్షమాపణ చెప్పారు. అయితే, అధ్యక్ష పదవికి రాజీనామా చేయడానికి ఆయన ససేమిరా అన్నారు. శనివారం పార్లమెంటులో అభిశంసన తీర్మానంపై ఓటింగ్ జరగడానికి ముందు ఆయన ఈ క్షమాపణ ప్రకటన చేశారు. పార్లమెంటు కూడా ఆయనను అభిశంసించడంలో విఫలమైంది. శనివారం అభిశంసన తీర్మానం ఓటింగ్‌కు వచ్చినప్పుడు అధికార పార్టీకి 108 మంది సభ్యుల్లో ముగ్గురు మినహా మిగతావారంతా యూన్‌కు కొమ్ముకాశారు. ఓటింగ్‌కు వీరు గైర్హాజరయ్యారు. రాజ్యాంగ నిబంధనల ప్రకారం అభిశంసన తీర్మానం ఆమోదం పొందాలంటే పార్లమెంటులో మూడింట రెండొంతుల మంది సభ్యులు లేదా మొత్తం 300 మంది సభ్యులకు గాను 200 మంది మద్దతు అవసరం. అయితే, ఈ తీర్మానానికి మద్దతుగా 192 ఓట్లు వచ్చాయి. అధికార పార్టీకి చెందిన ముగ్గురు ఎంపీలు ఈ తీర్మానానికి మద్దతుగా ఓటు వేసినప్పటికీ మూడింట రెండొంతుల మెజార్టీకి 8 ఓట్లు తగ్గాయి. దీంతో అభిశంసన తీర్మానం ఆటోమెటిక్‌గా రద్దయింది. వచ్చే బుధవారం మరో తీర్మానం తెచ్చే విషయాన్ని పరిశీలిస్తున్నామని ప్రతిపక్షం పేర్కొంది. అంతకుముందు యూన్ జాతి నుద్దేశించి టివిలో ప్రసంగిస్తూ, 'మార్షల్ లా విధించేందుకు యత్నించి తప్పు చేశాను. ఇందుకుగాను జాతికి మనస్ఫూర్తిగా క్షమాపణ చెబుతున్నాను' అని చెప్పారు ఆయన జారీ చేసిన డిక్రీని పార్లమెంటు తిరస్కరించడంతో మార్షల్ లా విధించిన ఆరు గంటల్లోనే దానిని ఎత్తివేస్తున్నట్లు ప్రకటించారు. ప్రతిపక్షాలు ఉత్తర కొరియాకు ఏజెంట్లుగా వ్యవహరిస్తూ, దేశానికి ద్రోహం చేస్తున్నాయని, దీనిని ఎదుర్కొనేందుకే సైనిక పాలన విధించానని ఆయన చెప్పిన సాకులను ప్రజలే కాదు, చివరికి ఆయన సొంత పార్టీ వారు కూడా నమ్మలేదు. క్షమాపణ చెప్పడాన్ని బట్టి ఆయన తప్పు చేశారని స్పష్టమైనందున ఆ పదవిలో కొనసాగడానికి ఇంకెంత మాత్రం అర్హుడు కాదని పాలకపార్టీ నేత ఒకరు వ్యాఖ్యానించారు. అధ్యక్షుడి పదవీ కాలం 2027 మే వరకు ఉంది. యూన్ తప్పుకోవాల్సిందేనని కొరియా అంతటా నిరసనలు కొనసాగుతున్నాయి. తన భవిష్యత్తును పార్టీ నిర్ణయానికే వదిలేస్తున్నానని యూన్ చెప్పారు. యూన్ అభిశంసన పై అధికార పార్టీ వ్యవహరించిన తీరు పట్ల కొరియన్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విదేశాల్లో ఉన్న కొరియన్లు కూడా ఈ పరిణామం పట్ల నిరుత్సాహం వ్యక్తం చేస్తున్నారు.

డ్రగ్స్‌కు వ్యతిరేకంగా బడి నుంచే పోరాటం

(మొదటిపేజీ తరువాయి)

సమన్వయంతో విద్యా వ్యవస్థలో పెనుమార్పులకు నాంది పలకడం శుభపరిణామమని తెలిపారు. అందరమూ కలిసి పని చేస్తే అద్భుత లక్ష్యాలు సాధించవచ్చున్నారు. ఇప్పటి నుంచి ఏటా డిసెంబర్ ఏడున ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదువుకుంటే ఉన్నత శిఖరాలకు చేరుకొని సంపదను సృష్టించవచ్చున్నారు. సాంకేతికతను ఉపయోగించుకొని అభివృద్ధి చెందాలని సూచించారు. టెక్నాలజీని ఉపయోగించి రాబోయే రోజుల్లో అన్ని పాఠశాలల విద్యార్థులకూ హెల్త్ కార్డులు, ప్రోగ్రెస్ కార్డులు, విద్యార్థుల అటెండెన్స్ సమాచారాన్ని ఫోన్ల ద్వారా తల్లిదండ్రులకు తెలియజేస్తామన్నారు. విద్యార్థులు క్రీడల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల ద్వారా మానసిక దఢత్వం, శారీరక దఢత్వం పెంపొందుతుందని తెలిపారు. అనంతరం బాపట్ల మున్సిపల్ హైస్కూల్‌ను సందర్శించారు. క్లాస్ రూములను పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. కష్టపడి చదువుకుంటేనే మంచి భవిష్యత్తు ఉంటుందని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులతో కలిసి ముఖ్యమంత్రి భోజనం చేశారు.

రంగులు, ఫొటోల పిచ్చిలేదు : మంత్రి నారా లోకేష్

తమ ప్రభుత్వానికి రంగులు, ఫొటోల పిచ్చి లేదని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. తాను మంత్రి అయిన వెంటనే ఫొటోలు, రంగులు తీసేయ్యాలని ఆదేశాలు జారీ చేశానన్నారు. పాఠశాలల్లో జాబ్ మేళాలు నిర్వహించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. విద్యార్థులకు స్ఫూర్తి కలిగించేలా, చరిత్రను, సంస్కృతిని గుర్తు చేసేలా విద్యారంగంలో విశేష సేవలందించిన వ్యక్తుల పేర్లను ప్రభుత్వ పథకాలకు పెట్టి వాటిని సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లామన్నారు. ఒకటో తరగతి నుంచి 12వ తరగతి విద్యార్థులకు రూ.944 కోట్లతో ఉచితంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర స్టూడెంట్ కిట్లు పంపిణీ చేశామని తెలిపారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం ద్వారా లక్షలాది మంది విద్యార్థులకు రుచికరమైన, నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందిస్తున్నామన్నారు.

ధర్నాలో మాట్లాడుతున్న ఇఇఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి ప్రశాంత ఎన్ చౌదరి

13న జాతీయ ప్రయివేటీకరణ వ్యతిరేక దినం

- ప్రైవేటీకరణకు వ్యతిరేక విధానాలు ఆపాలి
- విద్యుత్ ఉద్యోగులు ఆందోళన

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఈ నెల 13న జాతీయ ప్రైవేటీకరణ వ్యతిరేక దినం పాటిస్తున్నట్లు ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఇఇఎఫ్ఐ) ప్రధాన కార్యదర్శి ప్రశాంత ఎన్ చౌదరి తెలిపారు. ఈ నెల 22 లక్నోలో, 25న ఛండీగఢ్‌లో భారీ ప్రదర్శనలు నిర్వహించబోతున్నామని వెల్లడించారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. వివిధ మార్గాలతో ప్రైవేటీకరణను వేగవంతం చేయడానికి మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా దేశ విద్యుత్ కార్మికులు పోరాటం చేస్తున్నారని తెలిపారు. రెండు రోజులపాటు ఛండీగఢ్ పవర్ వర్కర్స్, యుపి పవర్ ఎంప్లాయిస్ ప్రైవేటీకరణ వ్యతిరేక పోరాటాలు చేపట్టారన్నారు. ఇఇఎఫ్ఐ ఆధ్వర్యాన పోరాడుతున్న ఉద్యోగులకు దేశవ్యాప్తంగా సంఘీభావం లభించిందని పేర్కొన్నారు. 6, 7 తేదీల్లో వేలాది మంది విద్యుత్ ఉద్యోగులు వీధుల్లోకి వచ్చారని తెలిపారు. 6న ఛండీగఢ్ విద్యుత్ కార్మికులపై విధించిన కఠినమైన ఎస్మాను ధిక్కరించి, విద్యుత్ వినియోగ కార్యాలయం ముందు ధర్నాలు నిర్వహించారని తెలిపారు. భారీ లాభాలను ఆర్జిస్తున్న విద్యుత్ శాఖను ప్రైవేటీకరించే ప్రక్రియకు వ్యతిరేకంగా నాలుగేళ్లుగా పోరాట బాటలో ఉన్నారని పేర్కొన్నారు. ప్రజా విద్యుత్ వ్యవస్థను, విద్యుత్ హక్కును పరిరక్షించడానికి జరుగుతున్న పోరాటంలో పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం కావాలని కార్మిక, రైతు సంఘాలు, ప్రజలకు ఇఇఎఫ్ఐ విజ్ఞప్తి చేస్తుందన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎఐఎడబ్ల్యుయు ప్రధాన కార్యదర్శి బి వెంకట్

కార్పొరేట్, హిందుత్వ విధానాలపై ఐక్య పోరాటం

- ఎఐఎడబ్ల్యుయు ప్రధాన కార్యదర్శి బి వెంకట్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కార్పొరేట్, హిందుత్వ విధానాలపై ఐక్య పోరాటాలను ఉధృతం చేయాలని ఎఐఎడబ్ల్యుయు ప్రధాన కార్యదర్శి బి వెంకట్ పిలుపునిచ్చారు. అగర్తలలో జరిగిన సంఘం త్రిపుర రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. వామపక్షాల పాలనలో ఉపాధిలో 97 రోజులతో మొదటి స్థానంలో ఉన్న రాష్ట్రం, ప్రస్తుతం 31 రోజులతో చివరి స్థానంలో ఉందన్నారు. ఆదివాసులు, దళితులకు, మహిళలకు రక్షణ ఉండేదని, ఇప్పుడు రక్షణ కరువైందని పేర్కొన్నారు. భూములపై పేదలకు హక్కులుంటే, వాటిని లాక్కొని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతున్నారని విమర్శించారు. మతసామరస్యం పోయి, మతోన్మాదం పెరిగిందని తెలిపారు. ప్రజా పోరాటాలు, ప్రజలతో మమేకమై పోరాడితేనే ప్రజలకు రక్షణ ఉంటుందని, త్రిపురలో నెల రోజులపాటు లక్ష కుటుంబాలను ఇంటింటికీ వెళ్లి కలవాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. మేలో కేరళలో మహిళా వ్యవసాయ కార్మికుల సదస్సు లక్ష మందితో ఉంటుందన్నారు. భూపంపిణీపై దేశవ్యాప్తంగా ఉద్యమం నడపాలని సూచించారు. సిఐటియు, రైతు సంఘాలతో కలిసి ఐక్య పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.

ప్రభుత్వం రెండు కోట్ల రేషన్ కార్డులను రద్దు చేసిందని, ఆరు కోట్ల లబ్ధిదారులను రద్దు చేసిందని విమర్శించారు. ఈ చర్య ఆకలి చావులను మరింత పెంచుతుందని పేర్కొన్నారు. పని, ఉపాధి, భూమి వంటి మౌలిక సదుపాయాలు లేకుండా అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. 75 ఏళ్ల రాజ్యాంగ అమలు పార్లమెంట్ చర్చలో సామాజిక న్యాయం, సమానత్వం వంటి వాటిపై కూడా చర్చ జరగాలని కోరారు.

మీడియాతో మాట్లాడుతున్న ప్రతిపక్ష నేతలు

మహాయుతి ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం బహిష్కరించిన ప్రతిపక్షాలు

ముంబయి : మహారాష్ట్ర అసెంబ్లీలో ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ప్రతిపక్ష మహా వికాస్ అఘాడి (ఎంవిఎ) ఎమ్మెల్యేలు శనివారం బహిష్కరించారు. సభ నుంచి వాకౌట్ చేశారు. ఎన్నికల్లో ఇవిఎంల అక్రమాలకు పాల్పడే మహాయుతి కూటమి విజయం సాధించిందని విమర్శిస్తూ ఎమ్మెల్యేలు ఈ నిర్ణయం తీసుకున్నారు. సిఎం దేవేంద్ర ఫడ్నవీస్, ఉప ముఖ్యమంత్రులు అజిత్ పవార్, ఏక్‌నాథ్ షిండేతో పాటు మహయుతి కూటమి ఎమ్మెల్యేలు ప్రమాణస్వీకారం చేశారు. వీరితోపాటు సమాజ్‌వాదీ పార్టీ (ఎస్‌పి) ఎమ్మెల్యేలు ఇద్దరూ ప్రమాణస్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఇది ప్రజాతీర్పు కాదు : ఉద్ధవ్ థాకరే

ఇవిఎంలలో అక్రమాలతో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతున్నందున ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని బహిష్కరించామని మాజీ ముఖ్యమంత్రి, శివసేన (యుబిటి) అధినేత ఉద్ధవ్ థాకరే తెలిపారు. అసెంబ్లీ నుంచి వాకౌట్ చేసిన అనంతరం ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం వద్ద మీడియాతో ఎంవిఎ నేతలు మాట్లాడారు. ఇది ప్రజల తీర్పు కాదని, ఇవిఎంల, భారత ఎన్నికల సంఘం తీర్పు అని ఉద్ధవ్ అన్నారు. కాంగ్రెస్ నేత నానా పటోల్, ఎన్‌సిపి (శరద్‌పవార్) ఎమ్మెల్యే జితేంద్ర అవద్, ఇతర ఎమ్మెల్యేలు మాట్లాడుతూ ఇవిఎంలకు బదులుగా బ్యాలెట్ పేపర్లు వినియోగించి మళ్లీ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. 'ఫలితాలపై అనేక అనుమానాలు ఉన్నాయి. ఎన్నికల ప్రక్రియ మొత్తం కలుషితమైంది. ప్రజలు అసంతృప్తిగా ఉన్నారు. ఏదో తప్పుగా కనిపిస్తోంది' అని కాంగ్రెస్ ఎమ్మెల్యే విజయ్ వాడెట్టివార్ విమర్శించారు. ఈ నెల 5న నూతన ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని కూడా ప్రతిపక్ష ఎమ్మెల్యేలు బహిష్కరించిన సంగతి తెలిసిందే. నూతనంగా ఎన్నికైన 288 మంది ఎమ్మెల్యేలతో మూడు రోజుల ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు శనివారం ప్రారంభమయ్యాయి. స్పీకర్ ఎన్నిక, కొత్త ప్రభుత్వ బలనిరూపణ, గవర్నర్ ప్రసంగం ఈ సమావేశాల్లోనే నిర్వహించనున్నారు. శుక్రవారమే ప్రోటెం స్పీకర్‌గా కాళిదాస్ కలోంబ్కర్‌ను గవర్నర్ సిపి రాధాకృష్ణ నియమించారు.

ఎంవిఎ నుంచి బయటకు వచ్చిన ఎస్‌పి

మహా వికాస్ అఘాడి (ఎంవిఎ) కూటమి నుంచి నిష్క్రమిస్తున్నట్లు సమాజ్‌వాదీ పార్టీ శనివారం ప్రకటించింది. బాబ్రీ మసీదు కూల్చివేసిన వారిని అభినందిస్తూ శివసేన (యుబిటి) అధ్యక్షులు ఉద్ధవ్ థాకరే సన్నిహితుడు, ఎంఎల్‌సి మిలింద్ నార్వేకర్ ప్రకటన చేయడానికి నిరసనగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎస్‌పి తెలిపింది.

ఢిల్లీలో స్వల్పంగా మెరుగుపడ్డ గాలి నాణ్యత

న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో గాలి నాణ్యతలు మెరుగుపడ్డాయి. శనివారం ఉదయం 9 గంటల సమయంలో 222 స్థాయిలో ఎక్యూఐ నమోదైనట్లు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి పేర్కొంది. అయితే ఢిల్లీలో శనివారం 7.1 డిగ్రీల సెల్సియస్ కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ కాలంలో సగటు ఉష్ణోగ్రతల కంటే మూడు డిగ్రీల తక్కువ అని.. చలి తీవ్రత ఎక్కువగా ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది.

'ప్రార్థనా స్థలాల చట్టం'పై 12 నుంచి సుప్రీం విచారణ

న్యూఢిల్లీ : ప్రార్థనా స్థలాల (ప్రత్యేక నిబంధనలు) చట్టం 1991 చెల్లుబాటును సవాల్ చేస్తూ దాఖలైన పిటీషన్లను విచారించేందుకు ప్రత్యేక బెంచ్‌ను భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా శనివారం ఏర్పాటు చేశారు. ఈ నెల 12వ తేదీ మధ్యాహ్నం 3:30 గంటలకు ఈ బెంచ్ తొలి విచారణను ప్రారంభించనుంది. సిజెఐ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ఈ ప్రత్యేక బెంచ్‌లో జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కెవి విశ్వనాథన్ కూడా ఉన్నారు. ప్రార్థనా స్థలాల చట్టం ఉనికిలో ఉన్నా రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో స్థానిక కోర్టులు ప్రార్థనాస్థలాల్లో జోక్యానికి అనుమతిస్తూ ఆదేశాలు జారీ చేస్తున్న నేపథ్యంలో సుప్రీంకోర్టు ఈ విచారణను ప్రారంభించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ప్రార్థనా స్థలాల చట్టానికి వ్యతిరేకంగా న్యాయవాది అశ్విని కుమార్ ఉపాధ్యాయ్‌తో సహా మరికొంత మంది పిటీషన్లు దాఖలు చేశారు. అశ్వనీకుమార్ తదితరుల పిటిషన్లను ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు (ఎఐఎంపిఎల్‌బి), జమియత్ ఉలామా-ఇ- హింద్ వంటి ముస్లిం సంస్థలు వ్యతిరేకిస్తున్నాయి.

హిమాచల్‌ప్రదేశ్‌లో భూకంపం

హామీదారులు/తనఖాదారు మరియు రుణగ్రహీతకు ప్రత్యేకించి మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమేమనగా దిగువ పేర్కొన్న ఆస్తితో ఎలాంటి లావాదేవీలను నిర్వహించొద్దు మరియు లావాదేవీలు జరపదలచిన వారు **మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారికి ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ రుణ ఖాతాపై **01.08.2024** నుండి తదుపరి వడ్డీతో **31.07.2024** నాటికి **రూ.29,99,888/-** లను చెల్లించుటకు లోబడి ఉంటుంది.

సెక్యూర్డు అసెట్స్ విమోచనానికి అందుబాటులోవున్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్13 యొక్క ఉప-సెక్షన్ (8) నియమాల క్రింద రుణగ్రహీత శ్రద్ధను కోరుతున్నారు.

స్థిరాస్తి యొక్క షెడ్యూల్ :

ఐటం నెం.1 : గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట సబ్ డిస్ట్రిక్ట్, చిలకలూరిపేట మున్సిపల్ ఏరియా, బ్లాక్ నెం.23, పురుషోత్తమ పట్నం గ్రామం, డి.నెం.56/1 విస్తీర్ణంలో **23.26 చ.గ.లు లేదా 19.44 చ.మీ.ల** ఎంటిసి డాబా ఇంటితోపాటు డోర్ నెం.23-59 మరియు అసిస్ట్ నెం.1020002069, రెవిన్యూ వార్డ్ నెం.1, చిలకలూరిపేట, చిన రాధశాల వీధిలో ఉంది. సరిహద్దులు: తూర్పు: మేళ్లచెరువు రామ కోటేశ్వరరావు ఆస్తి (ఐటెమ్ నెం.2)- 34 అ.లు, దక్షిణం: మున్సిపల్ బజార్ (చలివేంద్రం బజార్) 6.9 అ.లు, పడమర: ఈ ఆస్తి మరియు తవ్వా సత్యనారాయణ మొ॥వారి ఆస్తి మధ్య ఉమ్మడి గోడ 33 అ.లు, ఉత్తరం: ఈ ఆస్తి మరియు తోట వెంకటేశ్వర్లు ఆస్తుల మధ్య ఉమ్మడి గోడ 5.9 అ.లు.

ఐటం నెం.2 : గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట సబ్ డిస్ట్రిక్ట్, చిలకలూరిపేట మున్సిపల్ ఏరియా, బ్లాక్ నెం.23, పురుషోత్తమ పట్నం గ్రామం, డి.నెం.56/1 విస్తీర్ణంలో **23.95 చ.గ.లు లేదా 20.29 చ.మీ.ల** ఎంటిసి డాబా ఇంటితోపాటు డోర్ నెం.23-59 మరియు అసిస్ట్ నెం.1020002069, రెవిన్యూ వార్డ్ నెం.1, చిలకలూరిపేట, చిన రాధశాల వీధిలో ఉంది. సరిహద్దులు: తూర్పు: ఈ ఆస్తి మరియు తోట వెంకటేశ్వర్లు ఆస్తి మధ్య వుమ్మడి గోడ-35 అ.లు, దక్షిణం: మున్సిపల్ బజార్ (చలివేంద్రం బజార్) 6.9 అ.లు, పడమర: మేళ్లచెరువు రామ నారాయణ మూర్తి ఆస్తి (ఐటెమ్ నెం.1)-34 అడుగులు, ఉత్తరం: ఈ ఆస్తి మరియు తోట వెంకటేశ్వర్లు మొదలైన వారి ఆస్తుల మధ్య ఉమ్మడి గోడ-5.9 అ.లు. పైన పేర్కొన్న విస్తీర్ణంలో **23.95 చ.గ.లు లేదా 20.29 చ.మీ.ల** స్థలంతో పాటుగా డోర్ నెం.23-59 మరియు అసిస్ట్ నెం.1020002069 మాత్రమే. (ఈ ఆస్తి ఎస్ఆర్ఓ చిలకలూరిపేటకు చెందిన పత్రం నెం.902/2022కి సంబంధించినది మరియు శ్రీ మేళ్లచెరువు రామ కోటేశ్వరరావుకు చెందినది).

తేది : 03-12-2024 — **అధీకృత అధికారి & వైస్ ప్రెసిడెంట్, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సెక్యూర్డు క్రెడిటార్**

చదరంగం పోటీల్లో పాల్గొన్న మహిళా క్రీడాకారిణులు

చెస్ పోటీల్లో తమిళనాడు దూకుడు

- మూడు రౌండ్ల తర్వాత 6మ్యాచ్ పాయింట్లతో టాప్
- ప్రత్యేక ఆకర్షణగా గ్రాండ్ మాస్టర్ వైశాలి
- ఎఐయు దక్షిణ భారత మహిళల చెస్ పోటీలు

ప్రజాశక్తి-మధురవాడ : గీతం విశ్వవిద్యాలయం వేదికగా భారత విశ్వవిద్యాలయాల సంఘం (ఎఐయు) నిర్వహిస్తున్న దక్షిణ మండల అంతర్ విశ్వవిద్యాలయాల మహిళా చెస్ పోటీలలో రెండవరోజైన శనివారం మూడు రౌండ్ల తర్వాత తమిళనాడుక్రీడాకారులు ప్రతిభను కనబరుస్తూ దూసుకుపోతున్నారు. తమిళనాడు అన్నా యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ మద్రాస్, కర్ణాటకలోని విశ్వేశ్వరయ్య టెక్నలాజికల్ యూనివర్శిటీ, ఎస్ఆర్ఎం వర్సిటీల క్రీడాకారులు ఆరు మ్యాచ్ పాయింట్లతో లీడర్ బోర్డ్‌లో మొదటి నాలుగు స్థానాల్లో ఉన్నారు. దక్షిణ భారత్‌లోని 51వర్సిటీలకు చెందిన 300 మంది మహిళా చెస్‌క్రీడాకారులు స్విస్ లీగ్ పద్ధతిలో పోటీలలో తలపడుతున్నారు. శనివారం పోటీలలో మద్రాస్ విశ్వవిద్యాలయానికి చెందిన గ్రాండ్‌మాస్టర్ వైశాలి రమేష్‌బాబు మూడవ రౌండ్‌లో కర్ణాటకలోని మంగళూరు విశ్వవిద్యాలయం క్రీడాకారిణి శుభప్రదను కేవలం 17 ఎత్తుగడలలో ఓడించారు. మూడో రౌండ్‌లో, తమిళనాడు ఆటగాళ్లు ఆకట్టుకునే వ్యూహాత్మక చతురతను ప్రదర్శించారు. ఆతిథ్య గీతం వర్సిటీ క్రీడాకారులు అత్యుత్తమ ప్రదర్శనలతో విజయసాధనకు కృషి చేస్తున్నారు. ఆదివారం జరిగే ఫైనల్స్‌తో టోర్నీ ముగియనుంది. కార్యక్రమంలో గీతం క్రీడా విభాగం డైరక్టర్ డాక్టర్ యు.విజయకుమార్, మేనేజర్ రితేష్ సిన్హా, వివిధ క్రీడా విభాగాల అధికారులు పాల్గొన్నారు.

ఆర్మీ కాలింగ్ నిర్వాహకుడు అరెస్టు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ఆర్మీలో ఉద్యోగం సాధించడం కోసం తన సంస్థ అయిన ఇండియన్ ఆర్మీకాలింగ్‌లో చేరిన మైనర్ విద్యార్థిని గదిలో బంధించి యుఎస్‌బి కేబుల్‌తో కొట్టి చిత్రహింసలకు గురి చేసిన కేసులో ఇండియన్ ఆర్మీ కాలింగ్ వ్యవస్థాపకుడు బసవ వెంకట రమణను అరెస్టు చేసినట్టు డిఎస్‌పి సిహెచ్ వివేకానంద తెలిపారు. శనివారం నగరంలోని సబ్‌డివిజనల్ పోలీసు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నిందితుడు రమణను హాజరు పరిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియాతో పాటు వివిధ చానళ్లు, పత్రికల్లో వచ్చిన కథనాల ఆధారంగా సిఐ పైడపు నాయుడు ఆధ్వర్యంలో వన్‌టౌన్ ఎస్ఐ హరికృష్ణ కేసు నమోదు చేసినట్టు వివరించారు. ఇంటర్మీడియట్ చదువుతున్న బాధిత విద్యార్థిని విచారించిన పోలీసులు అతని వాంగ్మూళాన్ని రికార్డు చేసిన తర్వాత రమణను అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు. ట్రోల్ అవుతున్న వీడియో 2023 డిసెంబరు 28 నాటిదని, ఎస్ఆర్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి వెళ్లిన విద్యార్థుల్లో కొందరు దొంగతనం చేశారన్న ఫిర్యాదు రావడంతో రమణ వారిని గదిలో బంధించి కేబుల్ వైర్‌తో కొట్టినట్టు వివరించారు. మైనర్ బాలుడిపై ఆవిధంగా హింసకు పాల్పడినట్టు లభించిన వీడియో ఆధారంగా అతనిపై జువైనల్ చట్టం ప్రకారం కేసు నమోదు చేశామన్నారు. దీనికి తోడు ఈ విషయాలు బయటకు చెప్పినట్టయితే సర్టిఫికెట్లు ఇవ్వనని బెదిరించడంతో విదార్థులంతా మౌనంగా ఉండి పోయారని వివరించారు. ఈనెల 6న వీడియో వైరల్ కావడంతో ఆలస్యంగా తన కొడుకు దుస్థితిని గమనించి శ్రీకాకుళం వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఆయనపై ఐపిసి సెక్షన్ 75 జువైనల్ జస్టిస్ యాక్టు, క్రిమినల్ 281, 342, 324, 231 పిసి సెక్షన్ల కింద కేసు నమోదు చేసి రమణను అరెస్టు చేసినట్టు తెలిపారు. ఈ ఘటనలో వీడియో ఎలా బయటకు వచ్చిందన్న అంశంలో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నిందితుడ్ని కోర్టులో హాజరుపరచి జ్యుడీ షియల్ రిమాండ్‌కు తరలించినట్టు డిఎస్‌పి వెల్లడించారు. సమా వేశంలో సిఐ పైడపునాయుడు, ఎస్ఐ హరికృష్ణలు ఉన్నారు.

730 కిలోల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి-ముంచింగిపుట్టు (అల్లూరి జిల్లా)

ఒడిశా రాష్ట్రానికి చెందిన మారుమూల పనసపుట్టు పంచాయతీ కొర పుట్టు బ్లాక్‌కు చెందిన పలువురు 730 కిలోల గంజాయిని తరలిస్తుండగా లబ్బూరు జంక్షన్ వద్ద పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై రామకృష్ణ అందించిన వివరాల ప్రకారం లబూరు జంక్షన్ వద్ద వాహనాల తనిఖీ చేపడుతుండగా ముగ్గురు నిందితులను, ఒక బోలేరో వాహనాన్ని పట్టుకున్నామని తెలిపారు.

వాల్తేర్ డివిజన్‌లో రైళ్ల రద్దు

ప్రజాశక్తి-ఎంవిపి కాలనీ

రాంచీ డివిజన్‌లోని సోరంతోలి చౌక్ స్టేషన్‌లో 4 లేన్ల రైలు ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి ట్రాఫిక్ కమ్ పవర్ బ్లాక్ కారణంగా 18311 విశాఖపట్నం- బనారస్ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 22వ తేదీన, 18312 బనారస్-విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్‌ను 23వ తేదీన రద్దు చేసినట్టు ఈస్ట్ కోస్ట్ రైల్వే వాల్తేర్ డివిజన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ కె.సందీప్ తెలిపారు.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) A Government of India Undertaking | సిండికేట్ Syndicate

బకింగ్‌హామ్‌పేట బ్రాంచ్ (13341)
విజయవాడ, ఎన్.టి.ఆర్. జిల్లా-520002.
✆ 0866-2574718, 9440905153

సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) (ఇకమీదట "చట్టం" గా పిలవబడును) ప్రకారం **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత: శ్రీమతి పడిదాపు వెంకట లక్ష్మి మరియు శ్రీ మసిముక్కు కిషోర్ బాబు** వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయి సొమ్ము **18,77,935/- (అక్షరాల పద్దెనిమిది లక్షల డబ్బై ఏడు వేల తొమ్మిది వందల ముప్పై ఐదు రూపాయలు)** మొత్తంను నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా కోరుతూ తేది **24.09.2024** న **డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత సదరు పైన తెలిపిన బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ తెలిపిన ఆస్తిని **05.12.2024వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీత, హామీదారు మరియు యావన్మంది ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత, హామీదారు మరియు ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **కెనరా బ్యాంక్ బకింగ్‌హామ్‌పేట బ్రాంచ్** వారికి తేది. 04.12.2024 నాటికి చెల్లించవలిసిన బకాయి **రూ. 19,24,762/- (అక్షరాల పంతొమ్మిది లక్షల ఇరవై నాలుగు వేల ఏడు వందల అరవై రెండు రూపాయలు)** + భవిష్యత్తు వడ్డీ మరియు ఇతర ఛార్జీలు కలిపి మొత్తమునకు లోబడివుంటాయి. సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీత'లు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

స్థిరాస్తి వివరములు

కృష్ణా జిల్లా, పటమట సబ్-రిజిస్ట్రీ, పెనమలూరు మండలం, కానూరు పంచాయితీ ఏరియా మరియు గ్రామం, ఆర్.ఎస్. నెం. 2/8, మొత్తం 344.66 చ॥గ॥ లేదా 288.17 చ॥మీ॥లలో అనిర్దేశపు మరియు అవిభాజ్యపు వాటా 35 చ॥గ॥ లేదా 29.26 చ॥మీ॥ స్థలంతో అందులోని "లక్ష్మీ రెసిడెన్సీ", అపార్ట్‌మెంట్ 1వ అంతస్తులో ప్లింత్ ఏరియా 960 చ॥అ॥ (ఉమ్మడి ఏరియాలు కలుపుకొని), 70 చ॥అ॥ కారు పార్కింగ్ ఏరియా గల **ఫ్లాట్ నెం. 103. ప్లాటు హద్దులు:** తూర్పు: 33'వెడల్పు పంచాయితీ బజరు 34'9", దక్షిణం: వి.వి.ఎస్. మల్లిఖార్జున రావు ఆస్తి 88'0", పడమర: బొంపన వెంకటేశ్వరరావు ఆస్తి 35'9", ఉత్తరం: వేల్పుల రత్తయ్య ఆస్తి 88'0". **ఫ్లాట్ నెం.103 హద్దులు:** తూర్పు: మెట్లు మరియు ఉమ్మడి వరండా, దక్షిణం: శూన్యాకాశం, పడమర: శూన్యాకాశం, ఉత్తరం: శూన్యాకాశం.

తేది: 05.12.2024 ప్రదేశం:విజయవాడ **సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్**

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) A Government of India Undertaking | సిండికేట్ Syndicate

నాగార్జున నగర్ బ్రాంచ్ (6080)
48-13-1/4A, శ్రీరామచంద్రనగర్,
నాగార్జుననగర్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్.

సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) (ఇకమీదట "చట్టం" గా పిలవబడును) ప్రకారం **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత: శ్రీ దొండపాటి రమేష్ మరియు శ్రీమతి నాగ జ్యోతి కామరాజుగడ్డ** వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయి సొమ్ము **రూ.20,20,915/- (అక్షరాల ఇరవై లక్షల ఇరవై వేల తొమ్మిది వందల పదిహేను రూపాయలు)** మొత్తంను నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా కోరుతూ తేది **11.09.2024 న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత సదరు పైన తెలిపిన బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ తెలిపిన ఆస్తిని **05.12.2024వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీత, హామీదారు మరియు యావన్మంది ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత, హామీదారు మరియు ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **కెనరా బ్యాంక్ నాగార్జుననగర్ బ్రాంచ్** వారికి తేది. 04.12.2024 నాటికి చెల్లించవలిసిన బకాయి **రూ. 20,67,605/- (అక్షరాల ఇరవై లక్షల అరవై ఏడు వేల ఆరు వందల ఐదు రూపాయలు)** + భవిష్యత్తు వడ్డీ మరియు ఇతర ఛార్జీలు కలిపి మొత్తమునకు లోబడివుంటాయి. సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీత'లు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

స్థిరాస్తి వివరములు

ఐటమ్ నెం-1: (స్థలం వివరములు): విజయవాడ ఈస్ట్ జిల్లా రిజిస్ట్రార్, విజయవాడ రూరల్ మండలం, ఎనికెపాడు గ్రామ పంచాయితీ, ఎనికెపాడు గ్రామం పరిధి, ఆర్.ఎస్. నెం. 212/16, 212/17 మరియు 212/18, ప్లాట్ నెం.19. **హద్దులు:** తూర్పు: పంచాయితీ బజారు, 28'-4", దక్షిణం: నాగేశ్వరరావుకు చెందిన ప్లాట్ నెం. 18, 59'-6", పడమర: రమేష్ ఆస్తి, 28'-4", ఉత్తరం: దాకరపు ప్రసాద్ ఆస్తి, 59'-6". పైన పేర్కొన్న నాలుగు సరిహద్దులలో 187.29 చ॥గ॥ లేదా 156.598 చ॥మీ॥ విస్తీర్ణంలో అవిభాజ్యపు 26.75 చ॥గ॥ లేదా 22.36 చ॥మీ॥ ఉమ్మడి స్థలము. మరియు

ఐటమ్ నెం-2: నిర్మాణం వివరములు: సంధ్యా కన్‌స్ట్రక్షన్స్, మూడవ అంతస్తులోని **ఫ్లాట్ నెం.2. హద్దులు:** తూర్పు: శూన్యాకాశం, దక్షిణం: శూన్యాకాశం, పడమర: మెట్లు, ఉమ్మడి వరండా, లిఫ్ట్, ఉత్తరం: శూన్యాకాశం. పైన పేర్కొన్న నాలుగు సరిహద్దులలో 794.81376 చ॥అ॥ ప్లింత్ ఏరియా, ఉమ్మడి ఏరియా130 చ॥అ॥, టూ వీలర్ పార్కింగ్ 20 చ॥అ॥, అసంపూర్తిగా నిర్మించిన ఫ్లాట్, ప్రస్తుతం పూర్తయినది.

తేది: 05.12.2024 ప్రదేశం:విజయవాడ **సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్**

జాతీయ స్థాయి పోటీలకు యస్మిత ఎంపిక

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ఈనెల 9 వ తేదీ నుండి 15 వ తేదీ వరకు ఢిల్లీలో జరుగనున్న అండర్ -19 స్కూల్ గేమ్స్ జాతీయ స్థాయి ఉషూ పోటీలకు జిల్లాకు చెందిన విక్రమ్ యస్మిత ఎంపికైంది. ఈ సందర్భంగా

యస్మితను స్కూల్ గేమ్ కార్యదర్శి పివిఎల్ఎన్ కృష్ణ, ఉషు జిల్లా అధ్యక్షుడు గోరపోటు శ్రీనివాస్, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు గురాన అయ్యలు, సిహెచ్ వేణుగోపాలరావు అభినందించారు.

पावरग्रिड పవర్‌గ్రిడ్

ప్రకటన

1) దక్షిణ ప్రాంతం & తూర్పు ప్రాంతంలో **"శ్రీకాకుళం ఏరియా-పార్ట్-ఏలో "ఈస్ట్‌కోస్ట్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ మరియు ఎన్‌సిసిపవర్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ LTOA ఉత్పత్తి ప్రాజెక్ట్‌లతో అనుబంధించబడిన కామన్ సిస్టం"** కోసం 2019-24 కోసం ట్రాన్స్‌మిషన్ టారిఫ్‌ను సరిచేయడానికి మరియు 2024-29 టారిఫ్ బ్లాక్ కోసం ట్రాన్స్‌మిషన్ టారిఫ్‌ను నిర్ణయించడానికి పిటిషన్.

2) పైన పేర్కొన్న ట్రాన్స్‌మిషన్ సిస్టమ్ యొక్క లబ్ధిదారులు : (a) TANGEDCO (b) TSNPDCL (c) KSEB (d) TSSPDCL (e) గోవా విద్యుత్ శాఖ (f) పుదుచ్చేరి యొక్క విద్యుత్ శాఖ (g) APEDCL (h) APSPDCL (i) CESC (j) MESCOM (k) BESCOM (l) GESCOM (m) HESCOM, (n) APCPDCL (0) BSPCL (p) WBSEDCL (q) GRIDCO (r) DVC (r) విద్యుత్ శాఖ, సిక్కిం ప్రభుత్వం & (t) JBVNL.

3) టారిఫ్ వివరాలు :

ఎ) 2019-24 బ్లాక్ — రూ. లక్షలలో

ఆస్తి వివరాలు	డిఓసిఓ / ఈసిఓడి	31.03.2024 నాటికి పూర్తి చేసిన విలువ	టారిఫ్	2019-20	2020-21	2021-22	2022-23	2023-24
అసెట్ - 1	01.02.2017	145309.22	ట్రూయింగ్ అప్ ఆధారంగా AFC సవరించబడింది	23018.43	22187.93	21599.94	21185.65	20778.46

బి) 2024-29 బ్లాక్ — రూ. లక్షలలో

ఆస్తి వివరాలు	31.03.2029 నాటికి పూర్తిచేసిన విలువ	టారిఫ్	2024-25	2025-26	2026-27	2027-28	2028-29
అసెట్-1	147539.08	AFC	20256.26	19809.91	19183.28	18571.45	17952.57

4) టారిఫ్ నిర్ణయం కోసం చేసిన దరఖాస్తు కాపీని దరఖాస్తుదారు వెబ్‌సైట్: www.powergrid.in లో పోస్ట్ చేయబడింది.

5) దరఖాస్తులోఉన్న టారిఫ్ నిర్ణయించే ప్రతిపాదనలపై ఏవైనా సూచనలు మరియు అభ్యంతరాలు ఉంటే, లబ్ధిదారుడితో సహాఎవరైనా సెక్రటరీ, సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమీషన్, 6వ, 7వ & 8వ అంతస్తులు, టవర్ బి, వరల్డ్ ట్రేడ్‌సెంటర్, నౌరోజీ నగర్, న్యూఢిల్లీ-110029 (లేదా కమిషన్ కార్యాలయం ఉన్న ఇతరచిరునామా) వారికి దాఖలు చేయాలి, ఈ నోటీసును ప్రచురించిన 30 రోజులలోపు దరఖాస్తుదారునికి దాని కార్పొరేట్ కార్యాలయం చిరునామాలో ఒక కాపీని అందించాలి.

ప్రదేశం : గురుగ్రామ్ — సం/-
తేదీ : 02-12-2024 — సిజిఎం (కమర్షియల్ / ఆర్‌సి)

PG/CC/Notice-161/Advt-208/2024-25/Beautex

పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
(భారత ప్రభుత్వరంగ సంస్థ)
రిజిస్టర్డ్ ఆఫీస్ : బి-9, కుతాబ్ ఇన్స్టిట్యూషనల్ ఏరియా, కత్వారియా సరాయ్, న్యూఢిల్లీ - 110 016
కార్పొరేట్ ఆఫీసు : "సౌదామిని", ప్లాట్ నెం. 2, సెక్టార్-29, గురుగ్రామ్ - 122 001, (హర్యానా)
వెబ్‌సైట్ : www.powergrid.in, సిఐఎన్ : L40101DL1989GOI038121
ఎ మహారత్న పిఎస్‌యు

పౌర సరఫరాల వ్యవస్థ నాశనం

మంత్రి నాదెండ్ల మనోహర్

ప్రజాశక్తి-బొబ్బిలి/ విజయనగరటౌన్

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం పౌర సరఫరాల వ్యవస్థను పూర్తిగా నాశనం చేసిందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. జిల్లాలో పర్యటించిన ఆయన బొబ్బిలి కోటలో శనివారం మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంటింటికి రేషన్ సరుకులు పంపిణీ పేరుతో వ్యవస్థను నాశనం చేసిందన్నారు. రేషన్ బియ్యాన్ని కిలో రూ.10కు కొనుగోలు చేసి ఇతర దేశాలకు కిలో రూ.70కు సరఫరా చేస్తున్నారని ఆరోపించారు. కాకినాడ పోర్టులో కోటి 31లక్షల మెట్రిక్ టన్నులు బియ్యం సీజ్ చేశామన్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాపై లోతుగా దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. పాత పద్ధతిలో రేషన్ షాపులలో సరుకులు ఇస్తే 1 నుంచి 15 మధ్యలో నచ్చిన సమయంలో సరుకులు తీసుకునే వారని చెప్పారు. రేషన్ వ్యాన్ కు నెలకు రూ.27వేలు ప్రభుత్వం బ్యాంకులకు ఇఎంఐ చెల్లిస్తుందని చెప్పారు. బ్యాంకర్లతో మాట్లాడి వ్యాన్లపై తదుపరి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. అంతకుముందు మంత్రి నాదెండ్లకు ఎమ్మెల్యే బేబినాయన, మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మునాయుడు అడవిలో బేబినాయన చిత్రీకరించిన ఫోటోను బహుకరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రౌతు రామమూర్తి, అల్లాడ భాస్కరరావు, రాంబార్కి శరత్, ఎస్.సాయిరమేష్, వి.సత్యనారా యణ, జనసేన నాయకులు బాబు పాలూరి, తదితరులు పాల్గొన్నారు.

శిల్పారామాన్ని పరిశీలించిన రాష్ట్ర చైర్మన్ మంజుల

ప్రజాశక్తి - కడప అర్బన్

రాష్ట్ర శిల్పారామం చైర్మన్ చెరెడ్డి మంజుల శనివారం కడప శిల్పారామం పరిశీలించారు. బోటింగ్, గేమ్స్ జోన్ ఏరియాను చూశారు. వాటి గురించి తెలుసుకున్నారు. అనంతరం మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శిల్పారామం అభివద్ధికి నిధులను సమకూరుస్తామని పేర్కొన్నారు. రిసార్ట్ ఏర్పాటుకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శిల్పారామం అభివద్ధికి అన్ని విధాల ప్రోత్సాహకాలు కల్పిస్తున్నారని చెప్పారు. చిన్న పిల్లలు ఆడుకోవడానికి అవసరమైన పరికరాలు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. నిరుపయోగంగా ఉన్న స్థలంలో అభివద్ధి పనులు చేపడతామని తెలిపారు. ఎఒ శివ ప్రసాద్ రెడ్డికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఫీల్డ్ సూపర్‌వైజర్ పి. మధుసూదన్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

बैंक ऑफ महाराष्ट्र Bank of Maharashtra ONE FAMILY ONE BANK (A Government of India Undertaking)

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర
జోనల్ ఆఫీస్, విజయవాడ
1వ అంతస్తు, ఇన్ఫినిటీ ప్లాజా, డి.నెం.59ఎ-21-7/3, హైస్కూల్ రోడ్, పటమట, విజయవాడ, ఆం.ప్ర.-520007.
టెలి ఫోన్ : 0866-2431225. ఈ-మెయిల్ : zmvijayawada@mahabank.co.in

డిమాండ్ నోటీసు

(ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్, 2002 యొక్కరూల్ 8(1)తో చదువబడే ది సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (షార్ఫసీ యాక్ట్) యొక్క సెక్షన్ 13(2) క్రింద)

దిగువ రుణగ్రహీత యొక్క ఖాతాలు **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, గుంటూరు శాఖతో** ఎన్‌పిఏగా వర్గీకరించబడినవి, దిగువ పేర్కొన్న తేదీలలో షార్ఫసీ యాక్ట్ యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసును బ్యాంకు జారీచేసింది.

సంబంధితులందరికీ సమాచారం కొరకు ఈ బహిరంగ ప్రకటన ప్రచురించబడుచున్నది. దిగువ పేర్కొన్న రుణగ్రహీత/హామీదారులు సంబంధిత వ్యక్తులచేత నిర్వహించిన పత్రాలు మరియు ఇతర ఒప్పందాలు క్రింద చెల్లించు తేదీ వరకు కాంట్రాక్చువల్ రేటున తదుపరి వడ్డీతోపాటు సదరు తేదీ నాటికి బాకీగా దిగువ పేర్కొన్న మొత్తాలను డిమాండ్ నోటీసు తేదీ నుండి 60 రోజుల్లోగా **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర గుంటూరు** బ్రాంచికి చెల్లించవలసిందిగా కోరబడినది. సదరు ఒప్పందాలు మరియు పత్రాల క్రింద హామీగా రుణగ్రహీతల కొరకు, వారి పేర్లకు ఎదురుగా పేర్కొనబడిన సదరు ఆస్తులు **బ్యాంక్ మహారాష్ట్ర గుంటూరు శాఖకు** చార్జ్‌చేయబడినవి.

క్ర. సం.	ఋణగ్రహీత & సహ-ఋణగ్రహీత, బ్రాంచి పేరు / పేరు & చిరునామా	తేది.20-11-2024 నాటికి బకాయి మొత్తము
1.	**బ్రాంచి పేరు : గుంటూరు** **ఋణగ్రహీతలు & హామీదారులు చిరునామాలతో :** **1. మెస్సర్స్ పొన్నూరు ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీ లిమిటెడ్, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి కటికల స్వర్ణలత,** రిజిస్టర్డ్ ఆఫీస్ చిరునామా: 21-8-31, కెకె రోడ్, గాజులపాలెం, పొన్నూరు, గుంటూరు-522124. **2. శ్రీమతి కటికల స్వర్ణలత, (డైరెక్టర్ & హామీదారు),** 102, గాయత్రి నివాస్, రాఘవ ఎన్‌క్లేవ్, రోడ్ నెం 14, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. **3. శ్రీ గుమ్మడి మనోరంజన్ (హామీదారు),** ఇంటి నెం. 43-12-10/62, శ్రీ లేఖా అపార్ట్‌మెంట్స్, 4వ అంతస్తు, రైల్వే న్యూ కాలనీ, అక్కయ్యపాలెం, విశాఖపట్నం 530016. **4. మెస్సర్స్ స్నేహ ప్రియ మర్చంట్ సర్వీసెస్ ప్రై. లిమిటెడ్, (తనఖాదారు / హామీదారు), మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ గుమ్మడి మనోరంజన్,** రిజిస్టర్డ్ ఆఫీస్ చిరునామా: 50-61-3, రాజేంద్ర నగర్, సీతమ్మపేట, గణేష్ గుడి దగ్గర, విశాఖపట్నం - 530016.	**రూ.1,82,24,953/-** (అక్షరాల ఒక కోటి ఎనభై రెండు లక్షల ఇరవై నాలుగు వేల తొమ్మిది వందల యాభై మూడు రూపాయలు మాత్రమే) ప్లస్ వర్తించని వడ్డీ / వర్తించు రేట్ల ప్రకారం భవష్య వడ్డీ ప్లస్ **తేది.20-11-2024** నుండి అపరాధ వడ్డీ ప్లస్ ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి.

ఋణం విధానం: క్యాష్ క్రెడిట్ ఫెసిలిటీ రూ.1,90,00,000/- (అక్షరాల ఒక కోటి తొంభై లక్షల రూపాయలు మాత్రమే)
ఖాతా నెం. : 60446894968
డిమాండ్ నోటీసు తేది : 22-11-2024 **ఎన్‌పిఏ తేది : 16-11-2024**
ప్రాథమిక తనఖా : తనఖాలో ఉన్న నిల్వలు మరియు పుస్తక బకాయిలు, **CERSAI Asset Id: 200071990646**
కొల్లెట్రాల్ సెక్యూరిటీ : తనఖాలో ఉన్న రెసిడెన్షియల్ ఖాళీ భూమి **(CERSAI ID : 200071992079)**
ఆస్తి షెడ్యూలు: ఆం.ప్ర., విశాఖపట్నం జిల్లా, సీతమ్మధార మండలం, కప్పరాడ & మద్రిపాలెం గ్రామం, డోర్ నెం.38-22-96/1, ప్లాటు నెం.డి-24/ఎ, ఆర్.యస్.నెం.39 వద్ద సమాన నిష్పత్తిలో తనఖా చేయబడిన కమర్షియల్ భూమి మరియు భవనము స్థలము. అందలి ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్ రెసిడెన్షియల్ భవనము & ఏసిసి రూఫ్ కమర్షియల్ గోడౌన్ షెడ్లు మెస్సర్స్ స్నేహప్రియ మర్చంట్ సర్వీసెస్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ గుమ్మడి మనోరంజన్ గారికి చెందిన ఆస్తి. **హద్దులు: ఉత్తరం :** ప్లాటు నెం.డి-25/ఎ, **తూర్పు:** ప్లాటు నెం.డి-24, **పడమర :** ప్లాటు నెం.బి-13, **దక్షిణం :** 40 అడుగులు రోడ్డు.

సంబంధిత రుణగ్రహీతలు/హామీదారులు పై చెప్పినట్లుగా **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర గుంటూరు శాఖకు** చెల్లింపులుచేయుటలో విఫలం చెందినట్లైతే, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, రాజమండ్రి శాఖ వారు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద మరియు వర్తించదు రూల్స్ పై సెక్యూర్డ్ అసెట్స్ పై చర్యలుతీసుకొనుట ప్రారంభించింది, సంబంధిత రు ణగ్రహీతలు/ హామీదారులు పూర్తి బాధ్యత పైననే షార్ఫసీ యాక్ట్ యొక్క నియమాలలో, సంబంధిత రుణగ్రహీతలు/ హామీదారులు **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, గుంటూరు శాఖ** వారి ముందస్తు వ్రాతపూర్వక అనుమతిలేకుండా అమ్మకం, లీజు లేదా ఇతర రూపాలలో బదిలీచేయలేరు. ఏవేని ఉలంఘనలు జరిగిన షార్ఫసీ యాక్ట్‌తో అనుసరించి, సంబంధిత వ్యక్తులకు శిక్ష లేదా జరిమానా మరియు రెండూను విధించబడు ఆస్కారం ఉంటుంది. సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించు కొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలకు రుణగ్రహీత (శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది. బట్వాడా కాకుండా వెనుదిరిగిన నోటీసులను క్రింది సంతకందారు నుండి సేకరించవచ్చును. ఈ నోటీసు ప్రచురించబడుచున్నది.

తేది : 07-12-2024 **సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,**
ప్రదేశం : గుంటూరు **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, విజయవాడ జోన్**

బహిరంగ ప్రకటన

ICICI Bank | బ్రాంచ్ ఆఫీసు: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్స్, బొమన్మహల్లి హుసూర్, మెయిన్‌రోడ్, బెంగళూరు-560068.

దిగువ పేర్కొన్న రుణగ్రహీత/లు వారు బ్యాంకు నుండి పొందిన రుణ సదుపాయాలకు సంబంధించి అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించుటలో డిఫాల్ట్ చెందినందున మరియు రుణాలు నాన్- పెర్ఫామింగ్ అసెట్స్ (ఎన్‌పిఏ)గా వర్గీకరించబడినవి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసును వారి గతంలో తెలిసిన చిరునామాలు కలిగిన వారికి నోటీసు జారీచేయబడినది, అయితే, అది వారికి చేరకుండానే వెనుదిరిగింది కావున, ఈ బహిరంగ ప్రకటన రూపేనా తెలియజేస్తున్నాము.

క్ర. సం.	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు/ (రుణ ఖాతా నెంబరు) & చిరునామా	సెక్యూర్డ్ అసెట్/ స్వాధీనం చేసుకొను ఆస్తి చిరునామా	నోటీసు పంపిన తేదీ/ నోటీసు తేది నాటికి బకాయి మొత్తాలు	ఎన్‌పిఏ తేది
1.	ముత్యాల రమా దేవి/ ముత్యాల వెంకటరావు/ భర్త ముత్యాల వెంకటరావు,ఫ్లాట్ నెం.504, ఉదయరాయల్ క్రెస్ట్, హర్ష తోయాటా వెనుక, హైదరాబాద్-500084/ LBRAZ00005600709	షెడ్యూల్-ఏ (ప్రాజెక్ట్ ల్యాండ్/షెడ్యూల్డ్ ల్యాండ్ యొక్క ప్రత్యేకతలు): ఆత్మకూర్ గ్రామం, మంగళగిరి మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ మరియు మంగళగిరి సబ్ రిజిస్ట్రార్ యొక్క పరిధిలోని నివాసిత సైటులోని ఆర్.ఎస్.నెం.401 & 402లోని ఎక 5.50 ఎకరాల విస్తీర్ణంలో భూమి మొత్తం మరియు క్రింది సరిహద్దులలో: ఉత్తరం: ఏ.పి.ఎస్‌పి. 6వ బెటాలియన్ క్యాంప్‌కు చెందిన భూమి, దక్షిణం: భూమి కొంత వరకు విక్రేతకు చెందినది, మరికొందరి ప్లాట్లు, తూర్పు: టిడిపి పార్టీ కార్యాలయం, పడమర: ఏ.పి.ఎస్‌పి. 6వ బెటాలియన్ క్యాంపు భూమి. షెడ్యూల్-"బి" (ఫ్లాట్ యొక్క ప్రత్యేకతలు): ఆత్మకూర్ గ్రామం, మంగళగిరి మండలం, గుంటూరు జిల్లా మరియు మంగళగిరి సబ్ రిజిస్ట్రార్ యొక్క పరిధిలోని ఆర్‌ఎస్.నెం.401& 402లోని 'ది రెసిడెన్స్ ఎట్ మిడ్ వ్యాలీ సిటి' పేరుతో నివాసిత కాంప్లెక్స్‌లోని బేస్‌మెంట్-1లోని ఒక సింగిల్ కార్ పార్కింగ్ స్పేస్‌తోపాటుగా ఎక 5.50 సెంట్ల షెడ్యూల్డ్ ల్యాండ్‌లోని 20 చ.గ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థల భాగంతోసహా 1444చ.అ.ల నిర్మితమైన ఏరియాతో త్రిషూల్ బ్లాక్ యొక్క 17వ అంతస్తులోని అపార్ట్‌మెంట్ యూనిట్ నెం.1708, మరియు సరిహద్దులుగా: ఉత్తరం: కారిడార్, ఓపెన్ టు స్కై & మెట్లు, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై& ఆపై ఫ్లాట్ నెం.1707, పడమర: ఓపెన్ టు స్కై & ఆపై ఫ్లాట్ నెం.1709.	07/10/2024 Rs. 33,35,574.00/-	29/07/ 2024
2.	ఉమాశంకర్ రెడ్డి మారెడ్డి/గంగిరెడ్డి శివపార్వతి/ ఫ్లాట్ నెం.107, విల్లా గ్రీన్స్, నంబూర్ గ్రామం, డి.నెం.152, పెదకాకాని మండలం పెదకాకాని సబ్ రిజిస్ట్రీ, గుంటూరు జిల్లా ఎల్‌పి నెం.12/2014 గుంటూరు-522001/ LBGTR00002375720	నంబూరు గ్రామం, పెదకాకాని మండలం, పెదకాకాని సబ్ రిజిస్ట్రీ, గుంటూరు జిల్లాలోని విల్లా గ్రీన్స్‌లోని డి.నెం. 152లోగల ఎల్‌పి నెం.12/2014-జిఎన్‌టిలోని ప్లాట్ నెం.107లోని 209.03 చ.మీ.లకు సమానమైన 250.0 చ.గ.ల విస్తీర్ణంలోని ఖాళీ ఇంటితోకూడిన ఆస్తి, కింది సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం.98యొక్క 45-0 అ.లు, దక్షిణం: 40-0 అ.ల వెడల్పు రోడ్డు 50-0 అ.లు, పడమర:: 40-0 అ.ల వెడల్పు రోడ్డు 45-0 అ.లు, ఉత్తరం: ప్లాట్ నెం.108 యొక్క 50-0 అ.లు.	08/10/2024 Rs. 47,47,272.26/-	23/10/ 2023
3.	ఉమాశంకర్ రెడ్డి మారెడ్డి/గంగిరెడ్డి శివపార్వతి/ సంజీవ రెడ్డి మారెడ్డి/ ఫ్లాట్ నెం.107, విల్లా గ్రీన్స్, నంబూర్ గ్రామం, డి.నెం.152, పెదకాకాని మండలం పెదకాకాని సబ్ రిజిస్ట్రీ, గుంటూరు జిల్లా ఎల్‌పి నెం.12/2014 గుంటూరు-522001/LBGTR00005186051	నంబూరు గ్రామం, పెదకాకాని మండలం, పెదకాకాని సబ్ రిజిస్ట్రీ, గుంటూరు జిల్లాలోని విల్లా గ్రీన్స్‌లోని డి.నెం. 152లోగల ఎల్‌పి నెం.12/2014-జిఎన్‌టిలోని ఫ్లాట్ నెం.107లోని 209.03 చ.మీ.లకు సమానమైన 250.0 చ.గ.ల విస్తీర్ణంలోని ఖాళీ ఇంటితోకూడిన ఆస్తి, కింది సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం.98యొక్క 45-0 అ.లు, దక్షిణం: 40-0 అ.ల వెడల్పు రోడ్డు 50-0 అ.లు, పడమర: 40-0 అ.ల వెడల్పు రోడ్డు 45-0 అ.లు, ఉత్తరం: ప్లాట్ నెం.108 యొక్క 50-0 అ.లు.	08/10/2024 Rs. 27,59,184.22/-	23/10/ 2023
4.	బుర్లే వరలక్ష్మి/ బూరెల కిరణ్ కుమార్/4-83, కాపుదిబ్బ మాధవి కళ్యాణ మండపం పక్కన, సింహాచలం విశాఖపట్నం- 530028/ LBVJW00004853725	[illegible]	24/10/2024 Rs. 12,01,238.73/-	03/06/ 2024
5.	జోగి నాగ మల్లేశ్వరమ్మ/ జోగినాగ మల్లేశ్వరరావు/ డి నెం.15/199-ఎ, ఆనంద్ పేట, మచిలీపట్నం, కృష్ణా- 521001/LBMCL00004972773/ LBMCL0000 4983312	[illegible]	16/10/2024 Rs. 24,33,402.86/-	04/07/ 2024
6.	జోష్నా అనుత్య ఈటే/ కోనేరు ప్రతీక్/ తండ్రి ఈట్ ప్రభాకర్ రావు, 1-4-85, విద్యాధరపురం, నరసింహ ఎన్‌క్లేవ్, విజయవాడ-520001/ LBVJW0000 5272321	[illegible]	21/10/2024 Rs. 18,16,459.40/-	04/07/ 2024
7.	తోట నాగ రాజు/26-33-47/1, అగ్రహారం, 7వ లైన్, వాటర్ ట్యాంక్‌ల దగ్గర, గుంటూరు గుంటూరు- 522004/ TBGTR00006749962	[illegible]	09/10/2024 Rs. 49,79,966.72/-	09/07/ 2024
8.	కృష్ణ తేజ గానుగపాటి/ స్వాతి గానుగపాటి/ ఫ్లాట్ నెం. 502, ఎస్ఎస్ఎస్ టవర్స్, పోడవరం రోడ్,పెనుమలూరు, విజయవాడ- 521139 / LBVJW00005946069/ LBVJW00005949264	[illegible]	08/10/2024 Rs. 60,27,652.02/-	24/06/ 2024
9.	క్రొవ్విడి రవి కిరణ్/ దైతా కిరణ్మయి/13 183 40 68 సి 75, 2వ అంతస్తు, ఎస్‌బిఐ కాలనీ, శ్రీనివాస గ్రౌండ్ ఎదురుగా, హైదరాబాద్- 500080/ LBHYD0000 6717961/ TBHYD00006501984	[illegible]	17/10/2024 Rs. 29,11,753.34/-	03/08/ 2024
10.	దూద రాజేష్/ దూద కపిల్/ ఫ్లాట్ నెం.102, గాంధీ పేట, వాసవి టవర్స్, చిలకల్, గుంటూరు- 522616/ LBGTR00006263472	[illegible]	23/10/2024 Rs 60,49,745.60/-	03/08/ 2024
11.	కొత్తూరు శ్రీ వల్లి/ కొత్తూరు కళానిధి/ డి.నెం.4 5 14, 4వ లైన్, విద్యా నగర్, చంద్రమౌళి నగర్, గుంటూరు-522007/ LBGTR00002378187	[illegible]	30/10/2024 Rs. 16,04,295.66/-	06/03/ 2023
12.	అరేపల్లి సురేష్/ అరేపల్లి లక్ష్మి/16 415 5బి, వలందపాలెం, వలందపాలెం, మచిలీపట్నం- 521001/LBVJW00006910199/ TBVJW0000 6892737	[illegible]	15/10/2024 Rs. 25,81,157.20/-	07/08/ 2024
13.	హెచ్‌ఆర్ ఖాన్ మొహమ్మద్/ హాజారా షేక్/ డి.నెం.18 19 63, బారా ఇమామ్ పంజా, గుంటూరు గుంటూరు- 522003/ LBGTR00003957352	[illegible] ఏ 18360 చ.గ.లు, సమీప డోర్ నెం. 15-15-79 స్థలం మరియు దీని సరిహద్దులు: తూర్పు: టి.లక్ష్మీనారాయణ & ఇతరుల ఆస్తి సరిహద్దుగా, ఉత్తరం:బి. వెంకట సుబ్బయ్య & ఇతరుల ఆస్తి. సరిహద్దులు: తూర్పు: 40 అ.ల వెడల్పు రోడ్డు కొంత వరకు, తోట వెంకటేశ్వర్లు ఆస్తి కొంతవరకు, దక్షిణం: తోట సోమయ్య & ఇతరుల ఆస్తి సరిహద్దుగా: తూర్పు: తోట సాంబయ్య & ఇతరుల ఆస్తి. సరిహద్దుగా టి.దక్షిణం: తోట వెంకటేశ్వర్లు ఆస్తి కొంత వరకు, పడమర: తొలుసూరి సదాశివరావు, తలారి రాముల ఆస్తి కొంత వరకు మనలో మొదటిది మంచికల పూడి శ్రీనివాసరావు భూమి కొంత వరకు సరిహద్దుగా ఉంది.	21/10/2024 Rs. 22,46,188.14/-	03/11/ 2022
14.	గాదిరెడ్డి కె హర ప్రసాద్/ గాదిరెడ్డి పల్లవి/క్వార్టర్ నెం. 68బి, ఎస్.ఎన్.పురం రైల్వే క్వార్టర్స్, విజయవాడ- 520011/ LBVJW00000896398.	రుణ పత్రం/ ఆస్తి పత్రంలో వివరించిన విధంగా: కృష్ణా జిల్లా, ఇబ్రహీంపట్నం సబ్-రిజిస్టర్, ఇబ్రహీంపట్నం మండలం, ఇబ్రహీంపట్నం గ్రామం, ఆర్.ఎస్.నెం.238/ఏ, ప్రస్తుత డోర్ నెం.3-71 పక్కన 726 చ.గ.ల పక్కన ఈ స్థల సరిహద్దులు. నాలుగు సరిహద్దులు 726 చ.గ.లు లేదా 607.03 చ.మీ.ల స్థిరాస్తి గ్రామకాంఠం ఖాళీ సైట్ వద్ద అనిశ్చిత మరియు అవిభక్త 29 చ.గ.లు, ఆవరణలోని అన్ని సౌలభ్య హక్కులను ఒంటరిగా స్వాధీనం చేసుకోవాలి. ఉత్తరం: పంచాయతీ బజార్ 33.0 అ.లు, దక్షిణం: పంచాయిత్ బజార్ 33.0 అ.లు, తూర్పు: 33 అ.ల వెడల్పు పంచాయిత్ బజార్ 22.0 అ.లు, పడమర: జి.రంగ పద్మావతి ఆస్తి 22.0 అ.లు.	21/10/2024 Rs. 5,33,534.46/-	05/02/ 2024

నోటీసు సరిగా బట్వాడాఅగుట కొరకు తగిన చర్యలు తీసుకోబడుతున్నాయి. పై రుణగ్రహీతలు/ మరియు/లేదా వారి హామీదారులు (వర్తించినట్లుగా) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క నియమాల ప్రకారం తగిన చర్యలు తీసుకోవటంతో పాటు ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులు కాలవ్యవధిలోగా బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది.

తేది: డిసెంబర్ 07, 2024.
ప్రదేశం: విజయవాడ

అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

మీకోసం

నిమ్మరసం, వెనిగర్, వంటసోడా సమపాళ్లలో కలిపి బ్రష్‌తో సింక్ శుభ్రపరిస్తే, దుర్గంధం రాదు.

జీవన సౌరభం

సమయం విలువైన వనరు. దాన్ని తెలివిగా ఖర్చు పెట్టినవారే జీవితంలో గెలుస్తారు.

జీవితాన్ని, జీతాన్ని ఇచ్చిన చదువు

కృషి ఉంటే ఉన్న స్థానంలో నుంచి ఉన్నత స్థానానికి చేరుకోవొచ్చని; చదువూ, సాధనలను జంట దీపాలుగా వెంట పెట్టుకొని సమస్యల చీకట్లను అధిగమించవచ్చునని ఉదాహరణగా చూపే జీవితం బి.నాగరాజుది. అర్ధాంతరంగా ఆగిపోయిన చదువుని పట్టుదలతో సాగించాడు. కుటుంబంకోసం చిరుద్యోగం చేస్తూనే - చదువులో ఒక్కొక్క మెట్టూ ఎక్కాడు. ఉద్యోగం చేసే చోట ఖాళీ సమయాన్ని నైపుణ్యాన్ని, విజ్ఞానాన్ని పెంచుకోవటానికి ఉపయోగించుకున్నాడు. ఆఫీసు బాయ్ దశ నుంచి పిహెచ్‌డి స్కాలర్‌గా, అసిస్టెంటు ప్రొఫెసరుగా ఎదిగాడు. ఆయన ప్రస్థానాన్ని తన మాటల్లోనే విందాం.

మాది కృష్ణా జిల్లా నందివాడ మండలంలోని ఒక మారుమూల గ్రామం. మా తాత గారు కాలువల్లో చేపలు పట్టి ఊళ్లో అమ్మేవారు. ఉన్న గ్రామంలో బతుకుదెరువు కష్టం కావడంతో మా కోసం మా నాన్న విజయవాడ వచ్చి చిన్న చిన్న పనులు చేసేవారు. రోడ్లపై తిరుగుతూ ఇడ్లీలు అమ్మేవారు. తరువాత కొంత కాలానికి ప్రజాశక్తి దినపత్రికలో ఆఫీస్ బోయ్‌గా కుదిరారు. నేను పదవ తరగతిలో వుండగా ఆయనకు ఆకస్మికంగా ఆరోగ్యం క్షీణించి మంచాన పడ్డారు. కుటుంబ పరిస్థితుల కారణంగా మా నాన్న చేసే పనిలో నేను చేరాను.

విలేకరులు బస్సు ద్వారా పంపిన వార్తా కవర్లను బస్టాండుకు వెళ్లి అక్కడ బాక్స్ నుండి ప్రజాశక్తి కార్యాలయానికి తీసుకురావడం, కార్యాలయంలోని సిబ్బందికి టీలు, కాఫీలు తెచ్చి పోసివ్వడం నా పని. పనిలేని సమయంలో వార్తా పత్రికలు చదువుకుంటూ కూర్చునేవాడిని. కంప్యూటర్‌పై తెలుగు ప్రాక్టీసు చేస్తూ ఉండేవాడిని. ఏ మాత్రం ఖాళీ సమయం దొరికినా కంప్యూటర్‌ని వదిలేవాడిని కాదు. కృష్ణాజిల్లా డెస్క్ ఇన్‌ఛార్జి రామకృష్ణ, కంప్యూటర్ విభాగపు ఇన్‌ఛార్జి జె.వి.శ్రీనివాసరావు నన్ను కంప్యూటర్ నేర్చుకోమని ప్రోత్సహించారు. ఆఫీసు బోయ్‌గా రెండేళ్లు గడిచిపోయాయి. చిన్నప్పటి నుండి మా నాన్న పడే కష్టాన్ని చూసి, బాగా చదువుకోవాలని, ఉన్నత స్థితికి వెళ్లాలని మనసులో బలంగా అనుకునేవాణ్ణి. ఆ కోరిక నన్ను ఇంటర్‌లో చేరేలా చేసింది. ఎస్ఎఫ్ఐ నాయకుల సహాయంతో విజయవాడ ఎస్.ఆర్.ఆర్.అండ్ సి.వి.ఆర్. గవర్నమెంట్ కళాశాలలో ఇంటర్ చేరాను. పగలు కళాశాలకు వెళుతూ, రాత్రి ఆఫీసు బోయ్‌గా పనిచేసేవాడిని.

ఒకరోజు కృష్ణాజిల్లా డెస్క్ డిటిపి ఆపరేటర్ రాకపోవడంతో డెస్క్ ఇన్‌ఛార్జి నాతో వార్తలను టైప్ చేయించారు. ఒకటి, అర మినహా దాదాపు తప్పులు లేకుండానే టైప్ చేశాను. కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేయడానికి అన్నివిధాలా సరిపోతానని సిబ్బంది దృష్టిలో పడింది. అప్పటి ఎడిషన్ ఇన్‌ఛార్జి ఎస్.వెంకట్రావు గారి అనుమతితో తెలుగు టైపు పరీక్ష పెట్టారు. గంటకు మూడు వేల క్యారెక్టర్స్ టైప్ చేస్తే పాసైనట్లే. అయితే నేను ఏడు వేల క్యారెక్టర్ టైప్ చేశాను. దీంతో కృష్ణా జిల్లా డెస్క్‌లో కంప్యూటర్ ఆపరేటర్‌గా నియమించారు. రోజూ వార్తలను టైప్ చేయడంవల్ల వాక్యాలను సరళంగా రాయడం, ఎడిటింగ్ చేయడం నేర్చుకున్నాను. దీంతో నన్ను కంప్యూటర్ ఆపరేటర్ నుండి సబ్ ఎడిటర్‌గా ప్రమోట్ చేశారు.

మరోపక్క ఇంటర్ పూర్తిచేసి అదే కళాశాలలో డిగ్రీ చేరాను. పగలు కళాశాలకు వెళుతూ, రాత్రి ప్రజాశక్తిలో పనిచేస్తూ డిగ్రీ కూడా పూర్తిచేశాను. ఇంకా ఉన్నత చదువులకు వెళ్లాలని మనసులో వున్నా ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ బాధ్యతలు నన్ను వెనక్కి నెట్టేస్తూ వుండేవి. మళ్లీ రెండు సంవత్సరాలు చదువు ఆపాల్సివచ్చింది. ఆ రెండేళ్లూ మా అమ్మానాన్నలకు తెలియకుండా ఆరువేల రూపాయలు దాచిపెట్టాను.

నేను ఉద్యోగం మానేసి ఎం.ఎ. (ఇంగ్లీషు) చదువుతానని మా అమ్మానాన్నలకు చెబితే వారు షాక్‌కు గురయ్యారు. నా ఆర్థిక పరిస్థితి చూసి రామకృష్ణ గారు ఉద్యోగం మానవద్దని వారించారు.

'అసలే ఇల్లు గడవడం కష్టంగా వుంది. నాన్న మంచాన ఉన్నారు. నువ్వు తెచ్చే ఆదాయంతోనే ఇల్లు గడపగలుగుతున్నావు. ఈ పని మానేసి చదువుకుంటే, ఇల్లు ఎలా గడుస్తుంది?' ఉద్యోగం మానొద్దని హితవు పలికారు. తెలిసినవారంతా కుటుంబానికి బతుకుదెరువేంటని ప్రశ్నించారు.

ఈ చిన్న జీవితానికి చదువు కోవడం ఇంత కష్టమైపోయిందా అనిపించింది. ఎంతమంది ఎన్ని ప్రశ్నలు వేసినా మనస్సు మాత్రం 'చదువే నీ జీవితం' అని సమాధానం చెప్పింది.

ఉద్యోగం వదిలేసి జీవితంలో పెద్ద సాహసమే చేయాల్సి వచ్చింది. దాచుకున్న ఆరువేల రూపాయలతో విజయవాడ పి.బి.సిద్ధార్థ కళాశాలలో ఎం.ఎ.(ఇంగ్లీషు)లో చేరాను. కుటుంబ అవసరాల కోసం తెలిసినచోటల్లా అమ్మ అప్పు తెచ్చింది. ఎం.ఎ. ఆఖరి సంవత్సరంలో వుండగా మరో పెద్ద అవాంతరం జీవితాన్ని కుదిపేసింది. పాన్‌క్రియాటిక్ (క్లోమగ్రంధి)ఇన్‌ఫెక్షన్ రావడంతో దాదాపు 15 రోజులు హాస్పిటల్‌లో ఉంచారు. తిండి లేకుండా 15 రోజులు సెలైన్లు, మందులపైనే హాస్పిటల్‌లో వుంచడంతో శరీరంలో శక్తి అంతా పోయి, బతుకుతానో, లేదో అనే అనుమానం కలిగింది.

'సాగిపోవడమే జీవితం, ఆగిపోవడమే మరణం' అని ఎవరో మహానుభావుని మాటలు గుర్తొచ్చాయి. సత్తువంతా కూడగట్టుకొని మళ్లీ జీవితాన్ని గాడినపెట్టాను. ఎం.ఎ. ఇంగ్లీషు పూర్తిచేసిన తర్వాత చదువుపై ఉన్న ఆసక్తి వల్ల ఉపాధ్యాయ వృత్తిపై నా దృష్టి మళ్లింది. ఉపాధ్యాయ వృత్తిలో నిరంతరం జ్ఞాన సముపార్జన చేసే అవకాశం ఉంటుంది. ఎంతో మంది యంగ్‌మైండ్స్‌కి జ్ఞాన సంపాదన ప్రాముఖ్యాన్ని తెలిపే అవకాశం దక్కుతుంది. ఆ ఉద్దేశంతో ఉపాధ్యాయ వృత్తిలో స్థిరపడాలని నిశ్చయించు కున్నాను. అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉద్యోగం తెచ్చుకోగలిగాను. ఉపాధ్యాయ వృత్తిలోకి వచ్చిన తర్వాత ఈ రంగంలో మెళకువలు తెలుసు కోవడానికి, విద్యార్థులకు ఆసక్తిగా పాఠ్యాంశాలు చెప్పడానికి ఎంతో సాధన చేసేవాడిని. కళాశాలలో పనివేళలు అయిన తర్వాత పుస్తకాలు ముందువేసుకొని రాత్రి 11, 12 గంటల వరకు సమయం తెలియకుండా చదువుతుండేవాడిని. ఏరోజైనా వార్తాపత్రిక, పుస్తకాలు చదవకపోతే, ఆ రోజు నాకు అసంపూర్తిగా వుండేది.

2014లో ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయంలో ఎం.ఫిల్ పూర్తిచేశాను. తర్వాత అదే విశ్వవిద్యాలయంలో పిహెచ్.డి.లో చేరి అభివృద్ధి చెందుతున్న దేశాలపై తెల్లవారి వలస వాదం (కలోనియలిజం) అనే అంశంపై పరిశోధన చేసి, పరిశోధనా గ్రంథాన్ని (థీసిస్) సమర్పించాను. 2022లో ఎ.పి.సెట్ (ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్)లో, 2023లో టి.ఎస్.సెట్ (తెలంగాణా స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్)లో అర్హత సాధించాను.

జీవితం అల్లకల్లోలమైనా, అనుకోని అవాంతరాలు బతుకుబండిని తలకిందులు చేసినా మెట్టు మెట్టు పేర్చుకుంటూ అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలగడం నా జీవితానికి సంతృప్తినిచ్చింది. ఎన్ని సమస్యలు ఎదురైనా, పనే పరమాత్మ అనే భావనతో కష్టించ డం నాకు ఆనందాన్ని ఇచ్చింది. నా ఈ చిన్న జీవన ప్రయాణం లో చదువు నాకు జీవిత సత్యాన్ని, పరమార్థాన్ని తెలిపితే, ఎందరో మహానుభావులు తమ వంతు చేయూతనిచ్చి ఈ సమాజంపై నా మనస్సులో ప్రగాఢమైన కృతజ్ఞతాభావాన్ని నెలకొల్పారు. ఈ సమాజానికి నేను ఎంతో రుణపడి వున్నాను.

- బి.నాగరాజు, ఎం.ఎ, ఎం.ఫిల్, (పిహెచ్.డి),
అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇంగ్లీష్ విభాగం
గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల, కృష్ణాజిల్లా.
సెల్ : 99597 06703

కాకుల సాయం



అదొక పల్లెటూరు. ఆ ఊరికి ఆనుకొని చిన్న అడవి ఉంది. అందులో రకరకాల పక్షులు కలసిమెలసి జీవించేవి. కాని కాకులను మాత్రం తమ దగ్గరికి రానిచ్చేవి కావు. 'మీ అరుపులతో మా పిల్లలు జడుసుకుంటున్నాయ'ని తరిమేసేవి. కాకుల నాయకుడైన కారుణ్య సలహాతో కాకులన్నీ అడవి నుండి దూరంగా వెళ్లిపోయాయి. ఊరికి దగ్గరలో ఉన్న చెట్లపై గూళ్ళు కట్టుకొని నివసించ సాగాయి.

ఒకరోజు అడవిగుండా చుట్ట తాగుతూ వెళ్తున్న ఓ బాటసారి దాన్ని ఆర్పకుండానే చెట్టు మొదట్లో ఉన్న పొదల్లోకి విసిరేశాడు. పొద అంటుకుని క్రమేణా చెట్టు తగలబడింది. మంటల సెగకు కొమ్మలపై ఉన్న పావురాల గూళ్ళలోని పిల్లలు భయంతో అరవసాగాయి. అది గమనించిన కారుణ్య, తన తోటి మిత్రులను పిలిచింది. పావురాల పిల్లలను రక్షిద్దామని చెప్పింది. 'పావురాలు మనల్ని అడవి నుండి తరిమేశాయి. సాయం చేయమని తిరస్కరించాయి. అలాంటివాటికి ఎలా సాయం చేస్తాం?' అని కాకులు అన్నాయి. కారుణ్య వాటికి నచ్చజెప్పింది.

'పావురాలు చేసిన పనికి వాని పిల్లలను బలి చేద్దామా? అది మంచి పద్ధతి కాద'ని చెప్పింది. కారుణ్య మాటలతో మనసు కరిగిన కాకులన్నీ కలిసి పావురాల పిల్లలున్న గూళ్ళను సురక్షితమైన చెట్టు కొమ్మలపైకి తరలించాయి. తిరిగి వచ్చిన పావురాలు, విషయం తెలుసుకొని కాకులకు కృతజ్ఞతలు తెలుపు కున్నాయి. 'స్వార్థంతో మేము తరిమేసినా, మీరు మా పిల్లలని రక్షించారు. మా తప్పు తెలుసు కున్నాం. మమ్మల్ని క్షమించండి. ఇకముందు మనమంతా కలిసే ఉందామ'ని వేడుకున్నాయి.

- చెన్నూరి సుదర్శన్.

ద్విత్వాక్షరాలు రాయండి

పిల్లలూ, ఇక్కడ రాసిన పదాలలో ఓ ద్విత్వాక్షరం ఉంది. అదేంటో మీరు రాయండి.
ఉదాహరణకు ఒకటి ఇచ్చాం.
చె- చెక్క తలుపు

న - బల్ల	ర - లడ్డు	ము-బంతి
తొ -	జాబి -	గ - లు
ముత్యాల ము -	ది -	కోటగు - ం

నేను గీసిన బొమ్మ

ఎస్.రూప,
5వ తరగతి,
దిగువ సాంబయ్య పాలెం,
తొట్టంబేడు మండలం,
తిరుపతి జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

పంత్, నితీశ్‌పైనే భారం

- రెండో ఇన్నింగ్స్‌లో చేతులెత్తేసిన భారత బ్యాటర్లు
- ఇండియా 150, 122/5
- ఆస్ట్రేలియా 337ఆలౌట్

రెండో ఇన్నింగ్స్‌లో 6పరుగులకే రోహిత్ ఔట్

ఆడిలైడ్: పింక్‌బాల్ టెస్టులో టీమిండియా పట్టు కోల్పోతుంది. ఓవల్ మైదానంలో భారత్-ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న రెండోటెస్టు రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారతజట్టు రెండో ఇన్నింగ్స్‌లో 128పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 337 పరుగులకు ఆలౌట్ కావడంతో ఆ జట్టుకు 157 పరుగుల ఆధిక్యం సాధించింది. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌ను ప్రారంభించిన టీమిండియా.. పేలమైన బ్యాటింగ్స్‌తో నిరాశపరిచింది. ఇంకా భారత జట్టు 29 పరుగులు వెనుకబడి ఉంది. రెండోరోజు ఆట ముగిసే సమయానికి రిషబ్ పంత్ 28 పరుగులు, నితీశ్ కుమార్‌రెడ్డి 15 పరుగులతో క్రీజులో ఉన్నారు. ఆస్ట్రేలియా బౌలర్లలో పాట్ కమిన్స్, స్కాట్ బోలాండ్ చెరోరెండు వికెట్లు తీయగా.. మిచెల్ స్టార్క్‌కి ఒక వికెట్ దక్కింది. ఐదు టెస్టు మ్యాచుల బోర్డర్ గవాస్కర్ సిరీస్‌లో భాగంగా శుక్రవారం అడిలైడ్ ఓవల్ వేదికగా రెండోటెస్ట్ ప్రారంభమైంది. ఇది డే-నైట్ టెస్ట్ మ్యాచ్ గులాబీ రంగు బంతితో జరుగుతున్నది. తొలుత టాస్ గెలిచిన భారత్ బ్యాటింగ్‌ను ఎంచుకున్నది. తొలి ఇన్నింగ్స్ భారత్ 180 పరుగులకు కుప్పకూలింది. ఆ తర్వాత బ్యాటింగ్‌కు వచ్చిన దిగిన ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 337 పరుగులు చేసి.. 157 పరుగుల ఆధిక్యంలో నిలిచింది. ట్రావిస్ హెడ్ సెంచరీతో ఆకట్టుకున్నాడు. 140 పరుగులతో అజేయంగా నిలిచాడు. టీమిండియా బౌలర్లు జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్ చెరో నాలుగు వికెట్లు పడగొట్టారు. నితీశ్‌రెడ్డి, ఆర్ అశ్విన్‌కు చెరో వికెట్ దక్కింది. ఇక రెండో ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన టీమిండియా తడబడింది. ఆసిస్ బౌలర్ల ముందు బ్యాటర్లు తేలిపోయారు. యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ జోడీ ఇన్నింగ్స్ ప్రారంభించగా.. 12 పరుగుల వద్ద టీమిండియా తొలి వికెట్ కోల్పోయింది. కేఎల్ రాహుల్ 7 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద అవుట్ అయ్యాడు. ఆ తర్వాత మరో ఓపెనర్ జైస్వాల్ (24), విరాట్ కోహ్లీ (11), శుభ్‌మన్ గిల్ (28), రోహిత్ శర్మ (6) అవుట్ అయ్యారు. ప్రస్తుతం రిషబ్ పంత్ (28), నితీశ్ రెడ్డి (15) క్రీజులో ఉన్నారు. రిషబ్ పంత్, నితీశ్‌రెడ్డి జోడీ ఏదైనా అద్భుతం చేయగలి గితేనే టీమిండియా మ్యాచ్‌పై పట్టు సాధించే ఛాన్స్ ఉంది. లేకపోతే భారీ ఓటమి తప్పదు.

హెడ్ సెంచరీ...

ఆస్ట్రేలియా మిడిలార్డర్ బ్యాట ర్ ట్రావిస్ హెడ్ శతకంతో మెరిసా డు. భారత్‌తో జరుగుతున్న రెండో టెస్టు రెండో రోజు హోం గ్రౌండ్ అడిలైడ్‌లో ట్రావిస్ హెడ్ సెంచరీ నమోదు చేశాడు. 111 బంతుల్లో 10 ఫోర్లు, మూడు సిక్సర్లతో సెంచరీ చేశాడు. సొంత మైదా నంలో హెడ్‌కు ఇది మూడో టెస్టు సెంచరీ. టెస్టుల్లో ఇది 8వ సెంచరీ. కీలకమైన ఇన్నింగ్స్ ఆడిన హెడ్.. 141బంతులు ఎదుర్కొని 17ఫోర్లు, 4సిక్సర్లతో సహా 140పరుగులు చేసి మ్యాచ్ స్వరూపాన్ని మార్చేశాడు. దీంతో ఆస్ట్రేలియాకు పింక్‌బాల్ టెస్ట్‌లో తొలి ఇన్నింగ్స్ ఆధిక్యత లభించింది.

చివరి రెండు టెస్టులకు షమి..

టీమిండియా సీనియర్ పేసర్ మహ్మద్ షమి త్వరలో ఆస్ట్రేలియా పయనం కానున్నాడు! షమి ఫిట్‌నెస్‌పై జాతీయ క్రికెట్ అకాడమీ(ఎన్‌సిఎ) వైద్య బృందం త్వరలో క్లియరెన్స్ ఇవ్వనుంది. ఎన్‌సిఎ నుంచి క్లియరెన్స్ రాగానే అతను ఆసీస్ బయలుదేరతాడు. షమి వీసా కూడా సిద్ధమైనట్లు సమాచారం. ఆసీస్, భారత్ మధ్య డిసెంబరు (26-30) నాలుగో టెస్టు (బాక్సింగ్ డే టెస్టు, మెల్‌బోర్న్), జనవరి 03-07 మధ్య ఐదో టెస్టు (సిడ్నీ) జరగనున్నాయి.

స్కోర్‌బోర్డు..

ఇండియా తొలి ఇన్నింగ్స్ : 180ఆలౌట్

ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ : 337ఆలౌట్

ఇండియా రెండో ఇన్నింగ్స్: జైస్వాల్ (సి)క్యారీ (బి)బోలండ్ 24, కెఎల్ రాహుల్ (సి)క్యారీ (బి)కమిన్స్ 7, గిల్ (బి)స్టార్క్ 28, కోహ్లి (సి)క్యారీ (బి)బోలండ్ 11, పంత్ (బ్యాటింగ్) 28, రోహిత్ (బి)కమిన్స్ 6, నితీశ్‌కుమార్ రెడ్డి (బ్యాటింగ్) 15, అదనం 9. (24ఓవర్లలో 5వికెట్ల నష్టానికి) 128పరుగులు. **వికెట్ల పతనం:** 1/12, 2/42, 3/66, 4/86, 5/105 **బౌలింగ్:** స్టార్క్ 9-0-49-1, కమిన్స్ 8-0-33-2, బోలండ్ 7-0-39-2.

అవకాశాన్ని కోల్పోకండి
మీ ముందస్తు పన్ను చెల్లించండి
మరియు
విక్షిత్ భారత్ ఉద్యమం వెనుక వెన్నుదన్నుగా ఉండండి

ముందస్తు పన్ను యొక్క మీ 3వ ఇన్‌స్టాల్‌మెంట్‌ను చెల్లించండి ఇప్పుడే

ఎవరు ముందస్తు పన్నును చెల్లించాలి

2024-25 ఆర్థిక సంవత్సరానికి పన్ను బాధ్యతను తగ్గించిన / మూలం వద్ద సేకరించిన పన్ను ద్వారా తగ్గించబడిన ప్రతి వ్యక్తి రూ. 10,000/- లేదా అంతకంటే ఎక్కువ ముందస్తు పన్ను చెల్లింపులు చేయవలసి ఉంటుంది.

చెల్లింపు విధానం

- పన్ను చెల్లింపుదారులు ఆన్‌లైన్& ఆఫ్‌లైన్‌లో ముందస్తు పన్ను చెల్లించవచ్చు. అన్ని కార్పొరేట్‌లకు మరియు ఆదాయపు పన్ను చట్టం, 1961లోని సెక్షన్ 44 ఏబి ప్రకారం ఖాతాలను ఆడిట్‌చేయాల్సిన అసెస్సీలకు ఇ-చెల్లింపు తప్పనిసరి.
- ఇ-చెల్లింపు ఇతర పన్ను చెల్లింపుదారులకు కూడా సౌకర్యవంతంగా ఉంటుంది, ఎందుకంటే ఇది సరైన క్రెడిట్‌ని నిర్ధారిస్తుంది.

అడ్వాన్స్ పన్ను చెల్లింపు కోసం షెడ్యూల్

గడువు తేదీలు	మొత్తం
1) జూన్ 15, 2024న లేదా అంతకు ముందు	చెల్లించాల్సిన అడ్వాన్స్ ట్యాక్స్‌లో 15%
2) సెప్టెంబర్ 15, 2024న లేదా అంతకు ముందు	అడ్వాన్స్ ట్యాక్స్‌లో 45% చెల్లించాలి
3) డిసెంబర్ 15, 2024న లేదా అంతకు ముందు	చెల్లించాల్సిన అడ్వాన్స్ ట్యాక్స్‌లో 75%
4) 15 మార్చి, 2025న లేదా అంతకు ముందు	100% అడ్వాన్స్ ట్యాక్స్ చెల్లించాలి

స్వల్ప / చెల్లించని లేదా అడ్వాన్స్ ట్యాక్స్ చెల్లింపు వాయిదా వేయడం వల్ల వడ్డీ విధించబడుతుంది.

*2024-25 ఆర్థిక సంవత్సరానికి ఊహాత్మక పన్నుల పథకాన్ని ఎంచుకున్న వ్యక్తి 15 మార్చి, 2025లోపు ఒక చెల్లింపులో ముందస్తు పన్ను చెల్లించాలి. అదనంగా, సీనియర్ సిటిజన్లు (వ్యక్తిగత వయస్సు 60 లేదా అంతకంటే ఎక్కువగల) వ్యాపారం లేదా వృత్తి నుండి ఎటువంటి ఆదాయం లేకుంటే ముందస్తు పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు.

CBC15401/13/0009/2425

ముందస్తు పన్ను బ్రోచర్ల కోసం QR కోడ్‌ని స్కాన్ చేయండి

INCOME TAX DEPARTMENT

ఆదాయపు పన్ను శాఖ
సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్
మరింత సమాచారం కోసం, దయచేసి సందర్శించండి : www.incometax.gov.in

మరింత సమాచారం కోసం QR కోడ్‌ని స్కాన్ చేయండి

@IncomeTaxIndia @incometaxindia.Official @IncomeTaxIndiaOfficial @incometaxindiaofficial Income Tax India Official

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68